WWW.ninadam.co.in

# నినాదం

తెలుగు దినపత్రిక

శుక్రవారం మే 9, 2025

| | |
|---|---|
| సంపుటి - 21 | పేజీలు -12 + 8 |
| సంచిక 232 | వెల - 7 |

నిఖార్సైన జర్నలిజం

Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Warangal, Nizamabad, Nalgonda, Mahabubnagar, Khammam, Karimnagar, Hyderabad, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

### ఇంజనీరింగ్ విద్యార్థుల నైపుణ్య శిక్షణకు

## వినూత్న కార్యక్రమం

### ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



**హైదరాబాద్, (నినాదం):** యువతకు నైపుణ్య శిక్షణనిచ్చి సాఫ్ట్‌వేర్ రంగం లో ఉద్యోగావకాశాలు కల్పించే మరో వినూత్న కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందని ఐటీ, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. ఇంజనీరింగ్ విద్యార్థులకు 'ప్లేస్ మెంట్ సక్సెస్ ప్రోగ్రాం' కింద ఐదు నెలల శిక్షణనిచ్చి ఉద్యోగాలకు సంసిద్ధులుగా ▸▸తరువాయి 2లో





### లిక్కరు కంపెనీకి

# పేదల బియ్యం

- కొత్త ఉపాయం... అధికారులసాయం
- నూకలతో కలిపి రేషన్ అక్రమ దందా
- నెరవేరని సర్కారు సన్న బియ్యం లక్ష్యం



ఇటీవల కరీంనగర్ టాస్కుఫోర్సు పోలీసులకు పట్టుబడ్డ ఓ వాహనం





**ప్రత్యేక ప్రతినిధి,07(నినాదం):**

*రూటు మార్చుకుంటుందేతప్ప అక్రమం ఆగదు అనేదానికి కరీంనగర్ రేషన్ మాఫియా చక్కటి నిదర్శనం. యంత్రాంగం సహకరించకుంటే సంస్కరణ ఎంత గొప్పదయినా గోదారిపాలే అన్నట్లు ప్రభుత్వం సన్న బియ్యం ప్రారంభించినా రేషన్ అక్రమ దందా మాత్రం ఆగటంలేదు. నూకల ముసుగులో బ్లాక్ మార్కెట్ అసలు బియ్యాన్ని మింగుతూనే ఉంది. దొడ్డు బియ్యం తినేందుకు లబ్దిదారులు ఆసక్తిచూపని కారణంగా గతంలో పెద్దమొత్తంలో సబ్సిడీ బియ్యం పక్కదారిపట్టాయి. ఏండ్ల పాటుగా ఇది బాహాటపు మాటే అయినా అధికారులు గానీ గత ప్రభుత్వాలు గానీ పూర్తిస్థాయిలో కట్టడికి ప్రయత్నించలేదు.దీనిపై ప్రత్యేక దృష్టి సారించిన ప్రస్తుత రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాగానే సన్న బియ్యం పథకానికి శ్రీకారం చుట్టింది.అలా పేదల భోజనంకోసం ఈ ప్రభుత్వం చేసిన చర్య చారిత్రక సంస్కరణగా నిలిచింది. కానీ ఇంతటి ఘనచరిత్రను ప్రభుత్వ అధికారులే భ్రష్టుపట్టిస్తున్నారు. బియ్యం స్మగ్లర్లు ఇచ్చే ముడుపులకు ఆశపడి వారికి సహకరిస్తున్నారని అక్కడి పరిస్థితులే చెబుతున్నాయి.*

**ఆధారం..లిక్కర్ వ్యాపారం...**

దొడ్డుబియ్యం పోయి సన్నబియ్యం రావటంతో కొనే బ్లాక్ మార్కెట్ లేక రేషన్ బియ్యం అక్రమ రవాణాకు ఇక అడ్డుకట్టపడిందనే అంతా భావించారు. కానీ కొన్ని లిక్కర్ ఫ్యాక్టరీలు అక్రమార్కుల్లో ఆశల్ని రేకెత్తించాయి. దీంతో మళ్లీ రంగంలోకి దిగిన అక్రమార్కులు లిక్కరు ఫ్యాక్టరీకి క్యూ కట్టారు. ఉత్తర తెలంగాణకు చెందిన ఓ జిల్లాలోని ఓ ఫ్యాక్టరీకి మంచిర్యాల, పెద్దపల్లి, వేములవాడ, జగిత్యాల,కరీంనగర్ మొదలగు ప్రాంతాలనుండి నిత్యం టన్నులకొద్దీ నూకలు కలిపిన రేషన్ బియ్యం రవాణా అవు తోంది. నిజానికి ఈ తంతు ఎప్పటి నుండో జరుగుతున్నా ఇటీవలే నినాదం కంటపడింది.

**దొంగ బిల్లులు మాయా ట్రేడర్లు...**

ఇందులో అత్యంత విశేషమేమంటే నూకల పేరు తో రవాణా అవుతున్న ఈ సరుకుకు పక్కాబిల్లులు సైతం సృష్టిస్తారని తెలిసింది. ఇంటి దొంగను ఈశ్వరుడైనా పట్టుకోలేడన్నట్లుగా పొరపాటున ఎవరైనా ఆపి తనిఖీ చేస్తే వెంబడి ఓ ట్రేడర్ బిల్లు సైతం రెడీగా ఉంచుకుంటారు. కానీ సదరు ఆ బిల్లుకు సంబంధించిన ట్రేడర్ తాలూకు ట్రాక్ రికార్డు తీస్తే మాయా ప్రపం చం పలకరిస్తుంది. అవి తలాతోకాలేని డమ్మీ ట్రేడర్లని స్పష్టమవుతుంది.

**విమర్శలపాలవుతున్న అధికారులతీరు...**

సొంత శాఖ అయిన సివిల్ సప్లై, రెవెన్యూ, విజి లెన్స్, టాస్కు ఫోర్సు, పోలీసు మొదలగు ఇన్ని అధికార వర్గాల కళ్లముందునుండే ఏండ్ల తరబడి ఈ అక్రమ రవాణా సాగుతుంది. సదరు లిక్కరు ఫ్యాక్టరీ సైతం సిటీకి కూతవేటు దూరంలోనే ఉంది. అయినా ఇప్పటివరకూ ఆ ఫ్యాక్టరీకి వెళ్లే ఒక్క వాహనమూ పట్టుబడకపోవటం చిదంబర రహస్యంగా మారింది. ఏదో ఓరోజు ఒక్క వాహనంలోని బియ్యాన్ని, వాళ్లు చూపే బిల్లును క్షుణ్ణంగా పరిశీలిస్తే బాగోతం ఎప్పు డో బయటపడేదని పలువురు భావిస్తున్నారు. ఏది ఏమైనా ఈ తంతులో అధికారుల తీరు మాత్రం తీవ్రవిమర్శలకు గురవుతోంది.



### పేదల ఇళ్లు కూల్చడం

# హైడ్రా లక్ష్యం కాదు

- హైదరాబాద్ నగరాన్ని కాపాడుకోవాల్సిందే
- చెరువులను కబ్జా చేసిన వారిని వదిలి పెట్టేది లేదు
- హైడ్రా పోలీస్ స్టేషన్ ప్రారంభంలో సిఎం రేవంత్

**హైదరాబాద్, (నినాదం):** 450 ఏళ్ల చరిత్ర ఉన్న హైదరాబాద్‌ను కాపాడుకునేందుకు.. హైడ్రా ఉపయోగపడుతుందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి విశ్వాసం వ్యక్తం చేశారు. గురువారం హైదరాబాద్‌లోని బుద్ధ భవన్‌లో తొలి హైడ్రా పోలీస్‌స్టేషన్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. చెరువులను ఆక్రమించిన వారు ఎంత పెద్దవారైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఎవరేమనుకున్నా కూల్చివేతల విషయంలో మాత్రం హైడ్రా వెనక్కి తగ్గేది లేదని తెలిపారు. వర్షం వస్తే చెన్నై, ముంబై మహానగరాల పరిస్థితి ఏంటో చూస్తున్నామని ఆయన సోదాహరణగా వివరించారు. కాలుష్యంతో ఢిల్లీ విలవిల్లాడుతోంది.. ఈ పరిస్థితికి మానవ తప్పిదాలే కారణమని ఆయన పేర్కొన్నారు. మంచి పరిపాలన అందించేందుకు గడిచిన 76 ఏళ్లలో.. రాజ్యాంగాన్ని 100 సార్లకుపైగా సవరించుకున్నామని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ గుర్తు చేశారు. వివరాలు 2లో..

*హైడ్రా అంటే కొందరికి కడుపు మంట అని తెలంగాణ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. అందుకే హైడ్రాపై కొందరు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. హైడ్రా అనేది పేదల ఇళ్లు కూల్చడానికి కాదని.. ఆక్రణదారులను అడ్డుకోవడానికేనని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. మన పూర్వీకులు ఇచ్చిన చెరువుల ను కాపాడుకోవాలని ఈ సందర్భంగా ప్రజలకు ఆయన పిలుపునిచ్చారు. చెరువులు కనుమరుగైతే మన మనుగడ ఉండదని ఆందోళన వ్యక్తం చేశారు.*

### ఆపరేషన్ సిందూర్

## ఆరంభమే

- ఇది కొనసాగుతుందని ప్రకటించిన కేంద్రం
- అఖిలపక్ష భేటీలో వివరాలు వెల్లడిరచిన రాజ్‌నాథ్
- దేశ రక్షణలో రాజీపడబోమని వెల్లడి
- సంపూర్ణ మద్దతు ప్రకటించిన విపక్ష నేతలు

ఆపరేషన్ సిందూర్‌లో వంద మందికి పైగా ఉగ్రవాదులు మరణించారని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ వెల్లడిరచారు. గురువారం ఉదయం నిర్వహించిన అఖిలపక్ష సమావేశంలో ఆపరేషన్ సిందూర్ విజయం, పర్యవసానాలను ఆయన వివరించారు.

## పాక్ డ్రోన్ దాడులను తిప్పికొట్టిన రక్షణశాఖ

- లాహోర్‌లోని ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థ ధ్వంసం
- పాక్ రక్షణ వ్యవస్థను లక్ష్యంగా చేసుకుని దాడులు
- భారత్‌లో పలు ప్రాంతాల్లో పాక్ డ్రోన్ దాడులు
- సమర్థంగా తిప్పికొట్టిన రోణ దళాలు
- ఆయా ప్రాంతాల్లో డ్రోన్ శకలాల సేకరణలో అధికారులు
- భారత్ దాడులతో బెంబేలెత్తుతున్న పాక్

వివరాలు 2లో..



**న్యూఢిల్లీ, (నినాదం):** భారత్ ప్రతీకార దాడులతో బెంబేలెత్తుతున్న పాకిస్థాన్‌కు మరో ఎదురుదెబ్బ తగిలింది. భారత సైనిక స్థావరాలే లక్ష్యంగా డ్రోన్లు, క్షిపణులతో దాడులకు యత్నించిన దాయాదికి చుక్కెదురైంది. ఈ క్రమంలోనే పాకిస్థాన్‌లోని ఆయా ప్రాంతాల్లో మోహరించిన గగనతల రక్షణ వ్యవస్థలను భారత సైన్యం లక్ష్యంగా చేసు కుంది. దీంతో లాహోర్‌లోని ఎయిర్ డిఫెన్స్

### మానవ వనరుల అభివృద్ధికి

## పకడ్బందీ చర్యలు





- డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు
- 11 వేల 600 కోట్లతో అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా సమీకృత గురుకులాల నిర్మాణం
- 90 ట్రామా సెంటర్లు 450 కోట్ల రూపాయలతో ఏర్పాటు
- రఘునాథపాలెం మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న ప్రభుత్వ వైద్య కళాశాల భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన డిప్యూటీ సి.ఎం., మంత్రులు దామోదర రాజనర్సింహ, తుమ్మల, పొంగులేటి

**ఖమ్మం, మే08 (నినాదం న్యూస్):** మానవ వనరుల అభివృద్ధికి పకడ్బందీ చర్యలు తీసుకుంటున్నామని డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు అన్నారు. గురువారం డిప్యూ టీ సీఎం ఖమ్మం అర్బన్ రఘునాథపాలెం మండలంలో 130 కోట్ల ఖర్చుతో నూతనంగా నిర్మిస్తున్న ప్రభుత్వ వైద్య కళాశాల భవన సముదాయ నిర్మాణ పనులకు రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రివర్యులు సి.దామోదర రాజనర్సింహ, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు, హెల్త్ ప్రిన్సిపల్ సెక్రె టరీ క్రిస్టినా, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్, సత్తుపల్లి, వైరా ఎమ్మెల్యేలు మట్టా రాగమయి, రాందాస్ నాయక్ లతో

## మహారాష్ట్ర టు కౌటాల...

# కౌటాల టూ రాజారాం పల్లి

**మళ్లీ మొదలైన మూగజీవాల అక్రమ రవాణ - వరుస పట్టివేతలు, మారని స్మగ్లర్లు**

**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి(నినాదం):**

నిత్యం పదుల సంఖ్యగల వాహనాల్లో వందలాది మూగజీవాల అక్రమ రవాణాకు జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు, నూతన ఏఎస్పీ రాకతో కొద్దినెలల క్రితం అడ్డుకట్టపడింది. ఏమైందో ఎవరిచ్చిన ధైర్యమో గానీ సదరు దందా కొద్దిరోజుల క్రితం మళ్లీ మొదలైంది. మూగజీవాలను అక్రమంగా తరలిస్తున్న పలువాహనాలు ఇటీవల పోలీసులకు పట్టుబడటమే పై అంశాన్ని రుజువుచేస్తోంది.

**స్టైల్ మార్చి రవాణా....**

సదరు స్మగ్లర్లు మహారాష్ట్ర నుండి కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కౌటాల గుండా జీవాలను చిన్న చిన్న బొలెరో వాహనాలద్వారా తరలించి జగిత్యాల జిల్లా రాజారాం పల్లి గ్రామ సమీ పంలో పెద్ద ఎత్తున డంపు చేస్తారు.ఆపై అక్కడి నుండి భారీ వాహనాలలో హైదరాబాద్ కు తరలిస్తున్నారు. ఇదివరకు కేవలం రాత్రిపూట మాత్రమే సాగే ఈ దందా ఇప్పుడు పట్టపగలే సాగిస్తున్నారు.ఇంతటి ధర్జా దందాకు కొందరు పోలీసులు సహకరిస్తున్నారనే ఆరోపణలు ఉత్పన్నమవుతున్నాయి.

**వివరాల వెల్లడికి పోలీసుల నిరాసక్తత...**

ఈ క్రమంలో మూడురోజుల క్రితం మూగజీవాలను అక్రమంగా తరలిస్తున్న ఓ ఎయిచర్ వాహనం,ఆ మరుసటి రోజో,ముందురోజో మరిన్ని బొలేరో వాహనాలను కాగజ్ నగర్ పోలీసులు పట్టుకున్నట్లు తెలిసింది. దీనికి సంబంధించిన వివరాలకోసం నినాదం సంప్రదించగా తెలిపేందుకు పోలీసులు ఆసక్తికనబర్చలేదు. జిల్లా ఎస్పీ కొంతవరకు ఈ అక్రమ రవాణాను అరికట్టడంలో దృష్టిసారించినా సదరు కేటుగాళ్లు సరికొత్త టెక్నిక్ లతో వారి పని వారు కొనసాగిస్తూనే ఉన్నారు.



### రాసి పెట్టుకోండి...

## లెక్కలు తేలుస్తాం

- కార్యకర్తలను ఇబ్బంది పెట్టిన వారిని వదిలి పెట్టం
- పోలీసులను మరోమారు హెచ్చరించిన జగన్



### కర్రెగుట్ట ఆపరేషన్‌లో

## పేలిన మందుపాతర...

- ముగ్గురు జవాన్ల మృతి...పలువురికి గాయాలు
- వరంగల్ ఎంజీఎం కు మృతదేహాల తరలింపు

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, వెంకటాపురం (నూగురు) (నినాదం):**

చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని కర్రేగుట్టల్లో గత పదిహేను రోజులుగా సాగుతున్న ఆపరేషన్ కగార్ మావోయిస్టులు అమర్చిన మందుపాతర పేలింది. ▸▸తరువాయి 2లో



# పునర్విభజన చట్టంలో అమరావతి

- రాజధాని భూ కేటయింపులకు అనుమతి
- తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ కార్యక్రమాలపై చర్చ
- తీరప్రాంత ,రక్షణరంగ పరిశ్రమల రక్షణకు చర్యలు
- జగన్ హయాం నాటి మూడు తీర్మానాలు వెనక్కి
- అమరావతికి వచ్చిన మోడీకి కృతజ్ఞతలు
- ఆపరేషన్ సింధూర్‌కు అభినందనలు
- ఎపి కేబినేట్‌లో పలు కీలక నిర్ణయాలు



**అమరావతి (నినాదం):** పునర్విభజన చట్టంలో అమరావతి పేరు చేర్చే ప్రతిపాదనకు రాష్ట్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. అమరావతి పేరును పునర్విభజన చట్టంలో చేర్చేలా చట్ట సవరణ చేయాలని క్యాబినెట్ తీర్మానం చేసింది. ఈ తీర్మానాన్ని కేంద్రానికి పంపించనున్నారు. అలాగే, ఈ భేటీలో అమరావతి పునర్నిర్మాణ పనులు ప్రారంభించిన ప్రధాని నరేంద్రమోదీకి క్యాబినెట్ ధన్యవాదాలు తెలిపింది. 47వ సీఆర్డీఏ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలకు ఆమోదముద్ర వేసింది. రాజధాని పరిధిలో వివిధ సంస్థలకు భూకేటాయింపులకు ఆమోదం తెలిపింది. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ తదితర సంక్షేమ కార్యక్రమాలపై చర్చించింది.

### మద్యం స్కామ్ కేసులో

# నిందితులకు షాక్

- ధనుంజయ్ రెడ్డి తదితరకుల బెయిల్ తిరస్కరణ
- విచారణ ఈ నెల 13కు వాయిదా వేసిన సుప్రీం

**అమరావతి (నినాదం):** ఏపీ లిక్కర్ స్కాంలో నిందితులకు సుప్రీం కోర్టు షాక్ ఇచ్చింది. ఈ కేసులో నిందితులు కృష్ణమోహన్ రెడ్డి, ధనుంజయ రెడ్డి, బాలాజీ గోవిందప్పలకు మధ్యంతర రక్షణ ఇచ్చేందుకు సుప్రీం ధర్మాసనం నిరాకరించింది. ఈ ముగ్గురికి ఏపీ హైకోర్టులో చుక్కెదురైన విషయం తెలిసిందే. ఈ కేసులో వీరికి ముందస్తు బెయిల్ ఇచ్చేందుకు ఏపీ హైకోర్టు నిరాకరించింది. దీంతో హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ నిందితులు సుప్రీంలో పిటిషన్ దాఖలు చేశారు.



# మానవ వనరుల అభివృద్ధికి పకడ్బందీ చర్యలు

కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ వైద్య కళాశాలకు శంకుస్థాపన జరగడం చాలా శుభ పరిణామమని, దీంతో మెడికల్ కాలేజ్ కు అనుసంధానంగా సూపర్ స్పెషాలిటీ వైద్యం ప్రజలకు ఉచితంగా అందుబాటులోకి వస్తుందని అన్నారు. వైద్య కళాశాల నిర్మాణానికి అవసరమైన భూమి, నిధుల సేకరణలో జిల్లా మంత్రులు కీలక పాత్ర పోషించారని భట్టి డిప్యూటీ సీఎం తెలిపారు.వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ఆధ్వర్యంలో నూతనంగా 8 కొత్త వైద్య కళాశాలలు మంజూరు చేసుకొని అవసరమైన భవనాలను నిర్మిస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వ హయాం కంటే అధికంగా ప్రజా ప్రభుత్వం విద్య, వైద్య రంగాలకు నిధులు ఖర్చు చేస్తుందని అన్నారు. గత ప్రభుత్వం 2014 నుండి 2024 వరకు సంవత్సరానికి సరాసరి వైద్యంపై 5 వేల 959 కోట్లు ఖర్చు చేస్తే, 2024- 25 ఒక్క సంవత్సరం లోనే ప్రజా ప్రభుత్వం 11 వేల 482 కోట్లకు పైగా ఖర్చు చేసినట్లు తెలిపారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితి 5 లక్షల రూపాయల నుంచి తమ ప్రభుత్వం పది లక్షలకు పెంచిందని, దీంతో 90 లక్షల కుటుంబాలకు లబ్ది కలిగిందని అన్నారు. రాష్ట్రంలోని ప్రతి జిల్లాకు వైద్య కళాశాల ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు. ప్రజా ప్రభుత్వం వైద్యంతో పాటు విద్యకు ప్రాధాన్యత కల్పించిందని, డైట్ చార్జీలు 40 శాతం, కాస్మోటిక్ చార్జీలు 200 శాతం పెంచడం జరిగిందని అన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో 58 యంగ్ ఇండియా సమీకృత గురుకులలను మొదటి దఫా మంజూరు చేసి 11 వేల 600 కోట్లతో నిర్మాణ పనులు చేపట్టామని అన్నారు.22 వేల 500 కోట్లతో రాష్ట్ర వ్యాప్తంగా 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లను నిర్మిస్తున్నామని అన్నారు. రైతులకు రుణమాఫీ క్రింద 22 వేల కోట్ల రూపాయలను అందించామని, రైతు భరోసా క్రింద ఎకరానికి అందించే సహాయం 12 వేలకు పెంచామని, 12 వేల 500 కోట్లతో వ్యవసాయదారుల 29 లక్షల పంపు సెట్లకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని, మహిళలకు ఆర్టీసి బస్సులో ఉచిత ప్రయాణం, 500 రూపాయల గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి అనేక సంక్షేమ పథకాలు పూర్తి చేస్తున్నామని అన్నారు. సంక్షేమంతో పాటు ఖమ్మం జిల్లా ప్రజలకు సాగునీరు అందించేందుకు సీతారామ ఎత్తిపోతల పథకం పూర్తి చేస్తున్నామని, 100 కోట్లు ఖర్చు చేసి రాజీవ్ లింక్ కెనాల్ నిర్మించి నాగార్జున సాగర్ ఆయకట్టు స్థిరీకరణ చేశామని అన్నారు. ప్రజా ప్రభుత్వం 57 వేల ఉద్యోగాలను భర్తీ చేసిందని, మరో 30 వేల ఉద్యోగాల భర్తీకి కసరత్తు జరుగుతుందని, 9 వేల కోట్లతో రాజీవ్ యువ వికాసం పథకం క్రింద స్వయం ఉపాధి యూనిట్ల ఏర్పాటుకు కృషి చేస్తున్నామని అన్నారు.గిరిజన కుటుంబాలకు 12 వేల 500 కోట్లతో ఇందిరా గిరిజన వికాసం పథకం క్రింద ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలకు సోలార్ పంప్ సెట్లు, డ్రిప్ ఇరిగేషన్, స్ప్రింక్లర్లను అందిస్తున్నామని అన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తూ, దుబారా ఖర్చులు చేయకుండా ఉద్యోగులకు ఒకటవ తేదీన జీతాలు ఇస్తున్నామని, ఉద్యోగస్తుల అవసరాలను కూడా ప్రభుత్వం భవిష్యత్తులో తీరుస్తుందని డిప్యూటీ సీఎం తెలిపారు. రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రివర్యులు సి. దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ, వైద్య రంగంలో ప్రాథమిక వైద్యం చాలా అవసరమని, ఎక్కడైనా అవసరం ఉంటే మంజూరు చేస్తున్నామని, ఖమ్మం జిల్లాలో కూడా 6 పి.హెచ్.సి. లను మంజూరు చేస్తామని అన్నారు. ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత వైద్య శాఖలో సుమారు 8 వేల పోస్టులను భర్తీ చేశామని అన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ, ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్, శాసన సభ వంటి అనేక కారణాల వల్ల వైద్య కళాశాల శంకుస్థాపన ఆలస్యమైందని, నేడు వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి చేతుల మీదుగా జరగడం సంతోషకరమని అన్నారు. మానవ వనరుల అభివృద్ధి రంగాలైన విద్యా, వైద్యానికి సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ప్రాధాన్యత కల్పిస్తుందని అన్నారు. ప్రపంచంతో పోటీ పడేలా మన యువతను తయారు చేసుకోవాల్సిన అవసరం ఉందని, ఎన్ని కోట్లు ఖర్చు జరిగిన మానవ వనరుల అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. అధికంగా ఇబ్బందులు ఉన్న రాష్ట్రంలో మెడికల్ కళాశాలలు, అనుబంధంగా నర్సింగ్ కళాశాలలు ఏర్పాటు అవుతున్నాయని, ఖమ్మం జిల్లాలో కూడా నర్సింగ్ కళాశాల మంజూరు చేయాలని మంత్రి తుమ్మల కోరారు. ఖమ్మం జిల్లా ఆసుపత్రి మరింత విస్తరణ చాలని, అవసరమైన వైద్య పరికరాలు సమకూర్చాలని అన్నారు. అమరావతి నాగపూర్ గ్రీన్ ఫీల్డ్ హైవే పక్కన వైద్య కళాశాల వస్తుందని, సంవత్సర కాలంలో దీని నిర్మాణ పనులు పూర్తిచేసి తరగతులు ఇక్కడినుంచి ప్రారంభిస్తామని తెలిపారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఖమ్మం నగరానికి మణిహారంగా ఉండే రింగ్ రోడ్డు పక్కన వైద్య కళాశాల ఏర్పాటు చేస్తున్నామని, చిన్న, చిన్న ఇబ్బందులు ఉన్నా స్థల సేకరణ చేసి వైద్య కళాశాల నిర్మాణం చేపట్టామని అన్నారు. అధికంగా ఇబ్బందులు ఉన్నప్పటికీ వైద్యం, విద్య రంగంలో ఎక్కడా ఇబ్బంది రాకుండా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. గత ప్రభుత్వం పెట్టిన 1000 కోట్ల పెండింగ్ బకాయిలను చెల్లిస్తూ వైద్య శాఖలో నూతన ఆసుపత్రులు, వైద్య కళాశాలలు, నర్సింగ్ కళాశాలలు వంటి ఇన్ఫ్రాస్ట్రక్చర్ ప్రాజెక్టులను పూర్తి చేస్తున్నామని మంత్రి తెలిపారు.జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ పేద రైతులకు న్యాయం చేయాలనే ఉద్దేశంతో ఇక్కడ సేకరించిన భూములకు ప్రత్యామ్నాయంగా మరో చోట భూ కేటాయింపులు చేశామని అన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, వైద్య ఆరోగ్య శాఖ సంచాలకులు డా. నరేంద్ర కుమార్, టిజి ఎంఐడిసి ఎండి ఫణీందర్ రెడ్డి, ఖమ్మం నగర మేయర్ నీరజ, డిసిసిబి చైర్మన్ వెంకటేశ్వర రావు, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహరా, జెడ్పి సిఇఓ దీక్షా రైనా, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. రాజేశ్వర రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డా. బి. కళావతి బాయి, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకుబ్, కార్పొరేటర్లు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కర్రెగుట్ట ఆపరేషన్‌లో పేలిన మందుపాతర...

చత్తీస్‌ఘడ్ రాష్ట్రం ఎలిమిడి అటవీ ప్రాంతంలో జరిగిన ఈ ఘటనలో ముగ్గురు జవాన్లు మృతి చెందగా పలువురు గాయపడ్డట్లు తెలుస్తోంది. గత మూడు వారాలుగా కేంద్ర ప్రభుత్వం మావోయిస్టుల ఏరివేతే లక్ష్యంగా ఆపరేషన్ కాగర్ పేరుతో కర్రెగుట్టల్లో వేల మంది పోలీసు బలగాలతో మావోయిస్టుల కోసం వేట సాగిస్తున్నారు.ఈ క్రమంలో తెలంగాణ-ఛత్తీస్‌గఢ్ సరిహద్దులోని ఎలిమిడి అటవీ ప్రాంతంలో గురువారం జరిగిన మందు పాతర పేలుడులో తెలంగాణ గ్రేహౌండ్స్ బలగాలకు చెందిన ముగ్గురు జవాన్లు మృతి చెందగా పలువురు జవాన్లు తీవ్రంగా గాయపడ్డారు. కర్రెగుట్ట ప్రాంతంలో కూబింగ్ చేస్తున్న తెలంగాణ గ్రౌహౌండ్స్ జవాన్లను గుర్తించే మావోయిస్టులు మందుపాతర పేల్చినట్లు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ క్రమంలో జవాన్ లకు మావోయిస్టులకు జరిగిన ఎదురు కాల్పుల్లో మావోయిస్టులు సైతం హతమైనట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. ఈ విషయాలను పోలీసులు అధికారికంగా ధృవీకరించలేదు. మృతి చెందిన జవాన్ల మృతదేహాలను హెలీకాప్టర్ ద్వారా వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు.ఎంజీఎంకు గ్రేహౌండ్ జవాన్ల మృతదేహాలు...మావోయిస్టులు అమర్చిన మందుపాతర పేలి మృతి చెందిన గ్రేహౌండ్స్ జవాన్ల మృతదేహాలను ఎంజీఎం మార్చురీకి తరలించారు. ములుగు జిల్లా వెంకటాపురం మండలం వీరభద్రవరం తడపాల గుట్టలపై మావోయిస్టులు అమర్చిన ఐఈడి పేలి ముగ్గురు గ్రేహౌండ్స్ జవాన్లు మృతిచెందారు. మృతి చెందిన ముగ్గురిని శ్రీధర్, సందీప్, పవన్ కళ్యాణ్ జవాన్లుగా గుర్తించినట్లు అధికారులు తెలిపారు. అయితే ఇదే ఘటనలో వరంగల్ మండలం పైడిపల్లి గ్రామానికి చెందిన ఆర్ఎస్ఐ రణధీర్‌కు తీవ్ర గాయాల కాగా మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ ఏఐజి ఆస్పత్రికి తరలించినట్లు తెలిసింది. మందుపాతర పేలి జవాన్లు మృతి చెందిన సంఘటన తెలుసుకున్న డీజీపీ జితేందర్, గ్రేహౌండ్స్ డీజీ స్టీఫెన్ రవీంద్ర వరంగల్ ఎంజీఎం మార్చరీలో మృత దేహాలను సందర్శించారు. ఎంజీఎం మార్చురీ వద్ద మృతుల కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటి పోగా పెద్ద ఎత్తున పోలీసు బలగాలు భద్రతా ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు.

## మద్యం స్కామ్ కేసులో నిందితులకు షాక్

దీనిపై గురువారం సుప్రీం కోర్టులో విచారణ జరిగింది. ఈ ముగ్గురికి మధ్యంతర రక్షణ ఇచ్చేందుకు సుప్రీం ధర్మాసనం నిరాకరిస్తూ.. తదుపరి విచారణను ఈనెల 13కు వాయిదా వేసింది. ఈ కేసు మొదలైనప్పుడే ఈ ముగ్గురు కూడా ముందస్తు బెయిల్ కోసం సుప్రీం కోర్టుకు వచ్చారు. అయితే దీనికి సంబంధించిన కేసు హైకోర్టులో పెండిరగ్‌లో ఉన్నందున.. అక్కడ న్యాయస్థానం తీర్పు ఇచ్చిన తర్వాత ఇక్కడకు రావాలని సుప్రీం న్యాయమూర్తి జస్టిస్ పార్థివాలా, జస్టిస్ మహాదేవన్‌తో కూడిన ధర్మాసనం ఆదేశాలు చేసింది. ఈ క్రమంలో బుధవారం ఈ ముగ్గురు నిందితులు వేసిన పిటిషన్‌పై ఏపీ హైకోర్టులో విచారణకు వచ్చింది. కానీ వీరికి బెయిల్ ఇచ్చేందుకు హైకోర్టు ధర్మాసనం నిరాకరించింది. దాంతో ఈరోజు సుప్రీం కోర్టు ముందుకు వచ్చిన ముగ్గురు నిందితులు.. హైకోర్టు నిరాకరించినందుకు తమకు మధ్యంతర బెయిల్ ఇవ్వాలని వినతి చేశారు. ఏపీ హైకోర్టులో వీరికి బెయిల్ ఇచ్చేందుకు నిరాకరించినందున.. హైకోర్టులో పెండిరగ్‌లో ఉండగానే సుప్రీంలో దాఖలైన ఈ పిటిషన్ నిరర్థకమైందని ఏపీ ప్రభుత్వం తరపున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. ఈ క్రమంలో గతంలో వేసిన పిటిషన్‌ను సవరణ అయినా చేయాలి లేదా కొత్త పిటిషన్ అన్నా దాఖలు చేయాలని.. అంతవరకు దీనిని అనుమతించవద్దని ముకుల్ రోహత్గీ చెప్పారు. రోహత్గీ వాదనలతో ఏకభవించిన కోర్టు.. గతంలో వేసిన పిటిషన్‌ను సవరించి మరో పిటిషన్‌ను దాఖలు చేసుకోవచ్చని సుప్రీం కోర్టు తెలిపింది. తదుపరి విచారణను ఈనెల 13కు వాయిదా వేసింది. అయితే 13 వరకు తమను అరెస్ట్ చేయకుండా మధ్యంతర రక్షణ కల్పించాలని ముగ్గురి తరపున వాదించిన న్యాయవాదులు ధర్మాసనాన్ని కోరారు. కానీ మధ్యంతర రక్షణ కల్పించేందుకు కూడా సుప్రీం కోర్టు నిరాకరించింది. అప్పటి వరకు మిమ్మల్ని మీరే కాపాడుకోవాలని ధర్మాసనం తేల్చిచెప్పింది. మధ్యంతర బెయిల్‌పై మళ్లీ పిటిషన్ దాఖలు చేసిన తర్వాత 13వ తేదీన సుప్రీం కోర్టు విచారణ జరిపి మధ్యంతర బెయిల్‌పై నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.

## రాసి పెట్టుకుఓండి... లెక్కలు తేలుస్తాం

**అమరావతి (నినాదం):** ఎవ్వరినీ వదలం.. ఎక్కడున్నా.. కార్యకర్తల్ని ఇబ్బంది పెడుతున్న పోలీసు అధికారుల పేర్లు రాసు కోండి అని వైఎస్ జగన్ హెచ్చరించారు. లెక్కలు తేలుస్తామని అన్నారు.. వైసీపీ కేంద్ర కార్యాలయంలో ఆయా జిల్లాల ముఖ్య నేతలతో ప్రత్యేకంగా భేటీ- అయిన వైఎస్ జగన్.. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మీ బాధలు చూస్తున్నాను.. హామీ ఇస్తు న్నాను.. కేవలం వైసీపీని ప్రేమించినందుకు, పార్టీని అభిమానించినందుకు కార్యకర్తలు పడుతున్న బాధను చూశాను.. అందుకే జగన్ 2.0 లో కార్యకర్తలకు అత్యంత ప్రాధాన్యం ఇస్తాను. వారికి పూర్తి న్యాయం చేస్తాను.. ఎవ్వరినీ వదలం.. ఎక్కడున్నా.. కార్యకర్తల్ని ఇబ్బంది పెడుతున్న పోలీసు అధికారుల పేర్లు రాసుకోండి.. అధికారంలోకి వచ్చాక వారిని చట్టం ముందు నిలబెడదామని హెచ్చరించారు. ఈరోజు చంద్రబాబు, పోలీసులు చేస్తున్న దుర్మార్గం.. వారు ఏదైతే విత్తనం వేస్తున్నారో రేపు అదే పెరుగుతుందన్నారు జగన్.. అందుకే ఈరోజు దౌర్జన్యాలు చేస్తున్న అధికారులు, పోలీసులు.. ఆరోజు ఎక్కడున్నా, రిటైర్ అయినా, సప్త సముద్రాల అవతల ఉన్నా వదిలిపెట్టం.. అది మామూలుగా ఉండదు అని వార్నింగ్ ఇచ్చారు.. పశ్నించకూడదని నిరంకుశత్వం, డైవర్షన్.. ఈరోజు తప్పుడు కేసులు, తప్పుడు సాక్ష్యాలు. సంబంధం లేకున్నా కేసుల్లో ఇరికిస్తున్నారు.. ఇలాంటి రాజకీయాలు గతంలో ఏనాడూ చూడలేదు.. చంద్రబాబు ఇవన్నీ ఎందుకు చేస్తున్నాడంటే, ఆయన ప్రజల్లో చులకన అయ్యారు. హామీలు అమలు చేయడం లేదు. దీంతో ప్రజల్లో వ్యతిరేకత పెరుగుతోంది.. ఎవరూ ప్రశ్నించకూడదని, రాష్ట్రంలో భయానక పరిస్థితి సృష్టిస్తున్నాడని పేర్కొన్నారు.. ఎక్కడ ఏ సమస్య వచ్చినా, ప్రజల్లో వ్యతిరేకత కనిపించినా, వెంటనే డైవర్షన్. ఒకరోజు తిరుపతి లడ్డూ అంటాడు. ఇంకోరోజు సినీ నటి కేసు అంటాడు.. వారికి ప్రజల్లో వెళ్లే ధైర్యం లేదు.. ప్రజలు అడిగే ప్రశ్నలకు చంద్రబాబు సమాధానం చెప్పలేదు. టీ-డీపీ వారు ఎక్కడికి వెళ్ళినా.. ఏం జరుగుతుంది.. నా 15 వేలు ఏమయ్యాయని పిల్లలు, మా 26 వేలు ఏమయ్యాయని రైతులు, అవ్వలు వారి 48 వేలు, యువత తమ 36 వేలు ఏమయ్యాయని అడుగుతారు.. ఎన్నికల ముందు మాట ఇచ్చి, మోసం చేయడంతో సమాధానం చెప్పలేని దుస్థితి. అన్ని వ్యవస్థలు నాశనం. నిర్వీర్యం చేశారని వైసీపీ అధినేత వైఎస్ జగన్..మండిపడ్డారు.

## పుట్టిన పాపకు సిందూర్ నామకరణం

### బీహార్‌లో ఓ కుటుంబం నిర్ణయం

పాట్నా: బిహార్‌లో ఆసక్తికర సంఘటన చోటు- చేసుకుంది. కాతిహార్ జిల్లాలోని కుందన్ కుమార్ మండల్ తన కుమార్తెకు సిందూర్ అని పేరు పెట్టారు. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకార చర్యగా దాయాది దేశం పాకిస్థాన్‌పై కేంద్రం సిందూర్ పేరుతో సైనిక చర్యకు పాల్పడిన రోజు.. తమకు పాప జన్మించిందని ఆయన వివరించారు. అందుకే తమ పాపకు సిందూర్ అనే పేరు పెట్టినట్లు- తెలిపారు. ఈ పాపకు సిందూర్ అంటే అర్థం ఇప్పుడే తెలియక పోవచ్చు. కానీ ఆమె పెరిగి పెద్దదైన తర్వాత ఆ పేరుకు అర్థం తెలుసుకుంటుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. అమాయకుల ప్రాణాలను తీయడం ద్వారా దేశానికి హాని కలిగించే పాకిస్థాన్‌లోని ఉగ్రమూకల పీచమణచడానికి కేంద్ర ప్రభుత్వం ఈ చర్య చేపట్టడం తమకు గర్వంగా ఉందన్నారు. పాపకు ఈ పేరు పెట్టడం పట్ల తమ కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారని గుర్తు చేసుకున్నారు. మరోవైపు పాపకు సిందూర్ పేరును ఆసుపత్రిలోని వైద్య సిబ్బంది సైతం ఆమోదించారని చెప్పారు. మే 7వ తేదీ తెల్లవారుజామున పాకిస్థాన్‌తోపాటు- పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని ఉగ్రమూకల స్థావరాలపై భీకర దాడులు జరిపింది.

## ఇంజనీరింగ్ విద్యార్థుల నైపుణ్య శిక్షణకు వినూత్న కార్యక్రమం

తీర్చిదిద్దేందుకు ముందుకొచ్చిన టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ అయాన్ యాజమాన్యానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. గురువారం నాడు సచివాలయంలో మంత్రి సమక్షంలో దీనికి సంబంధించి హైదరాబాద్ జెఎన్ టియు – టీసీఎస్ ఐయాన్ సంస్థల మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ నెలకొల్పి యువతను ప్రతిభావంతులుగా తీర్చిదిద్దే కార్యక్రమాన్ని ప్రారంభించామని శ్రీధర్ బాబు తెలిపారు. 'సాంకేతిక నైపుణ్యాలు లేకుండా డిగ్రీలతో ఉద్యోగాలు రావడం కష్టం. టీసీఎస్ ఐయాన్ సంస్థ మొదటి దశలో ప్రతి ఐదు నెలల(20 వారాల) కు వంద మంది ఇంజనీరింగ్ విద్యార్థులకు ట్రెయినింగ్ ఇచ్చి ఉద్యోగాలకు సిద్ధం చేస్తుంది. పైలట్ కార్యక్రమం కింద మొదట మంథనిలోని జెఎన్ టియూ కళాశాల విద్యార్థులకు ప్లేస్ మెంట్ సక్సెస్ ప్రోగ్రాం కింద నైపుణ్య శిక్షణకు ఎంపిక చేస్తాం. గత ఏడాది దేశంలో యువత ఉపాధి కల్పన 44.3% in 2023 to 42.6% కు పడిపోయింది'. తెలంగాణాలో ఈ పరిస్థితి లేకుండా చూసేందుకే నైపుణ్య శిక్షణకు అత్యంత ప్రాధాన్యతనిస్తున్నామని శ్రీధర్ బాబు వెల్లడించారు.

గ్రామీణ ప్రాంత యువతను దృష్టిలో ఉంచుకుని ఉద్యోగ సంసిద్ధత కార్యక్రమాలు రూపొందిస్తున్నట్టు తెలిపారు. అవగాహన ఒప్పంద కార్యక్రమంలో టీసీఎస్ ఐయాన్ గ్లోబల్ హెడ్ వెంగుస్వామి, స్కిల్ ఎడ్యుకేషన్ బిజినెస్ హెడ్ స్మృతి ముల్యే, జెఎన్ టియు వైస్ ఛాన్సలర్ ప్రొ. టి కిషన్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ ఐటీ సలహాదారు సాయికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## పేదల ఇళ్లు కూల్చడం హైడ్రా లక్ష్యం కాదు

నగరాభివృద్ధి కోసం గత సీఎంలు ఎన్నో చట్టాలు చేశారన్నారు. 1908లో హైదరాబాద్‌లో వచ్చిన వరదలు చూసి.. అప్పటి నిజాం నవాబు కన్నీరు సైతం పెట్టు-కున్నారని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు. అనంతరం హైడ్రా పోలీస్ స్టేషన్‌ను సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా హైడ్రా వెబ్‌సైట్‌ను ఆయన ప్రారంభించారు. అలాగే 122 హైడ్రా వాహనాలను ఆయన జెండా ఊపి ప్రారంభించారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్ మాట్లాడుతూ.. హైడ్రా తొమ్మిదిన్నర నెలల్లో ప్రజలకు మరింత చేరువైందన్నారు. ఇరిగేషన్, రెవెన్యూ, మున్సిపల్, పోలీస్ శాఖకు సంబంధించిన అధికారాలు.. హైడ్రా పోలీస్ స్టేషన్ ద్వారా కల్పించారన్నారు. వివిధ సందర్భాల్లో ఈ అధికారాలు తమకు ఉపయోగపడతాయని తెలిపారు. సీఎం ఏ ఉద్దేశ్యంతో హైడ్రాను ప్రారంభించారో.. అదే ఉద్దేశ్యంతో ఈ సంస్థ పని చేస్తుందని వివరించారు. సామాజిక బాధ్యతతో హైడ్రా ముందుకు వెళ్తుందని చెప్పారు. అసెస్ట్ ప్రొటెక్షన్ మాత్రమే కాకుండా.. డిజాస్టర్ రెస్పాండ్స్ కూడా సరైన అధికారులతో హైడ్రా పని చేస్తుందని ఆయన స్పష్టం చేశారు.సాంకేతిక పరిజ్ఞానం కూడా పెద్ద ఎత్తులో వాడుతూ ఎఫ్‌టీ-ఎల్ పరిధి గుర్తిస్తున్నామన్నారు. హైడ్రా పోలీస్ స్టేషన్ ఏర్పాటు- ద్వారా ల్యాండ్ గ్రేబింగ్, చీటింగ్, ఫోర్జరీ చేసే వారిపై చర్యలు తీసుకోనే అవకాశం దక్కిందన్నారు.

## పాక్ డ్రోన్ దాడులను తిప్పికొట్టిన రక్షణశాఖ

వ్యవస్థ ధ్వంసమైనట్లు- భారత రక్షణశాఖ వర్గాలు వెల్లడిరచాయి. చైనాకు చెందిన హెచ్‌క్యూ-9 రక్షణ వ్యవస్థలను ఉపయోగిస్తున్న పాకిస్థాన్.. భారత్‌లోని సరిహద్దు రాష్ట్రాల్లో డ్రోన్లు, క్షిపణి దాడులకు యత్నించింది. అవంతిపుర, శ్రీనగర్, జమ్మూ, పఠాన్‌కోట్, అమృత్‌సర్, కపుర్తలా, జలంధర్, అదామ్‌పుర్, భఠిండా, చండీగఢ్, నాల్, ఫలోడి, భుజ్ తదితర ప్రాంతాల్లోని సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకునేందుకు యత్నించింది. అయితే.. వీటిని ఇంటిగ్రేటెడ్ కౌంటర్ యూఏఎస్ గ్రిడ్, గగనతల రక్షణ వ్యవస్థలతో సమర్థంగా అడ్డుకున్నట్లు రక్షణశాఖ వెల్లడిరచింది. పాకిస్థాన్ దాడులకు రుజువుగా వీటి శకలాలను ఆయా ప్రాంతాల నుంచి సేకరిస్తున్నట్లు తెలిపింది. ఈ క్రమంలోనే భారత్ ప్రతీకార దాడులకు దిగింది. పాకిస్థాన్‌లో వివిధ ప్రాంతాల్లో ఉన్న గగనతల రక్షణ రాడార్‌లు, వ్యవస్థలను లక్ష్యంగా చేసుకొని సైన్యం విరుచుకుపడిరది. లాహోర్‌లోని ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థ ధ్వంసం అయినట్లు- విశ్వసనీయంగా తెలిసింది. మరోవైపు నియంత్రణ రేఖ వెంట కాల్పుల విరమణ ఉల్లంఘిస్తూ పాకిస్థాన్ దాడులను ముమ్మరం చేసింది. జమ్మూ కశ్మీర్‌లోని రాజౌరీ, మెంధార్, పూంచ్, ఉరి, బారాముల్లా, కుప్వారా ప్రాంతాల్లో మెర్టార్లు, భారీ ఫిరంగులతో దాడులుచేస్తోంది. వీటిలో ఇప్పటివరకు 16 మంది సామాన్య పౌరులు ప్రాణాలు కోల్పోయారు. ఇదిలా వుంటే కరాచీ, లాహోర్, సహా ఇతర ప్రధాన నగరాలపై దాడి చేయడానికి భారతదేశం డ్రోన్‌లను ఉపయోగించిందని పాకిస్తాన్ పేర్కొంది. పాకిస్తాన్, పాకిస్తాన్ ఆక్రమిత కశ్మీర్ లోని తొమ్మిది ఉగ్రవాద శిబిరాలపై భారత సాయుధ దళాలు క్షిపణి దాడులు చేసిన ఒక రోజు తర్వాత, లాహోర్, కరాచీలపై భారతదేశం డ్రోన్ దాడులు ప్రారంభించిందని పాకిస్తాన్ సైన్యం పేర్కొంది. ఇలా ఉండగా, భారత్ ఆపరేషన్ సిందూర్ కొనసాగిస్తోంది. పాక్ కు చుక్కలు చూపిస్తోంది. పాక్ దాడులను తిప్పికొడుతూ భారత్ భారీగా ఎదురుదాడులు చేస్తోంది. తాజాగా పాక్ ఆర్మీ హెడ్ క్వార్టర్‌పై భారత్ డ్రోన్ దాడి చేసింది. పాక్ ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్‌ను ధ్వంసం చేసింది. అటు-, రావల్పిండి హెడ్ క్వార్టర్ పైనా భారత్ డ్రోన్ దాడి చేసింది. దీంతో పాకిస్థాన్ మీడియా ముందుకొచ్చి ప్రపంచ దేశాలతో లబోదిబోమంటూ మొరపెట్టుకుంటోంది. లాహోర్, కరాచీ ఇంకా పాకిస్థాన్ లోని ఇతర ప్రదేశాలలో భారత్ వరుస డ్రోన్ దాడులు నిర్వహించిందని పాకిస్తాన్ సైన్యం పేర్కొంది. మరోవైపు, కరాచీ విమానాశ్రయాన్ని సాయంత్రం 6 గంటల వరకు మూసివేసినట్లు- పాకిస్థాన్ ప్రకటించింది.

**ఆపరేషన్ సిందూర్ ఆరంభమే**

ఆపరేషన్ సిందూర్‌లో వంద మందికి పైగా ఉగ్రవాదులు మరణించారని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ వెల్లడిరచారు. గురువారం ఉదయం నిర్వహించిన అఖిలపక్ష సమావేశంలో ఆపరేషన్ సిందూర్ విజయం, పర్యవసానాలను ఆయన వివరించారు. సిందూర్ అనేది కొనసాగుతున్న ఆపరేషన్ అని అన్నారు. భారత్ మరిన్ని దాడులు చేయాల్సిన అవసరం లేదని, కానీ పాక్ దళాలు దాడిచేస్తే తిరిగి ఎదురు దాడి చేస్తామని అన్నారు. కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్‌సింగ్, అమిత్‌షా, ఎస్.జయశంకర్, జె.పి.నడ్డా, నిర్మలా సీతారామన్ ప్రభుత్వం తరపున హాజరవగా, కాంగ్రెస్ నుండి లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ, మల్లికార్జున్ ఖర్గే, టిఎంసి నుండి సందీప్ బందోపాధ్యాయ, డిఎంకె నుండి టి.ఆర్.బాలులు సమావేశానికి హాజరయ్యారు. పాకిస్థాన్‌లోని ఉగ్రస్థావరాలే లక్ష్యంగా భారత్ 'ఆపరేషన్ సిందూర్' చేపట్టిన సంగతి తెలిసిందే. దీంతో భారత్‌లోని సైనిక స్థావరాలే లక్ష్యంగా దాడులు చేపట్టేందుకు పాక్ యత్నించగా.. వీటిని భారత దళాలు దీటుగా తిప్పికొట్టాయి. ఈ క్రమంలో రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్ సహనాన్ని అలుసుగా తీసుకుంటే ఆపరేషన్ సిందూర్ తరహా చర్యలకు సిద్ధంగా ఉండాలని హెచ్చరించారు. దేశభద్రతకు సంబంధించి ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడబోమని స్పష్టంచేశారు. మేం ఎల్లప్పుడూ సంయమనంతో బాధ్యతాయుతంగా వ్యవహరిస్తాం. చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవడాన్ని విశ్వసిస్తాం. దీనర్థం ఎవరైనా మా ఓపికను దుర్వినియోగం చేయవచ్చని కాదు. మా సహనాన్ని అవకాశంగా తీసుకోవాలని ప్రయత్నిస్తే.. ఆపరేషన్ సిందూర్ మాదిరిగా తీవ్ర పర్యవసానాలు ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. భారత బలగాలు ఆపరేషన్ సిందూర్‌ను ఊహించని కచ్చితత్వంతో అమలు చేశాయని రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ పేర్కొన్నారు. పాకిస్థాన్‌తోపాటు- పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని తొమ్మిది ఉగ్రస్థావరాలను ధ్వంసం చేశాయని, ఇందులో అనేకమంది ఉగ్రవాదులు హతమయ్యారని చెప్పారు.

ఈ ఆపరేషన్‌లో సాయుధ బలగాలు ధైర్యసాహసాలు ప్రదర్శించాయని ప్రశంసించారు. సామాన్యులకు ఎటు-వంటి నష్టం వాటిల్లకుండా ఈ ఆపరేషన్ చేపట్టామని, అత్యాధునిక పరికరాలు, సుశిక్షితులైన సాయుధ దళాల పనితీరువల్లే ఇది సాధ్యమైందన్నారు. ఈ క్రమంలో ప్రభుత్వం తీసుకున్ననిర్ణయాన్ని అఖిలక్షం సమర్థించింది. సైన్యానికి బాసటగా ఉంటామని రాహుల్ తదితరులు ప్రకటించారు. ఈ క్రమంలో పాకిస్థాన్‌లో, పాకిస్థాన్ ఆక్రమిత జమ్ముకశ్మీర్‌లో ఉగ్రవాద స్థావరాలే లక్ష్యంగా భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ అప్పుడే ముగిసిపోలేదని కేంద్రం ప్రకటించింది. ఆపరేషన్ సిందూర్ ముగిసిపోలేదని, ఇంకా కొనసాగుతోందని కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు వెల్లడిరచారు. అయితే భద్రతా కారణాల రీత్య ఆపరేషన్ సిందూర్‌కు సంబంధించిన వివరాలను బయటపెట్టలేమని అన్నారు. అదేవిధంగా ఆపరేషన్ సిందూర్‌పై పాకిస్థాన్ అసత్య ప్రచారం చేస్తోందని, ఆ ప్రచారాన్ని ఎవరూ నమ్మవద్దని కిరణ్ రిజిజు చెప్పారు. కాగా పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా బుధవారం తెల్లవారుజామున భారత్.. పాకిస్థాన్‌లోని ఉగ్రవాద స్థావరాలపై సర్జికల్ స్ట్రయిక్స్ చేసింది. ఆపరేషన్ సిందూర్ పేరుతో నిర్వహించిన ఈ సర్జికల్ టసైక్స్‌్రలో మొత్తం 100 మందికిపైగా ఉగ్రవాదులు హతమయ్యారు.


**శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**
SHRIRAM Finance
హెడ్ ఆఫీస్: లెవల్-3, వోకార్డ్ టవర్స్, ఈస్ట్ వింగ్ సి-2 బ్లాక్, బాంద్రాకుర్ల కాంప్లెక్స్, (బాంద్రా ఈస్ట్), ముంబయి-400051, టెలి: 022 4241 0400, 022 4060 3100, వెబ్‌సైట్: http://www.shriramfinance.in./auction.
బ్రాంచ్ ఆఫీస్ చిరునామా: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, నెం. 44, సరోజిని దేవి రోడ్డు, సికింద్రాబాద్-500003.

**అమ్మకం గురించి తెలియజేస్తూ రుణగ్రహీతకు నోటీసు (30 రోజుల నోటీసు)**
**సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 సందలి రూల్ 8(6)**

దిగువవారికి, రుణగ్రహీతలు/హామీదారుల యొక్క వివరములు: 1. రుణగ్రహీత: మామిడి వెంకట్ రెడ్డి తండ్రి లేట్ మామిడి చంద్రా రెడ్డి, వయస్సు: 42 సంవత్సరాలు, వృత్తి: మెస్సర్స్ చందన న్యూట్రీషన్ & లిక్కర్ మార్ట్, వనస్థలీపురం, హయత్‌నగర్, రంగారెడ్డి, నివాసం: ప్లాట్ నెం. 32, రోడ్ నెం. 5, ఆటో సాయి నగర్, వనస్థలీపురం, హయత్‌నగర్, రంగారెడ్డి జిల్లా-500070, ఫోన్: 9563339994. 2. సహ-రుణగ్రహీత/ హామీదారు: మామిడి కవిత భర్త మామిడి వెంకట్ రెడ్డి, వృత్తి: గృహిణి, వయస్సు: 35 సంవత్సరాలు, నివాసం: ప్లాట్ నెం. 32, రోడ్ నెం. 5, ఆటో సాయి నగర్, వనస్థలీపురం, హయత్‌నగర్, రంగారెడ్డి జిల్లా-500070, ఫోన్: 9652174936. 3. హామీదారు: కె. నాగేందర్ రెడ్డి తండ్రి నర్సింహా రెడ్డి, వయస్సు: 45 సంవత్సరాలు, వృత్తి: పౌల్ట్రీ ఫామ్ బిజినెస్, నివాసం: ప్లాట్ నెం. 59, రోడ్ నెం. 3, హరిహరపురం, బి.ఎన్. రెడ్డి, వనస్థలీపురం, రంగారెడ్డి-500070, ఫోన్: 9396459999.
విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ కు రావలసిన బకాయి వసూలు చేసుకునే నిమిత్తం ఖాతా నెం. SECU5TF2305290005 కలిగిన మామిడి వెంకట్ రెడ్డి (రుణగ్రహీత)కి చెందిన ఆస్తి అమ్మకం.
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని సెక్షన్ 13(2) క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, సికింద్రాబాద్ బ్రాంచ్ వారికి రావలసిన బకాయి రూ. 43,91,576/- (రూపాయలు నలభై మూడు లక్షల తొంభై ఒక్క వేల ఐదు వందల డెబ్బై ఆరు మాత్రమే)లను నిర్ణీత సమయంలోగా చెల్లించవలసిందిగా కోరుతూ 20.06.2024న డిమాండ్ నోటీసు జారీ చేసియున్నారు, మీరు సదరు నోటీసులో ఇచ్చిన సమయము లోపల చెల్లించడములో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8తో చదవబడే చట్టములోని సెక్షన్ 13(4) క్రింద సెక్యూర్డ్ ఆస్తులను అధీకృత అధికారి తేది: 28.09.2024న లాంఛనముగా స్వాధీనం చేసుకొనియున్నారు. సదరు సెక్యూర్డ్ ఆస్తిని స్వాధీనం చేసుకున్నప్పటికీ మీరు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ కు చెల్లించవలసిన బకాయిలు చెల్లించలేదు. కావున ఆన్‌లైన్ విధానం ద్వారా ఈ నోటీసు స్వీకరణ తేదీ నుండి 30 రోజుల తర్వాత బహిరంగ ఇ-వేలం నిర్వహించుట ద్వారా క్రింద తెలిపిన ఆస్తిని అమ్ముటకు తప్పనిసరి అయినది. సర్వీస్ ప్రొవైడర్ వివరములు మరియు ఆస్తి యొక్క రిజర్వు ధరతో పాటు ఇ-వేలం తేది మరియు సమయములను, ఇ-వేలం నిర్వహించుట గురించి మీకు విడిగా తెలియజేయబడును.
అందుచేత ఒకవేళ అమ్మకం నోటీసు ప్రచురణ తేదీ కంటే ముందుగా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కు చెందిన బకాయి మొత్తము, తదుపరి వడ్డీ, ధరలు, చార్జీలు మరియు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారిచే ఖర్చు చేయబడిన వ్యయములతో మీరు చెల్లించినచో, ఆస్తి అమ్మకం కొరకు ఎటువంటి తదుపరి చర్యలను చేపట్టరు మరియు సదరు చట్టంలోని సెక్షన్ 13(8) క్రింద నిర్ణీత గడువులోగా మీ ఆస్తిని విడిపించుకొనవచ్చును.
ఆస్తి యొక్క షెడ్యూల్: (ఆస్తి యజమాని పేరు: మామిడి వెంకట్ రెడ్డి, తనఖాపెట్టబడిన దస్తావేజు తేది: 30.05.2023, తనఖాపెట్టిన రిజిస్టర్డ్ డాక్యుమెంట్ నెం. 7545/2023, ఇబ్రహీంపట్నం సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయములో రిజిస్టర్ చేయబడింది). రంగారెడ్డి జిల్లా, మాడ్గుల మం॥, అన్నెబోయినపల్లి గ్రా॥ వద్ద సర్వే నెంలు. 11/భాగము, 12/భాగము, 20/భాగము, 21/భాగము, 34/భాగము, 38/భాగము, 39/భాగము, 40/భాగము, 41/భాగము, 49/భాగము & 50/భాగము లలోని JB's సెరెన్ రిసార్ట్స్, ఫేజ్-2 (DTCP TLP No. 175/2019/H)లోని 450 చ॥గ॥లు లేదా 376.24 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ఖాళీ ప్లాట్ నెం. 28 పడమటి భాగము యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: 33' వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం. 27, తూర్పు: ప్లాట్ నెం. 28 తూర్పు భాగము, పడమర: 33' వెడల్పు రోడ్డు.
గమనిక: "చైన్నైలోని NCLT వారి ఉత్తర్వుల ప్రకారం "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్"ను "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్"తో విలీనం చేయబడింది. తదనంతరం 30.11.2022 నాటి పేరు మార్పు సర్టిఫికెట్ ఆఫ్ ఇన్‌కార్పొరేషన్ ప్రకారం 30.11.2022 నుండి "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా మార్చిబడింది.
తేది: 28.04.2025 సం/- అధీకృత అధికారి
ప్రదేశం: మారేడ్‌పల్లి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్



**శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**
SHRIRAM Finance
హెడ్ ఆఫీస్: లెవల్-3, వోకార్డ్ టవర్స్, ఈస్ట్ వింగ్ సి-2 బ్లాక్, బాంద్రాకుర్ల కాంప్లెక్స్, (బాంద్రా ఈస్ట్), ముంబయి-400051, టెలి: 022 4241 0400, 022 4060 3100, వెబ్‌సైట్: http://www.shriramfinance.in./auction.
బ్రాంచ్ ఆఫీస్ చిరునామా: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, నెం. 44, సరోజిని దేవి రోడ్డు, సికింద్రాబాద్-500003.

**అమ్మకం గురించి తెలియజేస్తూ రుణగ్రహీతకు నోటీసు (30 రోజుల నోటీసు)**
**సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 సందలి రూల్ 8(6)**

దిగువవారికి, రుణగ్రహీతలు/హామీదారుల యొక్క వివరములు: 1. రుణగ్రహీత: క్యాసారం సందీప్ తండ్రి క్యాసారం అశోక్, వయస్సు: 30 సంవత్సరాలు, వృత్తి: ఎస్ఎన్ అసోసియేట్స్ & కన్సల్టెన్సీ, అల్వాల్, సికింద్రాబాద్, నివాసం: ఇం.నెం. 1-17/61/7, రాం నగర్ కాలనీ, అల్వాల్, సికింద్రాబాద్-500010, ఫోన్: 9948247428. 2వ చిరునామా: ఇం.నెం. 1-17, లక్ష్మాపూర్, హనుమాన్ దేవాలయం ప్రక్కన, శామీర్‌పేట్, మేడ్చల్-మల్కాజ్‌గిరి-500078. 2. సహ-రుణగ్రహీత/హామీదారు: క్యాసారం అశోక్ తండ్రి కె. బ్రహ్మయ్య, వయస్సు: 59 సంవత్సరాలు, వృత్తి: స్వయం ఉద్యోగి, నివాసం: ఇం.నెం. 1-17/61/7, రాం నగర్ కాలనీ, అల్వాల్, సికింద్రాబాద్-500010, ఫోన్: 9032264645. 3. హామీదారు: క్యాసారం వనజ తండ్రి క్యాసారం అశోక్, వయస్సు: 55 సంవత్సరాలు, వృత్తి: గృహిణి, నివాసం: ఇం.నెం. 1-17/61/7, రాం నగర్ కాలనీ, అల్వాల్, సికింద్రాబాద్-500010, ఫోన్: 9493507428. 4. హామీదారు: మంతెన విశ్వనాథ రాజు తండ్రి రామ త్రినాధ రాజు, వయస్సు: 49 సంవత్సరాలు, వృత్తి: స్వయం ఉద్యోగి, నివాసం: ఇం.నెం. 7-68/3, అలియాబాద్, శామీర్‌పేట్, మేడ్చల్- మల్కాజ్‌గిరి-500078, ఫోన్: 9577577999.
విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ కు రావలసిన బకాయి వసూలు చేసుకునే నిమిత్తం ఖాతా నెం. SECU5TF2304290004 కలిగిన క్యాసారం సందీప్ (రుణగ్రహీత)కి చెందిన ఆస్తి అమ్మకం.
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని సెక్షన్ 13(2) క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, సికింద్రాబాద్ బ్రాంచ్ వారికి రావలసిన బకాయి రూ. 32,43,998/- (రూపాయలు ముప్పై రెండు లక్షల నలభై మూడు వేల తొమ్మిది వందల తొంభై ఎనిమిది మాత్రమే)లను నిర్ణీత సమయంలోగా చెల్లించవలసిందిగా కోరుతూ 20.08.2024న డిమాండ్ నోటీసు జారీ చేసియున్నారు, మీరు సదరు నోటీసులో ఇచ్చిన సమయము లోపల చెల్లించడములో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8తో చదవబడే చట్టములోని సెక్షన్ 13(4) క్రింద సెక్యూర్డ్ ఆస్తులను అధీకృత అధికారి తేది: 02.12.2024న లాంఛనముగా స్వాధీనం చేసుకొనియున్నారు. సదరు సెక్యూర్డ్ ఆస్తిని స్వాధీనం చేసుకున్నప్పటికీ మీరు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ కు చెల్లించవలసిన బకాయిలు చెల్లించలేదు. కావున ఆన్‌లైన్ విధానం ద్వారా ఈ నోటీసు స్వీకరణ తేదీ నుండి 30 రోజుల తర్వాత బహిరంగ ఇ-వేలం నిర్వహించుట ద్వారా క్రింద తెలిపిన ఆస్తిని అమ్ముటకు తప్పనిసరి అయినది. సర్వీస్ ప్రొవైడర్ వివరములు మరియు ఆస్తి యొక్క రిజర్వు ధరతో పాటు ఇ-వేలం తేది మరియు సమయములను, ఇ-వేలం నిర్వహించుట గురించి మీకు విడిగా తెలియజేయబడును.
అందుచేత ఒకవేళ అమ్మకం నోటీసు ప్రచురణ తేదీ కంటే ముందుగా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కు చెందిన బకాయి మొత్తము, తదుపరి వడ్డీ, ధరలు, చార్జీలు మరియు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారిచే ఖర్చు చేయబడిన వ్యయములతో మీరు చెల్లించినచో, ఆస్తి అమ్మకం కొరకు ఎటువంటి తదుపరి చర్యలను చేపట్టరు మరియు సదరు చట్టంలోని సెక్షన్ 13(8) క్రింద నిర్ణీత గడువులోగా మీ ఆస్తిని విడిపించుకొనవచ్చును.
ఆస్తి యొక్క షెడ్యూల్: (ఆస్తి యజమాని పేరు: క్యాసారం సందీప్, తనఖాపెట్టబడిన దస్తావేజు తేది: 29.04.2023, తనఖాపెట్టిన రిజిస్టర్డ్ డాక్యుమెంట్ నెం. 2855/2023, శామీర్‌పేట సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయములో రిజిస్టర్ చేయబడింది). మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, ముడుచింతలపల్లి మం॥, లక్ష్మాపూర్ గ్రా॥ & గ్రామ పంచాయతీ వద్ద సర్వే నెం. 130/^B/3/1 & 130/Ru లలోని 605 చ॥గ॥లు లేదా 505.78 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ప్లాట్ నెం. 6 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: 30' వెడల్పు రోడ్డు, దక్షిణం: సర్వే నెం. 130 భాగము లోని భూమి, తూర్పు: ప్లాట్ నెం. 5, పడమర: ప్లాట్ నెం. 7.
గమనిక: "చైన్నైలోని NCLT వారి ఉత్తర్వుల ప్రకారం "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్"ను "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్"తో విలీనం చేయబడింది. తదనంతరం 30.11.2022 నాటి పేరు మార్పు సర్టిఫికెట్ ఆఫ్ ఇన్‌కార్పొరేషన్ ప్రకారం 30.11.2022 నుండి "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా మార్చిబడింది.
తేది: 28.04.2025 సం/- అధీకృత అధికారి
ప్రదేశం: మారేడ్‌పల్లి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్



**శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**
SHRIRAM Finance
హెడ్ ఆఫీస్: లెవల్-3, వోకార్డ్ టవర్స్, ఈస్ట్ వింగ్ సి-2 బ్లాక్, బాంద్రాకుర్ల కాంప్లెక్స్, (బాంద్రా ఈస్ట్), ముంబయి-400051, టెలి: 022 4241 0400, 022 4060 3100, వెబ్‌సైట్: http://www.shriramfinance.in./auction.
బ్రాంచ్ ఆఫీస్ చిరునామా: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, నెం. 1-1-262/5, మొదటి అంతస్తు, ఎ ఎస్ రావ్ నగర్ రోడ్, శ్రీనివాస నగర్ కాలనీ, కుషాయిగూడ, హైదరాబాద్-500062.

**అమ్మకం గురించి తెలియజేస్తూ రుణగ్రహీతకు నోటీసు (30 రోజుల నోటీసు)**
**సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 సందలి రూల్ 8(6)**

దిగువవారికి, రుణగ్రహీతలు/హామీదారుల యొక్క వివరములు: 1. రుణగ్రహీత: మరమైన వెంకటేష్ తండ్రి బాల మల్లు, వయస్సు: 43 సంవత్సరాలు, వృత్తి: ట్రాన్స్‌పోర్ట్ బిజినెస్ సాయి బాబా రోడ్ లైన్స్, ఎర్రపల్లి (గ్రా॥), కొండపాక (మం॥), మెదక్ జిల్లా, నివాసం: ఇం.నెం. 1-33, ఎర్రపల్లి (గ్రా॥), కొండపాక (మం॥), మెదక్ జిల్లా-502301, ఫోన్: 9493063509. 2. సహ-రుణగ్రహీత/ హామీదారు: మరమైన వెంకటమ్మ భర్త వెంకటేష్, వయస్సు: 42 సంవత్సరాలు, వృత్తి: గృహిణి, నివాసం: ఇం.నెం. 1-33, ఎర్రపల్లి (గ్రా॥), కొండపాక (మం॥), మెదక్ జిల్లా-502301, ఫోన్: 9676770665. 3. హామీదారు: నేవూరి శ్రీకాంత్ రెడ్డి తండ్రి నర్సింహా రెడ్డి, వయస్సు: 30 సంవత్సరాలు, వృత్తి: వ్యాపారం, శ్రీ సాయి రాం లారీ సర్వీస్ సెంటర్, మెదక్, నివాసం: ఇం.నెం. 2-69, తోగుట (గ్రా॥), కిష్టాపూర్ (మం॥), మెదక్-502372, ఫోన్: 9683309221.
విషయం: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ కు రావలసిన బకాయి వసూలు చేసుకునే నిమిత్తం ఖాతా నెం. KSHDATF2306280006 కలిగిన మరమైన వెంకటేష్ (రుణగ్రహీత)కి చెందిన ఆస్తి అమ్మకం.
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని సెక్షన్ 13(2) క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, కుషాయిగూడ బ్రాంచ్ వారికి రావలసిన బకాయి రూ. 34,92,582/- (రూపాయలు ముప్పై నాలుగు లక్షల తొంభై రెండు వేల ఐదు వందల ఎనభై రెండు మాత్రమే)లను నిర్ణీత సమయంలోగా చెల్లించవలసిందిగా కోరుతూ 27.08.2024న డిమాండ్ నోటీసు జారీ చేసియున్నారు, మీరు సదరు నోటీసులో ఇచ్చిన సమయము లోపల చెల్లించడములో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8తో చదవబడే చట్టములోని సెక్షన్ 13(4) క్రింద సెక్యూర్డ్ ఆస్తులను అధీకృత అధికారి తేది: 02.12.2024న లాంఛనముగా స్వాధీనం చేసుకొనియున్నారు. సదరు సెక్యూర్డ్ ఆస్తిని స్వాధీనం చేసుకున్నప్పటికీ మీరు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ కు చెల్లించవలసిన బకాయిలు చెల్లించలేదు. కావున ఆన్‌లైన్ విధానం ద్వారా ఈ నోటీసు స్వీకరణ తేదీ నుండి 30 రోజుల తర్వాత బహిరంగ ఇ-వేలం నిర్వహించుట ద్వారా క్రింద తెలిపిన ఆస్తిని అమ్ముటకు తప్పనిసరి అయినది. సర్వీస్ ప్రొవైడర్ వివరములు మరియు ఆస్తి యొక్క రిజర్వు ధరతో పాటు ఇ-వేలం తేది మరియు సమయములను, ఇ-వేలం నిర్వహించుట గురించి మీకు విడిగా తెలియజేయబడును.
అందుచేత ఒకవేళ అమ్మకం నోటీసు ప్రచురణ తేదీ కంటే ముందుగా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కు చెందిన బకాయి మొత్తము, తదుపరి వడ్డీ, ధరలు, చార్జీలు మరియు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారిచే ఖర్చు చేయబడిన వ్యయములతో మీరు చెల్లించినచో, ఆస్తి అమ్మకం కొరకు ఎటువంటి తదుపరి చర్యలను చేపట్టరు మరియు సదరు చట్టంలోని సెక్షన్ 13(8) క్రింద నిర్ణీత గడువులోగా మీ ఆస్తిని విడిపించుకొనవచ్చును.
ఆస్తి యొక్క షెడ్యూల్: (ఆస్తి యజమాని పేరు: మరమైన వెంకటేష్, తనఖాపెట్టబడిన దస్తావేజు తేది: 28.06.2023, తనఖాపెట్టిన రిజిస్టర్డ్ డాక్యుమెంట్ నెం. 7167/2023, గజ్వేల్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయములో రిజిస్టర్ చేయబడింది). జెడ్.పి.పి. సిద్దిపేట, ఎం.పి.పి. గజ్వేల్, గజ్వేల్-ప్రెజ్ఞాపూర్ మున్సిపాలిటీ, సంగారెడ్డి వద్ద రిజిస్ట్రేషన్ జిల్లా మెదక్, రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా గజ్వేల్, సిద్దిపేట జిల్లా, గజ్వేల్ మం॥, ముత్రాయిపల్లి గ్రా॥, ఆర్ & ఆర్ కాలనీ, ఫేజ్-2, బ్లాక్-5 వద్ద సర్వే నెంలు. 273, 279, 326 & 331లలో 250.00 చ॥గ॥లు లేదా 209.03 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ఖాళీ నివాస ప్లాట్ నెం. 99/ఇ యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం. 100, దక్షిణం: రోడ్డు, తూర్పు: ప్లాట్ నెం. 98, పడమర: రోడ్డు.
గమనిక: "చైన్నైలోని NCLT వారి ఉత్తర్వుల ప్రకారం "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్"ను "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్"తో విలీనం చేయబడింది. తదనంతరం 30.11.2022 నాటి పేరు మార్పు సర్టిఫికెట్ ఆఫ్ ఇన్‌కార్పొరేషన్ ప్రకారం 30.11.2022 నుండి "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా మార్చిబడింది.
తేది: 28.04.2025 సం/- అధీకృత అధికారి
ప్రదేశం: మారేడ్‌పల్లి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్


## ప్రధాని మోడీ ..ఓ అనికేత్: పవన్ ట్వీట్

అమరావతి: ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని ఉద్దేశిస్తూ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఓ సంచలన ట్వీట్ చేశారు. ప్రధాని మోదీని అనికేత్ అని అభివర్ణించారు. అనికేత్ ఒక పేరు, ఒక సంకల్పమని తెలిపారు. తన సన్యాసి జీవితంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని అనికేత్ అని పిలిచేవారని పవన్ అన్నారు. అనికేత్ అంటే ఇళ్లు లేకుండా అని అర్థం అని చెప్పుకొచ్చారు. ఈ మేరకు ప్రధాని గురించి పవన్ చేసిన ట్వీట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

**శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**
SHRIRAM Finance
హెడ్ ఆఫీస్: లెవల్-3, వోకార్డ్ టవర్స్, ఈస్ట్ వింగ్ సి-2 బ్లాక్, బాంద్రాకుర్ల కాంప్లెక్స్, (బాంద్రా ఈస్ట్), ముంబయి-400051. టెలి: 022 4241 0400, 022 4060 3100. వెబ్‌సైట్: http://www.shriramfinance.in./auction.
బ్రాంచ్ ఆఫీస్ చిరునామా: శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, నెం. 1-1-262/5, మొదటి అంతస్తు, ఎ ఎస్ రావ్ నగర్ రోడ్, శ్రీనివాస నగర్ కాలనీ, కుషాయిగూడ, హైదరాబాద్-500062.

**అమ్మకం గురించి తెలియజేస్తూ రుణగ్రహీతకు నోటీసు (30 రోజుల నోటీసు)**
**సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 సందలి రూల్ 8(6)**

దిగువవారికి, రుణగ్రహీతలు/హామీదారుల యొక్క వివరములు: 1. **రుణగ్రహీత: చిలుగూరి సామియేల్ తండ్రి సిహెచ్. బిక్షపతి,** వయస్సు: 43 సంవత్సరాలు, వృత్తి: మెస్సర్స్ చిలుగూరి వెజిటబుల్ స్టోర్, ఇం.నెం. 6-83/2, బిబినగర్ గ్రా॥ & మం॥, భువనగిరి జిల్లా-508126, నివాసం: ఇం.నెం. 6-129, బిబి నగర్ గ్రా॥ & మం॥, యాదాద్రి, భువనగిరి జిల్లా-508126, ఫోన్: 9618788792. **2వ చిరునామా:** ఇం.నెం. 7-220, ఘట్‌కేసర్, కె.వి. రంగారెడ్డి-501301, ఫోన్: 8186905417. **2. సహ-రుణగ్రహీత/హామీదారు: చిలుగూరి నవనీత భర్త చిలుగూరి సామియేల్,** వయస్సు: 41 సంవత్సరాలు, వృత్తి: గృహిణి, నివాసం: ఇం.నెం. 6-129, బిబి నగర్ గ్రా॥ & మం॥, యాదాద్రి, భువనగిరి జిల్లా-508126, ఫోన్: 8186905417. **3. హామీదారు: మెరుగు రమేష్ తండ్రి రాములు,** వయస్సు: 41 సంవత్సరాలు, వృత్తి: రియల్ ఎస్టేట్, బిబి నగర్, నివాసం: ఇం.నెం. 2-37 (పాతది), కొత్త ఇం.నెం. 1-30/11, అనంపట్ల, బిబి నగర్ మం॥, యాదాద్రి, భువనగిరి జిల్లా-508126, ఫోన్: 9705861195.

**విషయం:** సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 క్రింద శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ కు రావలసిన బకాయి వసూలు చేసుకునే నిమిత్తం **ఖాతా నెం. KSHDATF2304250003 కలిగిన చిలుగూరి సామియేల్ (రుణగ్రహీత)కి చెందిన ఆస్తి అమ్మకం.**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని సెక్షన్ 13(2) క్రింద సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, కుషాయిగూడ-బ్రాంచ్** వారికి రావలసిన బకాయి **రూ. 36,79,808/- (రూపాయలు ముప్పై ఆరు లక్షల డెబ్బై తొమ్మిది వేల ఎనిమిది వందల ఎనిమిది మాత్రమే)**లను నిర్దీత సమయంలోగా చెల్లించవలసిందిగా కోరుతూ **20.06.2024**న డిమాండ్ నోటీసు జారీ చేసియున్నారు, మీరు సదరు నోటీసులో ఇచ్చిన సమయము లోపల చెల్లించడములో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8తో చదవబడే చట్టములోని సెక్షన్ 13(4) క్రింద సెక్యూర్డ్ ఆస్తులను అధీకృత అధికారి **తేది: 26.09.2024న లాంఛనముగా స్వాధీనం** చేసుకొనియున్నారు. సదరు సెక్యూర్డ్ ఆస్తిని స్వాధీనం చేసుకున్నప్పటికీ మీరు **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్** కు చెల్లించవలసిన బకాయిలు చెల్లించలేదు. కావున ఆన్‌లైన్ విధానం ద్వారా ఈ నోటీసు స్వీకరణ తేదీ నుండి **30 రోజుల తర్వాత బహిరంగ ఇ-వేలం** నిర్వహించుట ద్వారా క్రింద తెలిపిన ఆస్తిని అమ్ముటకు తప్పనిసరి అయినది. సర్వీస్ ప్రొవైడర్ వివరములు మరియు ఆస్తి యొక్క రిజర్వు ధరతో పాటు ఇ-వేలం తేది మరియు సమయములను, ఇ-వేలం నిర్వహించుట గురించి మీకు విడిగా తెలియజేయబడును.

అందుచేత ఒకవేళ అమ్మకం నోటీసు ప్రచురణ తేదీ కంటే ముందుగా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కు చెందిన బకాయి మొత్తము, తదుపరి వడ్డీ, ధరలు, చార్జీలు మరియు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వారిచే ఖర్చు చేయబడిన వ్యయములతో మీరు చెల్లించినచో, ఆస్తి అమ్మకం కొరకు ఎటువంటి తదుపరి చర్యలను చేపట్టరు మరియు సదరు చట్టంలోని సెక్షన్ 13(8) క్రింద నిర్దీత గడువులోగా మీ ఆస్తిని విడిపించుకొనవచ్చును.

**ఆస్తి యొక్క షెడ్యూల్: (ఆస్తి యజమాని పేరు: చిలుగూరి సామియేల్, తనఖాపెట్టబడిన దస్తావేజు తేది: 27.04.2023, తనఖాపెట్టిన రిజిస్టర్డ్ డాక్యుమెంట్ నెం. 3175/2023, బిబి నగర్ సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయములో రిజిస్టర్ చేయబడింది).** గ్రామ పంచాయతీ బిబి నగర్, సాయి బాబా దేవాలయం ఏరియా, బ్లాక్ నెం. 6లో రిజిస్ట్రేషన్ జిల్లా నల్గొండ, రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా బిబి నగర్, యాదాద్రి భువనగిరి జిల్లా, బిబి నగర్ మం॥ మరియు గ్రా॥ వద్ద సర్వే నెం. 520/1లో 490 చ॥గ॥లు లేదా దానికి సమానమైన 409.64 చ॥మీ॥ల విస్తీర్ణము కలిగిన ఖాళీ ప్లాట్ నెం. 7 యావదాస్తి. **సరిహద్దులు: ఉత్తరం:** 30" వెడల్పు రోడ్డు, **దక్షిణం:** పొరుగువారి భూమి, **తూర్పు:** కొనుగోలుదారు భూమి, **పడమర:** ప్లాట్ నెం. 8.

**గమనిక:** "చెన్నైలోని NCLT వారి ఉత్తర్వుల ప్రకారం "శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్"ను "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్"తో విలీనం చేయబడింది. తదనంతరం 30.11.2022 నాటి పేరు మార్పు సర్టిఫికెట్ ఆఫ్ ఇన్‌కార్పొరేషన్ ప్రకారం 30.11.2022 నుండి "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్" పేరు శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ గా మార్చబడింది.

తేది: 28.04.2025 సం/- అధీకృత అధికారి
ప్రదేశం: మారేడ్‌పల్లి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

# మంత్రి పొన్నంకు గజమాలతో శుభాకాంక్షలు



**జమ్మికుంట, మే 8 (నినాదం న్యూస్) :** రాష్ట్ర బీసీ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఆయనను హుస్నాబాద్ లోని తన క్యాంపు కార్యాలయంలో కలిసి గజమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు టీపీసీసీ సభ్యులు పత్తి కృష్ణారెడ్డి ఇల్లందకుంట దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుండి ఎంపీగా పార్లమెంటులో తన గళాన్ని పార్లమెంటు సాక్షిగా వినిపించి రాష్ట్ర సాధన కోసం పోరాటం చేసిన యోధుడు పొన్నం ప్రభాకర్ గౌడ్ అని వారు కొనియాడారు. ప్రస్తుతం బీసీ బిడ్డగా బీసీల గొంతుక గా అసెంబ్లీలో కుల గణన బిల్లు పెట్టి ప్రజల మనసు గెలుచుకున్న బహుజన ముద్దుబిడ్డ ప్రభాకర్ గౌడ్ అని అన్నారు. అలాంటి మనసున్న మంచి వ్యక్తి మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ అని ఆయన నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో జీవించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ వారికి శుభాకాంక్షలు తెలపడం జరిగిందని అన్నారు. అపర భద్రాద్రిగా పేరుపొందిన ఇల్లందకుంట లోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో ఆయన పేరు మీద ప్రత్యేక పూజలు అర్చనలు చేసి తీర్థ ప్రసాదాన్ని మంత్రికి అందించినట్లు దేవస్థానం చైర్మన్ ఇంగిలే రామారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు పరమేష్ కిరణ్, కిషన్ రెడ్డి శ్రీనివాస్ తిరుపతిరెడ్డి నారాయణరెడ్డి చిరంజీవితో పాటు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు గడ్డం దీక్షిత్ మానుపాటి సూర్య హుజురాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ స్వామి రెడ్డి మాజీ మండలాధ్యక్షుడు మహేందర్ గౌడ్ హుజురాబాద్ టౌన్ అధ్యక్షులు తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

**BRANCH SHIFTING**
మా విలువైన కస్టమర్ల కోసం, మా
**SHAD NAGAR - STATION ROAD**
బ్రాంచ్ నూతన ప్రాంగణం లోనికి **09.08.2025** నుండి మార్చబడు తుంది. నూతన చిరునామా క్రింద ఇవ్వబడినది;
**Muthoot Finance Ltd**
Ground Floor, H.NO: 4-163,
Main Road, Farooq Nagar,
Shad Nagar, Ranga Reddy District,
Telangana State, Pin – 509216.
Phone No - 09188902824.
Email id - mgsha2419@muthootgroup.com
"ఏదైనా ఫిర్యాదు ఉంటే దయచేసి 0484 4804074 కు కాల్ చేయండి".
మీ నిరంతర చేయూత మరియు మద్దతును కోరుతున్నాము.
Muthoot Finance
A Muthoot M George Enterprise

# రాత్రింబవళ్లు ఇటుక బట్టీలకు రేగడి మట్టి తరలింపు

- ఆక్రమాల పుట్టగా ఇటుక బట్టీలు
- సమాచారం తెలిపిన కన్నెత్తి చూడని అధికారులు
- మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలో ఇటుక బట్టీల జోరు



**డోర్నకల్ /మరిపెడ మే8 (నినాదం న్యూస్) :** అక్రమాలకు పుట్టగా ఇటుక బట్టీలు తయారవుతున్నాయి.ఇటుక బట్టి ఏర్పాటు చేయాలంటే ముందుగా గ్రామ పంచాయితీ, మున్సిపాలిటీలతోపాటు మైనింగ్, రెవెన్యూ,పరిశ్రమ శాఖ,కార్మిక శాఖ, విద్యుత్ శాఖ,రవాణా శాఖల నుండి అనుమతి తీసుకుని బట్టిలను ఏర్పాటు చేసుకోవాలి..మరిపెడ మండలంలో అవి ఏవి కనిపించడం లేదు.మహబూబాద్ నుండి సూర్యాపేట వెళ్లే రహదారికి ఆనుకొని ఇటుక బట్టీలను వ్యాపారులు ఇష్టానుసారంగా నడిపిస్తున్నారు. పంట పొలాలలో ఏర్పాటు చేయడమే కాకుండా స్థానికంగా ఉండే వనరులను కొల్లగొడుతున్నారు. ఏళ్ల తరబడి వ్యాపారాలు కొనసాగుతున్న అధికారులు మాత్రం చూసి చూడ నట్లుగా వ్యవహరిస్తున్నారు. జనవాసాలకు కనీసం ఐదు కిలోమీటర్ల దూరంలో ఇటుక బట్టీలను ఏర్పాటు చేసుకోవాలి.అలాగే వ్యవసాయ భూమికి నాలా అనుమతి తీసుకున్న తర్వాతే పనులు ప్రారంభించాలి.. వీటిలో ఏ ఒక్కటి అనుమతి లేకున్నా సదరు నిర్వాకుని పై చర్యలు తీసుకుని బట్టిలను సిజ్ చేసే అధికారం రెవెన్యూ అధికారులకు ఉన్న ఒక్కరి పైన కూడా చర్యలు చేపట్టలేదు. మున్సిపాలిటీ పరిధిలో బహిరంగంగా వ్యాపారాలు కొనసాగిస్తున్న అధికారులు తమకేమీ పట్టన ట్లు వ్యవహరిస్తున్నారని విమర్శలు వస్తున్నాయి.. రాష్ట్ర ప్రభుత్వం వ్యవ సాయ భూమికి మాత్రమే రైతు భరోసా అందజేస్తున్నామని, తెలియజేసి న ఇటుక బట్టీలకు లీజుకు ఇచ్చిన భూములకు కూడా రైతు భరోసా అందుకుంటున్నారు.రైతుల వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ సరఫ రా చేస్తుంటే ఇటుక బట్టీల వ్యాపారం నిర్వహించే వారు ఉచిత విద్యుత్ ను తమ వ్యాపారాలకు వాడుకుంటున్నారు..పరిసర ప్రాంతంలో ని కుంటల్లో,చెరువులు అక్రమంగా మట్టిని తరలించి ఇటుక తయారికి ఉపయోగిస్తున్నారు.

**మరిపెడ మున్సిపాలిటీలో ఇటుక బట్టీల జోరు ..**
మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని ఇటుక బట్టి వ్యాపారస్తులు తమ ఇష్టానుసారంగానే వ్యవహరిస్తున్న కూడా మైనింగ్,రెవెన్యూ,ఇరిగేషన్, మున్సిపాలిటీ అధికారులు మాత్రం తమకేమీ పట్టనట్లుగా వ్యవహరిస్తు న్నారు.నల్లకుంట చెరువుకు సమీపంలోని ఇటుక బట్టీలను ఏర్పాటు చేసుకున్న వ్యాపారులు రాత్రింబవలు తేడా లేకుండా ఇటుక బట్టీలకు 5 సంవత్సరాల కు సరిపోను నల్లరేగడి మట్టిని తరలిస్తున్న,అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారు.ఫోను ద్వారా సమాచారం ఇచ్చిన,వార్త కథనాల ద్వారా తెలియజేసిన,సోషల్ మీడియా ద్వారా తెలిపిన ఇటుక బట్టి దారులకు కేసులు పెట్టడం దేవుడికేరుగా కనీసం మందలించిన పాపాన పోలేదు.దానితో మాకు అడ్డు చెప్పే వారు ఎవరూ లేరంటూ రెచ్చిపోతున్నారు..5 సంవత్సరాలకు సరిపోను పోసుకున్న రేగడి మట్టిని డోజర్లతో చదును చేసుకుని అధికారుల అండతో వ్యాపారిది ఆడిందే ఆట పాడిందే పాటగా మారింది..పంట పొలాలను సైతం వదలకుండా ఇటుక వ్యాపారులు తమ వ్యాపారాన్ని మూడు పువ్వులు ఆరు కాయలు లాగా నడిపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఇటుక బట్టి దారులపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు..

**ఏండ్లకేండ్లుగా ఒకే చోట తిష్ట వేసిన ఇరిగేషన్ అధికారి..**
రాష్ట్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం నాలుగేండ్లు పూర్తి చేసుకున్న ప్రతి ఉద్యోగి బదిలీ కావాల్సిందే.. కానీమరిపెడ మండల కేంద్రంలో దానికి విరుద్ధంగా ఓ ఇరిగేషన్ శాఖ డివిజన్ 3 అధికారి 8 సంవత్సరాలుగా ఒకే చోట విధులు నిర్వహిస్తుండడంతో ఇక్కడ జరిగే ఆక్రమాల గురించి సమాచారం తెలియజేసిన పట్టించుకోవడంలేదనే అపోహ ప్రజలలో స్పష్టంగా కనబడుతుంది.

**శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**
SHRIRAM Finance
రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్‌ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032. అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: 6వ అంతస్తు (లెవల్-2), బిల్డింగ్ నెం. Q2, అరమ్ Q పార్క్, జెన్ 4/1, టిటిసి, థానె, బేలాపూర్ రోడ్, ఘన్‌సోలి, నవీ ముంబయి-400710.

**లాంఛనప్రాయ స్వాధీనతా నోటీసు**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (సదరు చట్టము) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (సదరు రూల్స్)లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ వారితో విలీనమై, తదుపరిగా శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ లిమిటెడ్ పేరు ఇన్‌కార్పొరేషన్ సర్టిఫికెట్ తేది: 13.11.2022 ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడినది), భారత కంపెనీల చట్టము 1956 ప్రకారం ఒక కంపెనీగా రిజిస్టర్డ్ చేయబడి, నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కార్యకలాపాలు నిర్వహిస్తున్న సదరు సంస్థ యొక్క నమోదిత కార్యాలయము: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032 మరియు పరిపాలన కార్యాలయం: 6వ అంతస్తు (లెవెల్ 2), బిల్డింగ్ నెం. క్యూ2, అరమ్ క్యూ పార్క్, జెన్ 4/1, టిటిసి, థానె-బేలాపూర్ రోడ్, ఘన్‌సోలి, నవీ, ముంబయి-400710 వారు దిగువ సంతకము చేసిన అధీకృత అధికారి జారీ చేసిన డిమాండ్ నోటీసులలోని దిగువ పట్టికలో తెలిపిన రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా రుణగ్రహీతలను కోరియున్నారు. కానీ సదరు రుణగ్రహీతలు రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదువబడు సదరు చట్టములోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ దిగువ సంతకముదారు దిగువ వివరించబడిన ఆస్తిని **06.05.2025న లాంఛనముగా స్వాధీనము** చేసుకోవడమైనదని రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

| రుణగ్రహీత పేరు మరియు చిరునామా | డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం |
|---|---|
| 1) **ఫర్హాన్ అబ్దుల్ రషీద్, తండ్రి: అబ్దుల్ జలీల్,** వయస్సు: 40 సంవత్సరాలు, వృత్తి: స్వయం ఉద్యోగి, నివాసం: ఇం.నెం. 6-3-117/ఎ/13/1, బి ఎస్ మక్తా, అమీర్‌పేట్, కుందన్‌బాగ్, బేగంపేట్, సికింద్రాబాద్, 500016, బి/ఓ: "మెస్సర్స్ అమ్మర్ కన్‌స్ట్రక్షన్ & డెవలపర్స్" యొక్క యజమాని, నెం. 6-3-1177/ఎ/13/1, కుందన్ బాగ్, బేగంపేట్, సికింద్రాబాద్, 9885958067. 2) **నఫీస్ ఉన్నిసా, తల్లి: ఎండి హసన్ అలీ, భర్త: ఫర్హాన్ అబ్దుల్ రషీద్,** వయస్సు: 32 సంవత్సరాలు, వృత్తి: స్వయం ఉద్యోగి, నివాసం: చిరునామా-1: ఇం.నెం. 6-3-117/ఎ/13/1, బి ఎస్ మక్తా, అమీర్‌పేట్, బేగంపేట్, హైదరాబాద్-500016, చిరునామా-2: నెం. 8-2-618/6/1, రోడ్ నెం. 11, బంజారాహిల్స్, హైదరాబాద్-500034, 9618787700. 3) **అబ్దుల్ రహీం ఖాన్, తండ్రి: ఖదీర్ ఖాన్ @అలియాస్ అబుదుల్ ఖదీర్‌ఖాన్,** వయస్సు: 46 సంవత్సరాలు, వృత్తి: స్వయం ఉద్యోగి, నివాసం: ఇం.నెం. 17-2-780/5, మాదన్నపేట్, సైదాబాద్ (పిఓ), హైదరాబాద్-500059, 9394025786. ....రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీత/హామీదారు/చట్టబద్ధవారసులు | రూ. 33,26,391/- (రూపాయలు ముప్పై మూడు లక్షల ఇరవై ఆరు వేల మూడు వందల తొంభై ఒక్కటి మాత్రమే) |

**HMYTNTF2308290003 - స్థిరాస్తి యొక్క వివరణ:** ఆస్తి యజమాని పేరు **శ్రీ ఫర్హాన్ అబ్దుల్ రషీద్,** తనఖాపెట్టబడిన దస్తావేజు **తేది: 29.08.2023,** తనఖాపెట్టిన రిజిస్టర్డ్ డాక్యుమెంట్ నెం. **2659/2023, ఎస్.ఆర్. నగర్** సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయములో రిజిస్టర్ చేయబడింది. హైదరాబాద్, ఖైరతాబాద్, మక్తా భోలె సాహెబ్ వద్ద 150 చ॥గ॥లు దానికి సమానమైన 125.53 చ॥మీ॥ల విస్తీర్ణములోని జిహెచ్‌ఎంసి నెం. 6-3-1177/ఎ/13/1 గల గృహము యొక్క పోర్షన్ యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు వైపు:** పొరుగువారి గృహము ఆస్తి, **పడమర వైపు:** రోడ్డు, **ఉత్తరం:** పొరుగువారి ఇం.నెం. 6-3-1177/ఎ/12, **దక్షిణం:** పొరుగువారి గృహము, ప్రస్తుతం: (ప్రభుత్వ పాఠశాల).

ఈ నోటీసు ద్వారా సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరించడమేమనగా ఎస్ఎఫ్ఎల్ వారి అధీకృత అధికారి పైన తెలిపిన స్థిరాస్తిని చట్టపరముగా లాంఛనముగా స్వాధీనం చేసుకున్నారు మరియు ఈ నోటీసు స్వీకరణ తరువాత ఎస్ఎఫ్ఎల్ వారి వ్రాతపూర్వక ముందస్తు అనుమతి లేకుండా ఈ నోటీసులో రెఫర్ చేయబడిన పైన తెలిపిన సెక్యూర్డ్ ఆస్తులను అమ్మకము ద్వారా బదిలీ చేయుట, లీజు ఇచ్చుట మరియు ఇతరత్రా లావాదేవీలు నిర్వహించుట/అన్యాక్రాంతం చేయుట నుండి రుణగ్రహీతలు లేదా ఎవరైన వ్యక్తులు నిషేధించబడినారు.

ప్రదేశం: హైదరాబాద్ సం/- అధీకృత అధికారి
తేది: 06.05.2025 శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

# బండారి రాజిరెడ్డి పార్థివ దేహానికి నివాళులర్పించిన మాజీ మేయర్ దంపతులు



**హైదరాబాద్, మే8 (నినాదం న్యూస్) :** ఉప్పల్ నియోజకవర్గ తొలి శాసనసభ్యులుగా, టీటీడీ బోర్డు సభ్యులుగా, కాప్రా మున్సిపల్ చైర్మన్‌గా అనేక సేవలందించిన ప్రియతమ నాయకులు బండారి రాజిరెడ్డి ఈరోజు అనారోగ్యంతో మృతి చెందారు. ఈ సందర్భంగా, హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, టీటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు శ్రీ మోతే శోభన్ రెడ్డి రాజిరెడ్డి పార్థివ దేహానికి శ్రద్ధాంజలి అర్పించారు. ఈ సందర్భంగా డిప్యూటీ మేయర్ మాట్లాడుతూ, రాజిరెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ని ప్రార్థిస్తున్నాను. ఆయన సేవలను మర్చిపోలేము అని అన్నారు.



# పలు శుభకార్యాలకు హాజరై ఆశీస్సులు అందజేసిన కార్పొరేటర్ రావుల శేషగిరి



**కుత్బుల్లాపూర్, మే 8 (నినాదం న్యూస్) :** నూతన గృహప్రవేశ వేడుక లకు హాజరైన కార్పోరేటర్ రావుల శేషగిరి దంపతులు. కుత్బుల్లా పూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ దేవేందర్ నగర్ వాస్తవ్యులు విశ్వకర్మ సోదరుడు కాళీ నూతన గృహప్రవేశ కార్యక్రమం, శ్రీ సత్యనారాయణ స్వామి పూజలో బిజెపి నాయకులు కార్పొరేటర్ రావుల శేషగిరి దంపతులు హాజరై సూత్రం స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి కాళీ దంపతులకు శుభాకాంక్షలు, ఆశీస్సులు అందజే శారు. ఈ కార్యక్రమంలో మురళీకృష్ణ జోగారావు, సూర్య, ఈశ్వర్, శ్రావణ్, యోగి రామారావు, రాంబాబు తదితరులు పాల్గొన్నారు. వివాహ శుభకార్యాలలో పాల్గొన్న కార్పోరేటర్ దంపతులు. కుత్బుల్లా పూర్ నియోజక వర్గంలో పలు వివాహ శుభకార్యాలలో బిజెపి నాయ కులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి దంపతులు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించి శుభాశీస్సులు అందజేశారు. శ్రీ సాయి ధర్మశాస్త్ర దేవాలయం పునః ప్రతిష్ట వేడుకల్లో పాల్గొన్న కార్పో రేటర్ దంపతులు.కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ మెట్టుకానీ గూడ అయ్యప్ప కాలనీ పరిధిలో శ్రీ సాయి ధర్మశా స్త్ర దేవాలయము పునర్వ ప్రతిష్ట మహోత్సవంలో బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి దంపతులు పాల్గొని

# సన్న బియ్యం పంపిణీపై ప్రభుత్వం ఫుల్ ఫోకస్

- అక్రమంగా అమ్మిన, కొన్న చర్యలు తీసుకునేందుకు సిద్ధం
- లబ్ధిదారులు అమ్మిన రేషన్ కార్డులు రద్దు చేసేందుకు చర్యలు



**కోదాడ (నినాదం):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న సన్న బియ్యం పథకానికి దళారులు తూట్లు పొడుస్తున్నారు. మొన్నటి దాకా పల్లెలు పట్టణాల్లో దొడ్డు బియ్యం కొంటామంటూ తిరిగిన వారు.. ఇప్పుడు సన్న బియ్యం కొంటామంటూ చక్కర్లు కొడుతున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని పల్లెలు, పట్టణాల్లో ద్విచక్రవాహనాలు, ఆటోల్లో తిరుగుతూ ప్రచారం చేస్తున్నారు. ఇదేతీరులో రాష్ట్ర వ్యాప్తంగా దళారుల దందా సాగుతున్నట్లు తెలిసింది. రేషన్‌కార్డు లబ్ధిదారులకు ప్రభుత్వం సన్నబియ్యం పంపిణీ చేస్తున్న విషయం తెలిసిందే. ఇప్పటికే దాదాపు 90 శాతానికి పైగానే లబ్ధిదారులు రేషన్ షాపుల ద్వారా సన్నబియ్యం తీసుకున్నారు. మరో రెండు రోజుల్లో వంద శాతం సన్న బియ్యం పంపిణీని పూర్తి చేస్తామని అధికారులు స్పష్టం చేస్తున్నారు. సన్న బియ్యం పంపిణీపై ప్రజల్లోనూ హర్షం వ్యక్తమవుతోంది. అయితే, గతంలో దొడ్డుబియ్యాన్ని కొనుగోలు చేసి అక్రమ రవాణాకు పాల్పడిన ముఠాలు.. ఇప్పుడు సన్న బియ్యం కొనుగోలు చేస్తామంటూ తిరుగుతుండడం చర్చనీయాంశంగా మారింది. గతంలో సన్న బియ్యం తినే వారిని లక్ష్యంగా చేసుకుని.. దొడ్డుబియ్యాన్ని కిలోకు రూ.10-15 దాకా చెల్లించి కొనుగోలు చేసేవారు.ఇప్పుడేమో దొడ్డు బియ్యం తినే వాళ్ల వద్ద రూ.20-25 దాకా ధర నిర్ణయించి సన్న బియ్యం కొనుగోలు చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఈ రెండు వర్గాల వారే లక్ష్యంగా దళారులు గ్రామాలు, పట్టణాల్లో తిరుగుతున్నారు. లబ్ధిదారుల నుంచి కిలోకు రూ.25చొప్పున కొనుగోలు చేస్తున్న బియ్యాన్ని మార్కెట్‌లో రూ.40చొప్పున విక్రయించడానికి సిద్ధమవుతున్నారు. అక్రమ రవాణా పై ప్రభుత్వం కూడా పూర్తిస్థాయిలో ఫోకస్ పెట్టింది సివిల్ సప్లై అధికారులతో ఎప్పటికప్పుడు పరివేక్షిస్తూ అక్రమ రవాణా చేసిన వారిపై కఠిన చర్యలకు పూనుకుంటుంది...

**అమ్మితే రేషన్ కార్డులు సైతం రద్దు..**
ఇటీవల తాండూరు మండంలోని అచలాపూర్ గ్రామంలో అధికారులు 11 రేషన్ కార్డులు రద్దుచేశారు. ప్రభుత్వం తీసుకుంటున్న కఠిన నిర్ణయాలతో బియ్యం అక్రమ రవాణాకు చాలావరకు అడ్డుకట్ట పడదుకు అవకాశం ఉంది. అక్రమంగా రేషన్ బియ్యం అమ్ముతున్న డీలర్లపై కూడా ప్రభుత్వం కూడా కొరడా జులుపిస్తుంది. అక్రమంగా అమ్ముతున్న సూర్యాపేట జిల్లా అనంతగిరి మండలం గోండ్రియాలలో రేషన్ డీలర్ను సివిల్ సప్లయ్ అధికారులు సస్పెండ్ చేశారు. అలాగే డీలర్తో పాటు మరో ఇద్దరిపై కేసు నమోదు చేశారు. అధికారులు తెలిపిన వివరాలు.. అనంతగిరి మండలం గోండ్రియాలలో రేషన్ షాపు-13 నుంచి రేషన్ బియ్యాన్ని అక్రమంగా విక్ర యిస్తున్నట్లు వచ్చిన సమాచారం మేరకు అనంత గిరి ఆర్ఐ వెంకటనగేష్ బుధవారం గోండ్రియాల శివారులో తనిఖీలు చేపట్టారు. తనిఖీలో ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం బుద్ధారాం తండాకు చెందిన బాణోతు సైదులు 50 కేజీల సన్నబియ్యా న్ని తీసుకెళ్తుతూ పట్టుబడ్డాడు. ఈ మేరకు ఆ వ్యక్తిని విచారణ చేయగా గోండ్రియాలలోని 13వ నెంబర్ షాప్ డీలర్ లీలాకుమారి, ఆమె భర్త యడ్లపల్లి నర సింహారావు దగ్గర 50 కేజీల రేషన్ బియ్యాన్ని రూ.1,350కు కొనుగోలు చేసినట్లు తెలిపాడు. దీం తో ఆర్ఐ వెంకటనగేష్ ఇచ్చిన సమాచారం మేరకు సివిల్ సప్లయ్ అధికారులు సంయుక్తంగా రేషన్ షాపు13లో తనిఖీలు చేపట్టగా ఉండాల్సిన స్టాక్ కం టే 98 కేజీల రేషన్ బియ్యం అదనంగా ఉన్నట్లు గుర్తించినట్లు తెలిపారు. రేషన్ డీలర్ లీలాకుమారి, యడ్లపల్లి నర్సింహారావు, బాణోతు సైదులుపై 6ఏ కేసులు నమోదు చేసినట్లు డీటీసీఎస్ మైలా రాం రెడ్డి తెలిపారు. అదేవిధంగా డీలర్ను సస్పెండ్ చేసి రేషన్ షాపు బాధ్యతలను మరో డీలర్కు అప్పగించారు.

**యథార్థానికి దగ్గరగా ఆలోచించి..**
దోషులు తప్పించుకున్నా పర్వాలేదు.. ఒక్క నిర్దోషికి శిక్ష పడకూడదు అని న్యాయవ్యవస్థలో ఒక సూక్తి వింటాం. రేషన్ విషయంలో కూడా అంతే.. అక్కడక్కడా అనర్హులు రేషన్ పొందినా సరే.. నిజమైన అర్హులకు మాత్రం అన్యాయం జరగొద్దు. వాస్తవమే, గడప ముందు మొదలై సముద్రాల మీదుగా తీరాన్ని దాటించే మాఫియా పడగలెత్తింది. అయినా సరే, జలుబు పట్టిందని ముక్కు తొలగించుకోలేం కదా. ఇక్కడే ముఖ్యమంత్రి యథార్థానికి దగ్గరగా ఆలోచించారు. తినడానికి రేషన్ బియ్యం ఏ మాత్రం అనువుగా లేకపోవడమే రేషన్ బియ్యం తొవ్వ తప్పడానికి ఓ కారణంగా తేల్చారు. అదే సమయంలో తమ పాలనను నమ్ముకున్న రాష్ట్ర ప్రజలు మంచి ఆహారం తీసుకోవాలని తలిచారు. అందుకు సన్న బియ్యం పంపిణీనే చక్కని పరిష్కారంగా విధాన నిర్ణయం తీసుకున్నారు. పౌరసర ఫరాల శాఖ సమర్థవంతంగా అమ ల్లోకి తెచ్చారు. ప్రజలు కూడా ప్రభుత్వం అమలు చేస్తున్న సన్నబియ్యం కాసులకు కక్కుర్తి పడి అమ్మకుండా తినేందుకు ఆసక్తి చూపాలి. ప్రజల్లో పూర్తిస్థాయిలో మార్పు వస్తేనే అక్రమ బియ్యం రవాణా అడ్డుకట్టపడుతుంది. ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుంది.

**శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**
SHRIRAM Finance
రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్‌ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032. అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: 6వ అంతస్తు (లెవల్-2), బిల్డింగ్ నెం. Q2, అరమ్ Q పార్క్, జెన్ 4/1, టిటిసి, థానె, బేలాపూర్ రోడ్, ఘన్‌సోలి, నవీ ముంబయి-400710.

**లాంఛనప్రాయ స్వాధీనతా నోటీసు**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (సదరు చట్టము) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (సదరు రూల్స్)లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ వారితో విలీనమై, తదుపరిగా శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ లిమిటెడ్ పేరు ఇన్‌కార్పొరేషన్ సర్టిఫికెట్ తేది: 13.11.2022 ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడినది), భారత కంపెనీల చట్టము 1956 ప్రకారం ఒక కంపెనీగా రిజిస్టర్డ్ చేయబడి, నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కార్యకలాపాలు నిర్వహిస్తున్న సదరు సంస్థ యొక్క నమోదిత కార్యాలయము: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032 మరియు పరిపాలన కార్యాలయం: 6వ అంతస్తు (లెవెల్ 2), బిల్డింగ్ నెం. క్యూ2, అరమ్ క్యూ పార్క్, జెన్ 4/1, టిటిసి, థానె-బేలాపూర్ రోడ్, ఘన్‌సోలి, నవీ, ముంబయి-400710 వారు దిగువ సంతకము చేసిన అధీకృత అధికారి జారీ చేసిన డిమాండ్ నోటీసులలోని దిగువ పట్టికలో తెలిపిన రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా రుణగ్రహీతలను కోరియున్నారు. కానీ సదరు రుణగ్రహీతలు రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదువబడు సదరు చట్టములోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ దిగువ సంతకముదారు దిగువ వివరించబడిన ఆస్తిని **05.05.2025న లాంఛనముగా స్వాధీనము** చేసుకోవడమైనదని రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

| రుణగ్రహీత పేరు మరియు చిరునామా | డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం |
|---|---|
| 1) **మొహమ్మద్ ఖాజా మొయినుద్దీన్, తండ్రి: మొహమ్మద్ బషీరుద్దీన్,** వయస్సు: 50 సంవత్సరాలు, వృత్తి: స్వయం ఉద్యోగి, నివాసం: ఇం.నెం. 18-11-154, బర్కాస్, చాంద్రాయన్‌గుట్ట, బండ్లగూడ, హైదరాబాద్-500005, బి/ఓ: "హైదరాబాద్ ఫూట్ వేర్" యొక్క యజమాని, నెం. 5-92, ఎర్రకుంట, కొత్తపేట్ గ్రామం, మేడిబౌలి, బాలాపూర్, రంగారెడ్డి-500005, 8008001500. 2) **అయేషా సిద్దిఖి @అలియాస్ అయేషా సిద్దిక, భర్త: మొహ్మద్ ఖాజా మొయినుద్దీన్,** వయస్సు: 37 సంవత్సరాలు, వృత్తి: గృహిణి, నివాసం: చిరునామా-1: ఇం.నెం. 18-11-154, బర్కాస్, చాంద్రాయన్ గుట్ట, బండ్లగూడ, హైదరాబాద్ -500005, చిరునామా-2: నెం. 19-2-21/23/27, బహదత్ నగర్, అస్నా హోటల్ దగ్గర, బహదత్ నగర్, చార్మినార్, హైదరాబాద్-500053, 7867861700. 3) **రౌఫుఫ్ అన్సారీ @ అలియాస్ అన్సారీ రౌఫుఫ్ మొయినుద్దీన్, తండ్రి: మొయినుద్దీన్ అన్సారీ,** వయస్సు: 42 సంవత్సరాలు, వృత్తి: స్వయం ఉద్యోగి, నివాసం: ఇంటి నెం. 19-2-120/5/ఎ, గ్రౌండ్ ఫ్లోర్, తాడ్‌బండ్, నవాబ్ సాహెబ్ కుంట, బహదూర్‌పుర, హైదరాబాద్-500064, బి/ఓ: "కింగ్స్ ట్రేడర్" యొక్క యజమాని, 9866982601, 9396568387. ....రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీత/హామీదారు/చట్టబద్ధవారసులు | రూ. 32,83,686/- (రూపాయలు ముప్పై రెండు లక్షల ఎనభై మూడు వేల ఆరు వందల ఎనభై ఆరు మాత్రమే) |

**ATTAPTF2308260002 - స్థిరాస్తి యొక్క వివరణ:** ఆస్తి యజమాని పేరు **శ్రీమతి అయేషా సిద్దిక,** తనఖాపెట్టబడిన దస్తావేజు **తేది: 26.08.2023,** తనఖాపెట్టిన రిజిస్టర్డ్ డాక్యుమెంట్ నెం. **6087/2023, అజంపుర** సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయములో రిజిస్టర్ చేయబడింది. తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్, బర్కాస్ వద్ద 224.00 చ॥గ॥లు దానికి సమానమైన 188.00 చ॥మీ॥ల విస్తీర్ణములోని జిహెచ్‌ఎంసి నెం. 18-11-154 (పిటిఐఎన్ నెం. 1041839110) కలిగిన గృహము యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు వైపు:** పొరుగువారి గృహము, **పడమర వైపు:** లేన్, **ఉత్తరం:** పొరుగువారి ఇం.నెం. 18-11-155, **దక్షిణం:** పొరుగువారి పోర్షన్ యొక్క ఇం.నెం. 18-11-154.

ఈ నోటీసు ద్వారా సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరించడమేమనగా ఎస్ఎఫ్ఎల్ వారి అధీకృత అధికారి పైన తెలిపిన స్థిరాస్తిని చట్టపరముగా లాంఛనముగా స్వాధీనం చేసుకున్నారు మరియు ఈ నోటీసు స్వీకరణ తరువాత ఎస్ఎఫ్ఎల్ వారి వ్రాతపూర్వక ముందస్తు అనుమతి లేకుండా ఈ నోటీసులో రెఫర్ చేయబడిన పైన తెలిపిన సెక్యూర్డ్ ఆస్తులను అమ్మకము ద్వారా బదిలీ చేయుట, లీజు ఇచ్చుట మరియు ఇతరత్రా లావాదేవీలు నిర్వహించుట/అన్యాక్రాంతం చేయుట నుండి రుణగ్రహీతలు లేదా ఎవరైన వ్యక్తులు నిషేధించబడినారు.

ప్రదేశం: హైదరాబాద్ సం/- అధీకృత అధికారి
తేది: 06.05.2025 శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

# ఘనంగా మంత్రి పొన్నం జన్మదిన వేడుకలు

- కరీంనగర్ జిల్లా రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబెర్ పడాల రాహుల్

**కరీంనగర్, మే 8(నినాదం న్యూస్) :** రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమశాఖ మంత్రి ఉద్యమ నేత పొన్నం ప్రభాకర్ జన్మ దిన వేడుకలు ఘనంగా జరిగాయి యువజన కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు ముత్యం శంకర్ , యువజన కరీంనగర్ అసెంబ్లీ అధ్యక్షులు పంజాల కృప సాగర్ ఆధ్వర్యంలో కరీంనగర్ లోని స్థానిక తెలంగాణ చౌక్ లో మంత్రి జన్మ దినం సందర్భంగా కేక్ కట్ చేసి ఘనంగా వేడుకలు జరుపుకున్న యువజన కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా నాయకులు,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కరీంనగర్ జిల్లా రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబెర్ పడాల రాహుల్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా పడాల రాహుల్ మాట్లాడుతూ,తెలంగాణ రాష్ట్ర చరిత్రలో పొన్నం పేరు చివరి వరకు ఉంటుందని అని తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఆయన చేసిన పోరాటం మరువలేనిది అని కొనియాడారు. ప్రజా ప్రభుత్వం ఏర్పాటు అయ్యాక ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహాలక్ష్మి పథకం మహిళలకు ఉచిత ఫ్రీ బస్ సౌకర్యం కల్పించడంలో పొన్నం అన్న పాత్ర కీలకం అని గుర్తు చేశారు అంతే కాకుంటా నేడు దేశ వ్యాప్తంగా చర్చనీయాంశం అయిన కుల గణన, ఎన్నికలో భాగంగా రాహుల్ గాంధీ ఇచిన హామీ అనుగుణంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో మంత్రి పొన్నం ప్రభాకర్ కీలక పాత్ర పోషించి ప్రతి పక్ష పార్టీ లను మెపించి అసెంబ్లి లో బిల్లు ప్రవేశపెట్టి, పాస్ చేయించిన సంగతి తెలంగాణ ప్రజలు మర్చిపోలేరని అన్నారు, తెలంగాణలో కుల గణన ప్రక్రియ పూర్తి చేసి దేశానికే తెలంగాణ రాష్ట్రాని



ఆదర్శంగా నిలిచేలా బడుగు బలహీనవర్గాల బిడ్డ పొన్నం ప్రభాకర్ కృషి చేశారని ఈ సందర్భంగా గుర్తు చేశారు, పార్లమెంటు సభ్యులు గా కరీంనగర్ పార్లమెంట్ లో అనేక అభివృధి కార్యక్రమలు చేశారని గుర్తు చేశారు, కరీంనగర్ జిల్లా నుండి రాష్ట్ర కేబినెట్ లో క్రియ శిల పాత్ర పోషిస్తూ, రాష్ట్రాని అభివృధి వైపు నడిపిస్తున్నారు, రానున్న రోజుల్లో గొప్ప పదువులను అధిరోహించాలి అని కోరుకుంటు న్నాము అని అన్నారు, ఇలాంటి జన్మ దినోత్సవలు మరెన్నో జరుపుకో వాలని ఆయన ఆకాంక్షించారు పొన్నం సత్యం , వైధుల అంజన్ కుమార్ , రాచకొండ చక్రధర్ రావు , పొన్నం శ్రీని వాస్, పంజాల స్వామి , యాగండ్ల అనిల్, ఆకుల ఉదయ్, జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు భూక్యా గజన్ నాయక్ , మనకొం దూరు యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అట్లా అనిల్ , సిటీ అధ్యక్షులు ఉప్పరీ విశాల్ , కొత్తపల్లి మండల అధ్యక్షులు కొక్కు సందీప్ ,జిల్లా ప్రధాన కార్యదర్శి పూర్ణ చందర్ , కరీంనగర్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు జెర్రిపోతుల వాసు తదితరులు పాల్గొన్నారు.

**HINDUJA HOUSING FINANCE LIMITED**
HINDUJA HOUSING FINANCE
నమోదిత కార్యాలయం : 27-ఎ, డెవలప్డ్ ఇండస్ట్రీయల్ ఏస్టేట్, గిండి, చెన్నై-600032, తమిళనాడు ఇ-మెయిల్ : auction@hindujahousingfinance.com

**సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు** మీరు అనగా క్రింద తెలిపిన రుణగ్రహీతలు/ సహ-రుణగ్రహీతలు మరియు హామీదారులు మీ స్థిరాస్తి/లను తనఖా పెట్టుట ద్వారా ఆస్తి సదుపాయములపై గృహరుణాలు/ రుణం HHFL నుండి పొందియున్నారు. అనంతరం బకాయి తిరిగి చెల్లించుటలో మీరు విఫలమైనందున మీ రుణము/లను నిరర్థక ఆస్తులుగా వర్గీకరించినారు. కావున రావలసిన బకాయిలు వసూలు చేసుకొనుటకు ఆఖరిగా తెలిసిన చిరునామాలకు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు పంపగా, అవి బట్వాడా కాకుండా మాకు తిరిగి వచ్చినవి. కావున సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3(1)తో చదవబడు చట్టములోని సెక్షన్ 13(2) క్రింద ప్రత్యామ్నాయ సేవలుగా నోటీసులోని విషయములను ప్రచురించడమైనది. రుణగ్రహీతలు, సహ-రుణగ్రహీతలు, హామీదారులు, సెక్యూరిటీలు, రావలసిన బకాయిలు, సెక్షన్ 13(2) క్రింద పంపిన డిమాండ్ నోటీసు మరియు క్లెయిమ్ చేసిన మొత్తం వివరములు క్రింది విధంగా ఉన్నవి

| రుణగ్రహీత(లు)/ సహ-రుణగ్రహీత(లు)/ హామీదారు (లు) | డిమాండ్ నోటీసు తేది & మొత్తం |
|---|---|
| AP/KUR/KURL/A000000784 AND AP/KUR/NDKT/A000000080. 1) **శ్రీ ముత్త ఆశన్న నాయుడు తండ్రి ఎం. లక్ష్మన్న, 2) శ్రీమతి ముత్త జ్యోతిరాణి,** నివాసం : ఇం.నెం.3-67, అయ్యావారిపల్లి (గ్రా), వనపర్తి జిల్లా, తెలంగాణ- 509104. | 16.04.2025 & 11.11.2025 నాటికి రూ.13,64,913/- ఎన్‌పిఎ తేది : 05.11.2025<br>రుణ మొత్తం రూ.8,50,000/- & రూ.5,10,000/- |

**సెక్యూర్డ్ ఆస్తుల వివరణ :** ఆర్వో మహబూబ్‌నగర్, ఎస్.ఆర్.వో వనపర్తి, తెలంగాణ, వనపర్తి జిల్లా, పెబ్బేరు మండలం, అయ్యావారు పల్లి గ్రామంలో గల 260 చ.గ.ల విస్తీర్ణం 562.50 చ.అ.ల ఇం.నెం.3-67 (అసెస్‌మెంట్ నెం.272) యావత్తు. సరిహద్దులు : తూర్పు : రామన్ గౌడ్ ఇల్లు, పడమర : బీచుపల్లి ఇల్లు, ఉత్తరం : చింతలమ్మ ఇల్లు, దక్షిణం : 14' వెడల్పు రోడ్ మరియు ఉషన్న ఇల్లు.

**గమనిక : ఈ నోటీసు ద్వారా ఎల్ఏఎన్ నెం.లో జారీ చేసిన గత నోటీసులన్నీ మళ్ళీ తెలియజేయబడుతున్నాయి.**

కావున పైన తెలిపిన రుణగ్రహీత/లు సెక్షన్ 13(2) క్రింద నోటీసు జారీ చేసిన తేది నుండి 60 రోజులలోగా బకాయి మొత్తాన్ని చెల్లించాల్సిందిగా కోరడమైనది. లేనిచో సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 నిబంధనల ప్రకారం పైన తెలిపిన తేదిన సెక్షన్ 13(2) క్రింద నోటీసు జారీ తేది నుండి 60 రోజులు ముగిసిన తరువాత తదుపరి చర్యలు తీసుకోనబడును.

ప్రదేశం : తెలంగాణ, తేది : 09.05.2025, సం/- అధీకృత అధికారి- హిందుజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ తరఫున



## పివోకే స్వాధీనంతో పాక్‌కు బుద్ధి చెప్పాలి !

సంపాదకీయం

ఒక్క ఆపరేషన్ సిందూర్‌తో పాక్ దుష్టబుద్దిని అణచివేయలేం. ఉగ్రవాదులకు శిక్షణ ఇస్తున్న తీరును దారికి తేలేము. దాని వక్రబుద్దిని మార్చలేము. భారత్‌తో పెట్టుకుంటే ఇక జీవితం లేదన్న రీతిలో తగిన బుద్ది చెప్పాలి. పాక్ ఆక్రమిత కాశ్మీర్‌ను సంపూర్ణంగా శాశ్వతంగా సాధించాలి. ఉగ్రవాద శిబిరాలను పూర్తిగా ధ్వంసం చేయాలి. జీవితంలో మళ్లీ కోలుకోలేని విధంగా బుద్ది చెప్పాలి. ఇది అంత సులవయిన పని కాకున్నా ఇందుకు మనం కొంత త్యాగం చేయక తప్పదు. పివోకెపుశాశ్వతంగా స్వాధీనం చేసుకుంటే తప్ప పాక్‌ను కట్టడి చేయలేమని మోడీ గుర్తించాలి. మల్లిఖార్జున ఖర్గే లాంటి వారు నోరు మూసుకుంటే మంచిది. పహల్గామ్ దాడి తరవాత ఆయన చేసిన వ్యాఖ్యలు క్షంతవ్యం కాదు.ఇకపోతే పాక్ను దారికి తేవాలంటే శాశ్వతంగా దాని మెడలు వంచాల్సిన అవసరం ఉంది. అది ఎప్పుడో జరగాల్సి ఉన్నా..నెహ్రూ, ఇందిరల నిర్వాకం వల్ల భారత్ ఎంతో మూల్యం చెల్లించుకుంది. నెహ్రూను ప్రధానిని చేయడం లక్ష్యంగా గాంధీ అనుసరించిన విధానం కారణంగా జిన్నా పాక్ ఏర్పాటును బలంగా తీసుకుని వెళ్లారు. ఆంగ్ల పాలకులుకూడా ఇదే అదనుగా దేశాన్ని అడ్డంగా విభజించి గీతలు గీసారు. దీనిని ఆనాటి నాయకులు ఏ రకంగానూ వ్యతిరేకించలేదు. దేశ విభజన ఓ చీకటి అధ్యాయంగా మిగిలిపోయింది. విభజన సందర్భంగా వేల్లలో ముస్లింలు పాక్ వైపు వెళితే..లక్షల్లో హిందువుల శవాలు భారత్‌కు తరలించారు. ఆనాటి ఊచకోత గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే. ఇలా ఊచకోతలు, బలవంతపు మతమార్పిళ్లతో ఇస్లామిక్ రాజ్యంగా అవతరించిన పాక్ ఆదినుంచీ భారత్ వ్యతిరకతను నరనరాన జీర్ణించుకుంది. కాశ్మీర్‌లో కొంత భాగాన్ని ఆక్రమించింది. దానిని పరిష్కరించలేక పోయిన నెహ్రూ 370 ఆర్టికల్‌తో కొత్త సమస్యలు తెచ్చి పెట్టారు. ఈ సమస్యను పరిష్కరించడానికి వచ్చిన ప్రతి అవకాశాన్ని నాటి కాంగ్రెస్ పాలకులు జారవిడుచుకున్నారు. ఇప్పుడు పాక్ ఆక్రమిత కాశ్మీర్‌ను తిరిగి స్వాధీన పర్చుకుంటే తప్ప పాక్ కోరలు పీకలేం. ప్రస్తుత పరిస్థితుల్లో యుద్ధమంటూ జరిగితే ..అది పివోకెను ఆక్రమించుకునేదిగా మాత్రమే ఉండాలి. కశ్మీర్‌తో భారత్‌కు పురాతన కాలం నుంచీ ఉన్న అవినాభావ సంబంధం గురించి తెలిసినా పాకిస్తాన్ పాలకులు తమ మనుగడకోసం, రాజకీయాలకోసం మతాన్ని, కశ్మీర్‌ను ఉపయోగించుకుంటూనే ఉన్నారు. అంతర్జాతీయంగా యాగీ చేస్తున్నారు. పివోకెలో ఉగ్రశిబిరాలను ఏర్పాటు చేసి దాడులకు ఉసిగొల్పుతున్నారు. చివరకు ఆపరేషన్ సిందూర్‌లో మరణించిన ఉగ్రవాదకలు పాక్ సైనికులు సలాం కొట్టారు. భారతదేశాన్ని శత్రువుగా, ముస్లింల వ్యతిరేకిగా చిత్రిస్తూ పబ్బం గడుపు కోవడమే పనిగా పెట్టుకుని ఉగ్రవాదాన్ని ఎగదోస్తున్న పాక్‌కు గర్వభంగా చేయాలి. దాని ఉనికిని సవాల్ చేయాలి. కుంటూనే ఉన్నారు. భారత్ నుంచి విడిపోయి పాక్‌గా ఏర్పడ్డ పాక్... భారతదేశం తమకు శత్రువని పదేపదే రుజువు చేసుకుంటోంది. పాక్ సైనికాధికారులు ఎప్పుడూ భారత వ్యతిరేకతను నూరిపోస్తున్నారు. తాజాగా ఇటీవల పాక్ ఆర్మీ చీఫ్ మునీర్ చేసిన వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనం. భారత వ్యతిరేకతే జాతీయ వాదంగా ప్రజల్ని ప్రభావితం చేసేందుకు పాక్ ప్రభుత్వాలు, సైన్యం, ఇంటలిజెన్స్ సంస్థలూ నిరంతరం ప్రయత్నిస్తూనే ఉన్నాయి. ప్రమాదకర ఉగ్రవాద శక్తుల్ని పోషిస్తున్నాయి. కాశ్మీర్‌పై అక్కసు వెళ్లగక్కు తున్నాయి. ఐక్యరాజ్యసమితిలో పదేపదే ప్రస్తావించి భంగపడ్డా పాక్‌కు బుద్ధ ఇరావడం లేదు. 1971లో జరిగిన యుద్ధంతో బంగ్లాదేశ్ ఆవిర్భావం జరిగినా...పాక్ వంకర బుద్ధిని మార్చుకోలేదు. 1999లో కార్గిల్‌లో చొరబాటుకు పాల్పడి దెబ్బతిన్నా పాకిస్తాన్ పాలకుల మనస్తత్వం మారడంలేదు. ఉగ్రవాలను పెంచి పోషించడంతో పాటు అబోటాబాద్‌లో లాడెన్‌కు ఆశ్రయమిచ్చి దాచి పెట్టాయి. అమెరికన్ దళాలు ఒసామాబిన్ లాడెన్‌ను హతమార్చిన తర్వాత కూడా పాక్ సైన్యం బుద్ధి మారడం లేదు. పొరుగుదేశాల్లో హింసాత్మక చర్యలను ప్రోత్సహించడం ద్వారా పాకిస్థాన్ తన అంతర్గత భద్రతకే ముప్పు తెచ్చుకుం టుందని తెలిసి కూడా కుక్కతోక వంకరలా బుద్ధి మార్చుకోవడం లేదు. పాక్ బడ్జెట్‌లో 30శాతానికి పైగా సైన్యానికి ఖర్చుపెడుతున్నా, విద్య, ఆరోగ్యం, సంక్షేమ రంగాల్లో నిధులు తగ్గిపోయినా, ఆర్థిక ప్రగతి కునారిల్లినా, ఆసియాలోనే అత్యంత ఎక్కువ స్థాయిలో పెరుగుతున్న జనాభాలో దాదాపు 41 శాతం పేదరికంలో మగ్గుతున్నా ఆ దేశ పాలకులు, సైన్యం తమ మనుగడకోసం మతాన్ని ఆయుధంగా వాడుకుని భారత్‌లో హింసాత్మక చర్యలకు పాల్పడడం మానకోవడం లేదు. ఈ క్రమంలోనే పహల్గామ్ ఊచకోతకు దారితీసింది.హిందువులను పేరుపెట్టి క్రూరంగా చంపిన ఘటనకు పాక్‌ను ఎంతగా ధ్వంసం చేసినా తక్కువే. అందుకే ఇప్పుడు సిందూర్‌తోనే మన దాడి ఆగకూడదు. ఇలాంటి దాడులు కొనసాగాలి. మనం కొంత నష్టపోయినా శాశ్వత పరిష్కారం దిశగా పనిచేయాలి. పాక్ ఆక్రమిత కాశ్మీర్‌ను స్వాధీనం చేసుకోవాలి. భారత్‌లో జోక్యం చేసుకోకుండా, ఉగ్రవాదులను ప్రోత్స హించ కుండా కట్టడి చేయాలి. ఆర్థికంగా పూర్తిగా దెబ్బతీసి అడుక్కుతినేలా చేయాలి. ఎందుకంటే ఒక్క పాక్ వల్లనే భారత్ ఎంతగానో నష్టపోయింది. పహల్గాం ఉగ్రదాడి ఉచ్చు తమచుట్టూ బిగుస్తోం దని, భారత్ నుంచి ప్రతీకార దాడి తప్పదని లోలోపల పాక్ బెంబేలెత్తుతున్నా పైకి మాత్రం మేక పోతు గాంభీర్యం ప్రదర్శి స్తోంది. ఈ క్రమంలో పాక్ ఆర్మీ చీఫ్ అసీం మునీర్ ప్రేలాపనలు చేస్తూనే ఉన్నాడు. పాక్ సార్వభౌమాధి కారానికి, ప్రాదేశిక సమగ్రతకు ముప్పు తలెత్తినట్లయితే పాకిస్థాన్ పూర్తి సైనిక సత్తా చాటుతుందని వ్యాఖ్యానించారు. ఇలాంటి వారికి గట్టి బుద్ధి చెప్పాలి. సిందూర్ ఆపరేషన్ అంతంకాదు..ఆరంభమని ఆర్మీ మాజీ చీఫ్ నరవాణె చేసిన వ్యాఖ్యలు నిజం కావాలి.

## బలూచీలో వరుస దాడులు

### ఐఈడి పేలుడుతో 14మంది పాక్ జవాన్ల దుర్మరణం

ఇస్లామాబాద్: బీఎల్ఏ వరుస దాడులతో పాక్ ఆర్మీ ఉక్కిరిబిక్కిరి అవుతోంది. పాక్ ఆర్మీ వాహనంపై బలూచ్ లిబరేషన్ ఆర్మీ దాడి చేసింది. ఐఈడీ బాంబులతో పాక్ ఆర్మీ వాహనాన్ని పేల్చి వేసింది. మాచ్‌కుండ్ ప్రాంతంలో బీఎల్ఏ దళాలు ఐఈడీ పేల్చాయి. ఈ దాడిలో 14 మంది పాక్ సైనికులు మృతి చెందారు. బలూచిస్థాన్‌లోని బిలాన్ పర్వత ప్రాంతంలో ఈ ఘటన జరిగింది. వేర్వేరు ప్రాంతాల్లో జరిగిన రెండు దాడుల్లో 14 మంది పాక్ ఆర్మీ జవాన్లు హతమయ్యారు. బిలాన్‌లోని మాచ్‌లోని షోర్కాండ్ ప్రాంతంలో పాకిస్థాన్ సైనిక కాన్వాయ్‌పై బీఎల్ఏ రిమోట్ క్రంటోల్ ఐఈడీ దాడి చేసింది. ఈ దాడిలో 12 మంది సైనికులు మరణించారు. మరణించిన సైనికుల్లో స్పెషల్ ఆపరేషన్స్ కమాండ్ తారిక్ ఇమ్రాన్, సుబేదర్ ఉమర్ షరూక్ ఉన్నారు. ఈ పేలుడు ధాటికి వాహనం పూర్తిగా ధ్వంసమైంది. ఇక మరోచోట బీఎల్ఏ నిర్వహించిన రెండో దాడిలో ఇద్దరు పాక్ జవాన్లు మృతి చెందారు. కచ్‌లోని కులాగ్ టిగ్రామ్ ప్రాంతంలో పాక్ సైనికులను లక్షియంగా చేసుకుని ఐఈడీ పేలుడు బాంబులు అమర్చి ఇద్దరు సైనికులను హత మార్చారు. ఈ రెండు దాడులు తామే చేశామని బీఎల్ఏ ఓ ప్రకటనను కూడా విడుదల చేసింది. అంతే కాకుండా పాక్ ఆర్మీపై బీఎల్ఏ తీవ్రస్థాయిలో విరుచుకుపడిరది. పాకిస్థాన్ ఆర్మీని కిరాయి ముఠాగా ప్రకటనలో తెలిపింది. కాగా.. రెండు రోజుల క్రితం కూడా బలూచిస్థానలో జరిగిన ఉగ్ర దాడిలో ఏడుగురు పాక్ ఆర్మీ ప్రాణాలు కోల్పోయారు. కచ్ జిల్లాలోని మాచ్ ప్రాంతంలో పాక్ ఆర్మీ వాహనాన్ని లక్ష్యంగా చేసుకుని ఉగ్రవాదులు ఐఈడీతో పేల్చేశారు. ఈ పేలుళ్లో ఏడుగురు పాక్ సైన్యం మృతి చెందారు. అయితే ఈ దాడికి పాల్పడిరది బలూచిస్థాన్ లిబరేషన్ ఆర్మీకి చెందిన ఉగ్ర వాదులుగా పాకిస్థాన్ ఆర్మీ అనుమానిస్తోంది. మరోవైపు పాకిస్థాన్‌లోని లాహోర్‌లో వరుస పేలుళ్లు జరిగాయి. లాహోర్ వాల్టన్ రోడ్‌లోని సైనిక విమానాశ్రయం వెలుపల మూడు పేలుళ్లు సంభవించాయి. పేలుళ్లను పాకిస్థాన్ అధికారులు ధృవీకరించారు. అయితే పేలుళ్ల నష్టంపై ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. ఈ పేలుళ్లతో ముందస్తు చర్యల్లో భాగంగా లాహోర్ ఎయిర్‌పోర్టును మూసివేశారు. ఒక్కసారిగా పేలుళ్లు సంభవించడతో జనం భయంతో అక్కడి నుంచి బయటకు పరుగులు తీశారు.

### భారత్-పాక్ మధ్య ఉద్రిక్తతలు :ఇరాన్ విదేశాంగ మంత్రి ఢిల్లీకి చేరిక

భారత్, పాకిస్తాన్‌ల మధ్య ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న వేళ ఓ కీలక పరిణామం చోటుచేసుకుంది. ఇరాన్ దేశ విదేశాంగ మంత్రి సయ్యద్ అబ్బాస్ అరాగ్చీ ఇండియాకు వచ్చారు. ఇండియా, ఇరాన్ స్నేహ సంబంధాలు మొదలై 75 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆయన భారత్‌కు విచ్చేశారు. దేశ రాజధాని ఢల్లీలో జరగనున్న 20వ ఇండియా, ఇరాన్ జాయింట్ కమిషన్ మీటింగ్‌లో పాల్గొననున్నారు. కేంద్ర విదేశాంగ మంత్రి జై శంకర్‌తో భేటీ– అవ్వనున్నారు. భారత విదేశీ వ్యవహారాల శాఖ.. అరాగ్చీకి సాదర స్వాగతం పలికింది. ఈ నేపథ్యంలోనే జై శంకర్ తన ట్విటర్ ఖాతాలో ఓ పోస్టు పెట్టారు. ఆ పోస్టులో ' విదేశాంగ మంత్రి సయ్యద్ అబ్బాస్ అరాగ్చీకి సాదర స్వాగతం. ఆయన ఢల్లీలో జరుగుతున్న ఇండియా, ఇరాన్ జాయింట్ కమిషన్ మీటింగ్‌లో పాల్గొనడానికి వచ్చారు. ఇండియా, ఇరాన్ స్నేహ సంబంధాలు మొదలై 75 సంవత్సరాలు అవుతోంది. ఈ సందర్భంగా రెండు దేశాల మధ్య సంబంధాలను రివ్యూ చేసుకుని, మెరుగుపరుచుకునే ప్రయత్నం చేస్తాం' అని వెల్లడిరచారు. ఇక, ఈ కార్యక్రమం ఢల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో జరగనుంది. పలు కీలక విషయాలపై రెండు దేశాల మంత్రులు చర్చించే అవకాశం ఉంది. ట్రేడ్, ఎనర్జీ, కనెక్టివిటీ–తో పాటు– రీజనల్ కోఆపరేషన్‌పై చర్చ జరగనుంది. కాగా, అరాగ్చీ ఇరాన్ విదేశాంగ మంత్రిగా 2024లో బాధ్యతలు చేపట్టారు. విదేశాంగ మంత్రిగా ఆయన బాధ్యతలు చేపట్టిన తర్వాత ఇండియా రావటం ఇదే మొదటి సారి. ఈ రోజు జాయింట్ కమిషన్ మీటింగ్ అయిపోగానే ఆయన రాష్ట్రపతి భవన్ వెళ్లనున్నారు. రాష్ట్రపతి ద్రౌపది మర్మును కలవనున్నారు.

# పాక్‌తో సరిహద్దుల వద్ద గట్టి నిఘా

### రాజస్థాన్ సరిహద్దు మూసివేత – వ్యతిరేక పోస్టులపై అప్రమత్తంగా ఉండాలని కేంద్రం హెచ్చరిక

**న్యూఢిల్లీ, (నినాదం):**
ఆపరేషన్ సిందూర్ తరవాత ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు మరింతగా పెరిగాయి. నివురు గప్పిన నిప్పులా పరిస్థితి ఉంది. పాక్ ప్రతి దాడులకు పాల్పడుతుందనే సమాచారం మేరకు భారత్ అప్రమత్తం అయ్యింది. దాడులను ధీటుగా తిప్పికొట్టేందుకు సైన్యం సన్నద్ధంగా ఉంది. ఇకపోతే పాకిస్థాన్‌తో సరిహద్దులు పంచుకొంటున్న రాష్ట్రాల్లో భద్రతా చర్యలు యుద్ధప్రాతిపదికన జరుగుతున్నాయి. రాజస్థాన్‌లో 1,037 కిలోమీటర్ల మేరకు ఉన్న పాక్ సరిహద్దును సీల్ చేశారు. ఎవరైనా సరిహద్దుల వద్ద అనుమానాస్పదంగా వ్యవహరిస్తే.. కాల్చివేసేలా ఉత్తర్వులు జారీ చేశారు. ఇక భారత వాయుసేన కూడా పూర్తి అప్రమత్తంగా ఉంది. మే 9వ తేదీ వరకు జోధ్‌పుర్, బికనేర్, కిషన్‌ఘర్ <విమానాశ్రయాలను మూసివేశారు. గగనతలంలో యుద్ధవిమానాల గస్తీ కాస్తున్నాయి. ఇక్కడ మిసైల్ డిఫెన్స్ వ్యవస్థలను యాక్టివేట్ చేశారు. ఇక పంజాబ్‌లో ప్రభుత్వం కీలక చర్యలు తీసుకొంది. సరిహద్దుల్లోని ఆరు జిల్లాల్లో పాఠశాలలను మూసివేసింది. వీటిల్లో ఫిరోజ్‌పుర్, పఠాన్‌కోట్, ఫజ్లికా, అమృత్‌సర్, గురుదాస్‌పుర్, తార్న్ తరన్ ప్రాంతాల్లో 72 గంటల పాటు– స్కూళ్లను మూసివేశారు. రాష్ట్ర పోలీస్‌శాఖ, ఇతర దళాల్లో సెలవులను రద్దు చేసి.. సిబ్బంది తక్షణమే విధులకు హాజరుకావాలని పేర్కొన్నారు. జమ్మూకశ్మీర్లో నేడు కూడా పాకిస్థాన్ దళాలు శతఘ్ని గుండ్లను కాలుస్తున్నాయి. దీంతో మన సైన్యం దీటుగా బదులిస్తోంది. పౌర నివాసాలే లక్షియంగా పాక్ సైన్యం కాల్పులు జరుపుతోంది. ఇప్పటికే వీటిల్లో ఒక జవాన్ సహా 13 మంది చనిపోయారు. మంగళ వారం రాత్రి అందరూ నిద్రపోతున్నవేళ.. క్షిపణులు, డ్రోన్లతో పాకిస్థాన్‌తో పాటు– పాక్ ఆక్రమిత కశ్మీర్‌పై 'ఆపరేషన్ సిందూర్' పేరుతో విరుచుకుపడిరది. సరిహద్దుకు ఆవల 100 కిలోమీటర్ల దూరం వరకూ వెళ్లి 9 ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేసింది. 80 మంది ఉగ్రవాదులను హతమార్చింది. పహల్గాం దాడికి ప్రతీకారం తీర్చుకుంది.



సామాజిక మాధ్యమాల్లో దేశ వ్యతిరేక ప్రచారంపై నిఘా ఉంచాలని కేంద్ర హోంశాఖ పలు రాష్ట్ర ప్రభుత్వాలకు సూచించింది. ఆపరేషన్ సిందూర్ పేరుతో పాక్ ఉగ్రస్థావరాలపై భారత సైన్యం మెరుపుదాడులు చేసిన సంగతి తెలిసిందే. ఈ ఆపరేషన్ అనంతరం కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా పలు రాష్ట్రాల సీఎంలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆ సమావేశంలో హోం మంత్రిత్వశాఖ అన్ని రాష్ట్రాలకు పలు సూచనలు చేసినట్లు అధికార వర్గాలు గురువారం తెలిపాయి. ఆపరేషన్ సిందూర్ అనంతరం పాక్ తప్పుడు ప్రచారాలను వ్యాప్తి చేస్తున్న సంగతి తెలిసిందే. భారత్ వీటిని ఎప్పటికప్పుడు తిప్పికొడుతూ వస్తోంది. ఈక్రమంలో అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు, కేంద్ర పాలిత ప్రాంతాలకు హోంశాఖ పలు సూచనలు చేసింది. ఆపరేషన్ సిందూర్ గురించి, భారత్ భద్రత గురించి తప్పుడు కథనాలు వ్యాప్తి చేసే ఖాతాలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. దేశం నుంచి లేదా విదేశాల నుంచి భారత్‌కు వ్యతిరేకంగా ప్రచారం చేస్తే ఆయా సోషల్ మీడియా ఖాతాలను వెంటనే బ్లాక్ చేయాలని పేర్కొంది. ఈసందర్భంగా సరిహద్దు ప్రాంతాల్లోని ప్రభుత్వాలకు, భద్రతా దళాలకు మధ్య కమ్యూనికేషన్ సంబంధాలు పెంచాలని పిలుపునిచ్చింది. మంగళవారం అర్ధరాత్రి వేళ.. పాకిస్థాన్‌తో పాటు– పాక్ ఆక్రమిత కశ్మీర్‌పై ఆపరేషన్ సిందూర్ పేరుతో భారత్ విరుచుకుపడిరది. అక్కడి 9 ఉగ్ర స్థావరాలను ధ్వంసం చేసింది. 80 మంది ఉగ్రవాదులను హతమార్చి పహల్గాం దాడికి భారత్ ప్రతీకారం తీర్చుకుంది.

# ఉదార జాతీయ వాది... మితవాది గోఖలే

స్వాతంత్ర్య సమరంలో తెరముందు కనిపించి, పోరాట యోధులుగా, త్యాగ ధనులుగా, ప్రజా నాయకులుగా చరిత్ర పుటలకు ఎక్కిన వారు కొందరైతే, సమర నేపథ్యంలో తెర వెనుక నిశ్శబ్దంగా కార్యకలాపాలు సాగించిన వారెందరో. లక్ష్యం ఒకటే స్వాతంత్ర్య సాధన. మార్గాలు, కార్యాచరణ మార్గాలు వేరు. స్వాతంత్ర్య సమరంలో నిరంతరం కదలాడుతూ, గాంధీజీ, నేతాజీ, తిలక్, లాలాలజపతి రాయ్, టంగుటూరి ప్రకాశం లాంటి యోధులు ముందు వరుసలో ఉంటే, నిశ్శబ్దంగా, నిర్మాణాత్మకంగా, ఆచరణాత్మకంగా ఉద్యమాలకు ఊపిరిపోసి, లక్ష్య సాధనలో తమ జీవితాల్ని జాతికి ధారపోసి, తెర వెనుక నిలిచిన వారెందరో... అలాంటి తెర వెనుక కార్యసాధకులలో అగ్రగణ్యులు గోపాలకృష్ణ గోఖలే. ఆయన ఆంగ్లంలో నిష్ణాతుడవడమే మాకుండా పాశ్చాత్య రాజకీయాలను అవగాహన చేసుకున్నారు. పాశ్చాత్య తత్వ శాస్త్రాన్నీ ఆకళింపు చేసుకున్నారు. భారతీయ, పాశ్చాత్య సంస్కృతుల మధ్య సమన్వయకర్తగా నిలిచిన గోపాలకృష్ణ గోఖలేను అటు శ్వేత జాతి పాలకులు, ఇటు దేశీయ అధిక సంఖ్యాక నేతలు విశ్వసించారు. అలాంటి భిన్న వ్యక్తిత్వ కారణంగానే గాంధీ, ముహమ్మద్ అలీజిన్నా లాంటి వారిని ఆకట్టుకొని, వారిని తమ రాజకీయ 'గురువు' గా భావించేలా చేసింది. గోపాలకృష్ణ గోఖలే (మే 9, 1866 – ఫిబ్రవరి 19, 1915) మహారాష్ట్ర లోని రత్నగిరి జిల్లాలోని కోట్లుక్‌లో 1886 మే 9న ఒక సాంప్రదాయిక బ్రాహ్మణ కుటుంబంలో జన్మించారు. విశ్వవిద్యాలయ స్థాయి విద్యను అభ్యసించిన తొలితరం భారతీయులలో ఆయన ఒకరు. జస్టిస్ రణడే శిష్యరికంలో భారతీయ అర్ధశాస్త్రాన్ని అభ్యసించి, పూనాలోని ఫెర్గూసన్ కళాశాలలో చరిత్ర, రాజకీయార్థ శాస్త్ర ఆచార్యునిగా చేరారు. తరువాత ఆ కళాశాల ప్రిన్సిపాల్ అయ్యారు. ఆ సమయంలోనే ఆయన పదవికి రాజీనామా చేసి భారత జాతీయ కాంగ్రెస్‌లో చేరారు. 1900 సంవత్సరంలో బొంబాయి లెజిస్లేటివ్ కౌన్సిల్ సభ్యునిగా ఎన్నికైన గోఖలేకి అక్కడ ఫిరోజ్‌షా మెహతా సహచర్యం లభించింది. 1902 లో వైస్రాయ్ కౌన్సిల్ సభ్యులయ్యారు. ఆ సమయంలో అస్తవ్యస్తమై ఉన్న భారత ఆర్థిక వ్యవస్థ గురించి గోఖలే ఉపన్యసించిన తీరు పలువురిని ఆకట్టుకుంది. ఆయనలోని ఆర్థిక వేత్తను ప్రపంచానికి పరిచయం చేసింది. 1905 లో బెనారస్‌లో జరిగిన కాంగ్రెస్ సమావేశాల్లో అధ్యక్షుడిగా ఎన్నికైనపుడు గోఖలే చేసిన ప్రసంగం నేటికీ అత్యుత్తమ ప్రసంగాలలో ఒకటిగా కీర్తించ బడుతోంది.1902 నుంచి 1915లో మరణించే వరకు భారత శాసన మండలి సభ్యుడిగా ఉన్నారు. గొప్ప విద్యావేత్తగాను, పార్లమెంటేరియన్ గాను ఘనమైన చరిత్ర ఉంది. 1905లో సర్వెంట్స్ ఆఫ్ ఇండియా సొసైటీని ఏర్పాటుచేశాడు. బ్రిటీష్ వారి విధానాలను తీవ్రంగా వ్యతిరేకించ కున్ననూ భారతీయులలో జాతీయతా భావాన్ని పెంపొందించ దానికి విశేష కృషిచేశారు. విదేశాలలో వున్న భారతీయుల హక్కుల సాధన పట్ల శ్రద్ధ క్రమంలో, దక్షిణాఫ్రికాలో భారతీయుల హక్కుల పరిరక్షణ కోసం ఉద్యమించిన గాంధీ పరిచయం అయ్యారు. అలా వారి పరిచయం గురుశిష్యుల బంధంగా అభివృద్ధి చెందింది. భారతదేశంలో రాజ్యాంగ సంస్కరణల ప్రక్రియకు ఊతం అందించిన మాంటెగ్ చెమ్స్‌ఫర్డ్ చట్ట రూపకల్పనలో, బెంగాల్ విభజన జరిగిన సందర్భంలో, భారత జాతీయ కాంగ్రెస్ చరిత్రలో, బ్రిటిష్ ఇండియా చరిత్రలో గోఖలే పాత్ర ఎన్నదగినది. (1905) కాశీలో జరిగిన కాంగ్రెస్ వార్షిక సభలలో విదేశీ వస్తు బహిష్కరణ వంటి కీలక నిర్ణయం తీసుకున్న సభలకు అధ్యక్షునిగా గోఖలే ఉండడం గమనార్హం. బ్రిటిష్ పాలనకు విధేయత చూపిస్తూ దేశ వ్యవహారాలను నడిపించడంలో ఆయన మితవాదిగా ముద్ర వేసుకున్న నేపథ్యం. సైద్ధాంతిక భేదాలు ఉన్నా, గోఖలే తన ప్రత్యర్థులతో స్నేహ పూర్వక సంబంధాలు కొనసాగించారు. □



బొంబాయిలో, గోఖలే... బ్రిటిష్ ప్రభుత్వ కఠినమైన భూ ఆదాయ విధానాలను వ్యతిరేకించారు. ఉచిత మరియు నిర్బంధ ప్రాథమిక విద్యను సమర్థించారు. అంటరాని తనానికి వ్యతిరేకంగా పోరాడటానికి వెనకాడలేదు. గోఖలే సర్వెంట్స్ ఆఫ్ ఇండియా సొసైటీని స్థాపించారు. గోఖలే ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పొలిటిక్స్ అండ్ ఎకనామిక్స్ (గోఖలే ఇన్‌స్టిట్యూట్ అనే పేరుతో ప్రసిద్ధి). భారత్ లో ప్రాచీన ఆర్థిక శాస్త్ర విద్యాలయం. ఇది మహారాష్ట్ర పుణె లోని జింఖానా ప్రాంతంలో సర్వెంట్స్ ఆఫ్ ఇండియా సొసైటీ వారి ఆర్థిక సహాయముతో స్థాపించ బడిన విద్యాలయం. నేటికినీ సర్వెంట్స్ ఆఫ్ ఇండియా సొసైటీ వారే ఈ విద్యాలయానికి ట్రస్టీలు. గోఖలే పిలుపు మేరకే గాంధీజీ 1915లో దక్షిణాఫ్రికాను వీడి శాశ్వతంగా భారత దేశానికి వచ్చారు. పలువురిని ప్రభావితం చేసిన గోపాల కృష్ణ గోఖలే గాంధీజీ వచ్చిన దాదాపు నెల రోజులకే ఫిబ్రవరి 19, 1915న గోఖలే తుదిశ్వాస విడిచారు.

**రామ కిష్టయ్య సంగన భట్ల... 9440595494**

# వియత్నాం విజయానికి స్ఫూర్తినిచ్చిన రాణా ప్రతాప్ సింగ్

ప్రపంచంలో అగ్రరాజ్యమైన అమెరికాతో 20 ఏళ్లు పోరాటం చేసి, ఎదురే లేదనుకుని విర్రవీగిన అమెరికా మెడలు వంచి విజయం సాధించిన దేశం వియత్నాం. అమెరికాపై సాధించిన విజయం తర్వాత వియత్నాం అధ్యక్షుడిని ఒక విలేకరి ఇలా ప్రశ్నించాడు. "మీరు అమెరికాను ఎలా ఓడించారో ఎవరికీ అంతుబట్టడం లేదు" అని. ఆ విలేకరి అడిగిన ప్రశ్నకు వియత్నాం అధ్యక్షుడు చెప్పిన సమాధానం... "శక్తివతంమైన అమెరికాను ఓడించడానికి నేను గొప్ప దేశభక్తిగల భారతీయ రాజు చరిత్రను చదివాను.... ఆయన జీవితం నుంచి ప్రేరణ పొంది యుద్ధనీతి, ప్రయోగాలతో విజయం సాధించాం" అని అన్నాడు. ఎవరా భారతీయ రాజు? అని విలేకరి అడిగితే వియత్నాం అధ్యక్షుడు లేచి నిలబడి ఆయనే రాజస్థాన్‌లోని "మేవాడ్ వీరుడు మహారాజు రాణా ప్రతాప్ సింగ్" అని గర్వంగా ప్రకటించాడు. మహారాణా ప్రతాప్ సింగ్ పేరు చెప్పేటప్పుడు అతడి కళ్లల్లో వీరత్వం తొణికిస లాడింది. "అలాంటి రాజు మా దేశంలో జన్మించి ఉంటే మేము ఈ ప్రపంచాన్నే జయించే వారమని" అన్నాడు. కాలక్రమంలో వియత్నాం అధ్యక్షుడు చనిపోయిన తర్వాత అతడి సమాధి మీద "ఇది మహారాణా ప్రతాప్ యొక్క శిష్యుడిదని" రాశారు. కొన్నేళ్లకు వియత్నాం విదేశాంగమంత్రి భారత పర్యటనకి రావడం జరిగింది. దేశంలోని గొప్పవారికి శ్రద్ధాంజలి ఘటించడానికి ఆయనకు మొదట గాంధీ సమాధి చూపించారు. ఆ తర్వాత ఎర్రకోట ఇలా చూపించేటప్పుడు... వియత్నాం మంత్రి మహారాణా ప్రతాప్ సమాధి ఎక్కడ? అని ప్రశ్నించాడు. ఆ మంత్రి ప్రశ్నకు ఆశ్చర్య పోయిన భారత అధికారి ఉదయపూర్‌లో ఉందని తెలిపాడు. ఆయన ఉదయ్‌పూర్ వెళ్లి సమాధిని దర్శించి, అక్కడ నుంచి "పిడికిడు మట్టిని" తీసుకొని తన బ్యాగ్‌లో వేసుకున్నాడు. దీన్ని గమనించిన భారత అధికారి మట్టిని బ్యాగ్‌లో ఎందుకు పెట్టు కున్నారని అడిగాడు.... ఇదే మట్టి దేశ భక్తులైన వీర పుత్రులకు జన్మనిచ్చింది... అందుకే దీన్ని తీసుకెళ్లి మాదేశం మట్టిలో కలుపుతాను. ఇలాంటి రాజు ప్రేరణతో అక్కడ కూడా దేశభక్తులు జన్మిస్తారని.... మహారాణా ఈ దేశమే కాదు ప్రపంచం గర్వించదగ్గ రాజని" అన్నాడు. రాజపుత్ర వీరుడు మహారాణా ప్రతాప్ 1540 మే 9 (జ్యేష్ఠ శుక్ల తదియ) రాజస్థాన్‌లోని కుంబల్‌లో జన్మించాడు. 1568లో మేవాడ్ పాలకుడిగా బాధ్యతలు చేపట్టిన మహారాణా 1597 వరకు పరిపాలించాడు. గొప్ప చక్రవర్తిగా చరిత్రకారులు పేర్కొన్న అక్బర్ ఆ సమయంలో ఢిల్లీ సింహాసనాన్ని పాలిస్తున్నాడు. స్వాతంత్రం, ఆత్మ గౌరవం కోసం నిరంతంరం మొఘలులతో పోరాటం చేస్తూ రాణా ప్రతాప్ ఏనాడు తల వంచలేదు. మహారాణా ప్రతాప్ ఒకసారి తలదించి, తన కాళ్లమీద పడితే సగం హిందూస్థాన్‌కు రాజును చేస్తానని అక్బర్ ప్రతిపాదిస్తే, దాన్ని తుచ్ఛమైందిగా తిరస్కరించాడు. ఒకసారి భారత్ పర్యటన కోసం అబ్రహాం లింకన్ సిద్ధమవు తుండగా తన తల్లిని తిరిగి వచ్చే టప్పుడు ఏమి తీసుకురావాలని అడిగాడు. దానికి ఆమె రాజస్థాన్‌లోని "మేవాడ్ నుంచి పిడికెడు మట్టి తీసుకురా", అక్కడి రాజు ఎంత విశ్వస పాత్రుడిగా ఉండేవాడంటే సగం దేశాన్ని ఇస్తామని ప్రలోభపెట్టినా తన మాతృ భూమినే కోరుకున్నాడు, కానీ స్వార్థం చూప లేదని చెప్పిందట. అయితే కొన్ని కారణాల రీత్యా అతని పర్యటన రద్దయ్యింది. ఈ విషయాలు "బుక్ ఆఫ్ ప్రెసిడెంట్ యుఎస్ఏ"లో పేర్కొన్నారు. మహారాణా ప్రతాప్ 7 అడుగుల ఎత్తు ఉండేవాడు. 235 కిలోల బరువున్న మహారాణా యుద్ధ సామగ్రి ఉదయపూర్ ప్యాలెస్‌లో భద్రపరచ బడింది. భాలా (ఈటె) మాత్రమే 35 కిలోల బరువు ఉంటుంది. అల్ బరౌని అనే రచయిత మహారాణా ప్రతాప్ దగ్గర ఉన్న "రాంప్రసాద్" అనే ఏనుగు గురించి తన పుస్తకంలో రాశాడు. మేవాడ్ మీద యుద్ధం చేసేటప్పుడు మహారాణా ప్రతాప్ తోపాటు అయన ఏనుగు రాంప్రసాద్‌ను కూడా బంధిగా పట్టుకుంటే సరిపోతుందని అక్బర్ తన సైన్యంతో అన్నాడు. రాంప్రసాద్ మొఘలకు చెందిన 13 ఏనుగులను హత మార్చింది. అలాగే దాన్ని బంధించడానికి 7 పెద్ద ఏనుగుల మీద 14 మంది నైపుణ్యం కలిగిన మావటిలు చక్రవ్యూహం పన్నారని అల్ బరౌని తన రచనలో పేర్కొన్నాడు. బంధించిన రాంప్రసాద్‌ను అక్బర్ ముందు నిలబెడితే దానికి "పీర్ ప్రసాద్" అని నామకరణం చేశాడు. అయితే ఆ ఏనుగు 18 రోజుల వరకు మంచి నీళ్లు కూడా ముట్టకుండా ప్రాణాలు కోల్పోయింది. తర్వాత ఈ దృశ్యాన్ని చూసిన అక్బర్ ఈ ఏనుగునే వంచలేక పోయాను... మహారాణాను ఎలా వంచగలుగుతా అని అన్నాడట. మహా రాణా ప్రతాప్ సింహ చనిపోయాక అక్బర్ కూడా కన్నీళ్లు పెట్టుకున్నట్లు చరిత్ర కారులు పేర్కొన్నారు. రాణా గుర్రం అయిన "చేతక్" మహారాణాను మోస్తూ, 26 అడుగుల కందకం మీద నుంచి దూకి అది దాటిన తరువాత చనిపోయింది. అంతకంటే ముందే దానికి ముందు కాలు విరిగి ఉన్నప్పటికి ఆ కందకాన్ని దుమికింది. అది ఎక్కడైతే చనిపోయిందో, అదే ప్రదేశంలో దాని గౌరవార్థం చేతక్ మందిరం కట్టారు. చేతక్ ఎంత బలమైనదంటే తన ఎదుట ఏనుగుమీద ఉన్న సైనికుణ్ణి అందు కోవటానికి అంత ఎత్తులో గాలిలో ఎగిరేది. అంతటి శక్తి కలిగినది కనుకే చేతక్ పేరును ద్విచక్ర వాహనానికి పెట్టడం గమనార్హం. హల్ది ఘాట్ యుద్ధం జరిగి 300 సంవత్సరాల తరువాత కూడా అక్కడి నేలలో కత్తులు లభించాయి. చివరి సారిగా 1985 లో ఒక ఆయుదం దొరికింది. "ఒంటరిగా, మరే రాజపుత్ర రాజ్యాల మద్దతూ లేకుండా మొగలు సామ్రాజ్యాన్ని ధిక్కరించిన రాణా ప్రతాప్ శౌర్యం, రాజపుత్ర శౌర్య ప్రతాపాలను, వారి ఆత్మ గౌరవాన్నీ, వారి విలువలనూ వివరించే గొప్ప గాథ. రాణా ప్రతాప్ అవలంబించిన యుద్ధ తంత్రాన్ని ఆ తరువాత మాలిక్ అంబర్, ఛత్రపతి శివాజీలు కూడా అనుసరించారని", చారిత్రికుడు సతీష్ చంద్ర పేర్కొన్నాడు.

# నిషేధానికి గురైన తొలి తెలుగు చిత్రం 'రైతుబిడ్డ'

తెలుగు సినిమా చరిత్రలో ప్రభుత్వం ఆంక్షలకు, నిషేధానికి గురైన మొట్ట మొదటి చిత్రం 'రైతుబిడ్డ'. ఆ రోజుల్లో జమీందారీ వ్యవస్థకూ, విధానాలకూ వ్యతి రేకంగా ఈ చిత్రం చేయడం ఒక రకంగా పెద్ద సాహసమే. ఈ చిత్రంలో జమీందార్ల దౌర్జన్యాలను కళ్ళకు కట్టినట్టుగా చూపించారు గూడవల్లి రామ బ్రహ్మం. ఆనాటి జమీందారీ గ్రామాలలో సన్న కారు రైతులు అనుభవిస్తున్న కడ గండ్లను, జమీందారుల అకృత్యాలను, ఈ సినిమాలో కళ్లకు కట్టినట్టుగా చిత్రీకరించాలని, ఈ విష యంలో ఎలాంటి అవాంతరాలు ఎదురైనా తట్టుకుని నిలబడాలని రామబ్రహ్మం ధృఢ నిశ్చయం చేసు కున్నారు. ఈ వాస్తవాన్ని జీర్ణించు కోలేని జమీందారులు ఆగ్రహించి, ప్రభుత్వం మీద ఒత్తిడి తెచ్చి చివరికి ఆయా జమీందార్ల ప్రోద్బలంతో నిషేధింప చేశారు. బొబ్బిలి రాజా, వెంకటగిరి రాజా సినిమా నిర్మాత మీద పరువు నష్టం దావా వేస్తామని బెదిరించారు. తెలుగు చలన చిత్రాల్లోని కథా గమనానికి కొత్త స్ఫూర్తినిచ్చిన ఈ చిత్రంను లక్ష రూపాయలకు పైగా వ్యయంతో మద్రాసులోని ఎం.పి.పి.సి. స్టూడియో ప్రాంతంలో నిర్మించి 27–8–1939న విడుదల చేశారు. 'గూడవల్లి రామబ్రహ్మం... 'దున్నే వాడిదే భూమి', 'జమీందారీ విధానాలు పోవాలి' లాంటి అంశాలను ప్రాతిపదికగా చేసుకుని 'రైతుబిడ్డ' కథ సిద్ధం చేశారు. తాపీ ధర్మారావు నాయుడు, త్రిపురనేని గోపీచంద్ తో కలిసి 'రైతుబిడ్డ'కు మాటలు రాశారు. కొన్ని పాటలను తాపీ ధర్మారావు, సముద్రాల రాఘవాచార్య రాశారు. మల్లాది విశ్వనాథ కవిరాజు హాస్య సంభాషణలు సమ కుర్చారు. అప్పటికే రైతు ఉద్యమం మీద పాటలు రాసిన కొసరాజు రాఘవయ్య చౌదరిని రైతు ప్రతినిధి రామిరెడ్డి పాత్రకు ఎంపిక చేశారు. ప్రముఖ రైతు ఉద్యమ నాయకులు, నెల్లూరు. "జమీన్ రైతు' వార పత్రిక స్థాపకులు నెల్లూరు వెంకట్రామా నాయుడు గేయాలను, తుమ్మల సీతా రామమూర్తి పద్యాలను కూడా ఈ చిత్రంలో రామబ్రహ్మం వినియోగించు కున్నారు. కథానాయకుడైన రైతు పెద్ద నర్సిరెడ్డి పాత్రకు బళ్ళారి రాఘవను ఎంపిక చేసుకున్నారు. ఆయన భార్య పాత్రకు ప్రముఖ రంగస్థల నటి కొమ్మూరి పద్మావతి దేవి ఎంపికయ్యారు. ఆంధ్రకేసరి' టంగుటూరి ప్రకాశం పంతులు సోదరుని కుమార్తె 14 ఏళ్ల టంగుటూరి సూర్య కుమారిని రైతు కుమార్తె పాత్రకు తీసుకున్నారు. 1939 ఆగస్టు 27న 'రైతు బిడ్డ' ఆంధ్ర దేశంలో 11 కేంద్రాల్లో విడుదలైంది. అంతకు ముందే ఆ చిత్ర ప్రదర్శనను ఆపు చేయించాలని కొంత మంది జమీందార్లు న్యాయస్థానం ద్వారా 'స్టే ఆర్డర్' జారీ చేయించారు. 'మాలపిల్ల' సినిమాతో తెలుగు సినిమా సంగీతాన్ని ఒక మలుపు తిప్పిన భీమవరపు నరసింహారావు 'రైతుబిడ్డ'తో మరోసారి తన సత్తా చాటుకున్నారు. అలాగే జమీందారు అనుచరుడిగా రైతులను పీడించే ఖాసా సుబ్బన్న పాత్రలో ఆయన నటించారు.

# తెలంగాణ పర్యాటకానికి పెద్దపీట

### అందాల పోటీల నేపథ్యంలో ప్రత్యేక ఏర్పాట్లు

### ఆయా ప్రాంతాలను సందర్శించేలా కార్యక్రమాలు





హైదరాబాద్ : అంతర్జాతీయ అతివల అందాల పోటీలతో తెలంగాణ టూరిజానికి మహర్దశ పట్టనుంది. ఇక్కడికి వచ్చే వారంతా తెలంగాణ లోని ప్రధాన పర్యాకట కేంద్రాలను సందర్శించనుండంతో వాటి ప్రాముఖ్యత ప్రపంచానికి తెలియనుంది. ముఖ్యంగా గ్రామీణ పర్యాటకం వెలుగులోకి రానుంది. తెలంగాణ ప్రభుత్వం కూడా ఇందుకు అనుగుణంగా భారగా ఏర్పాట్లు చేసింది. ఆహుతును పర్యాటక ప్రాంతాలకు తీసుకుని వెళ్లేలా ఏర్పట్లు చేసింది. తెలంగాణ పర్యాటకం అంటే రాజధాని హైదరాబాద్ మాత్రమే. మిస్ వరల్డ్ ఈవెంట్ ల నిర్వహణను పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ పర్యాటకంను ప్రపంచ వ్యాప్తంగా ప్రమోట్ చేసేందుకు ప్రాధాన్యత ఇస్తోంది. తెలంగాణ గ్రామీణ సాంస్కృతిక, చారిత్రక, పర్యాటక వైభవంను ప్రపంచానికి పరిచయం చేసేందుకు మిస్ వరల్డ్ ఈవెంట్‌ను అందివచ్చిన అద్భుత అవకాశంగా రాష్ట్ర ప్రభుత్వం ఉపయోగించుకునేందుకు ఇప్పటికే ప్రణాళికలు సిద్ధం చేసింది. ప్రపంచ వ్యాప్తంగా తెలంగాణ గ్రామీణ పర్యాటక ప్రదేశాలకు విశేష ప్రచారం దక్కనుంది. తెలంగాణ సాంస్కృతిక వైభవం, చారిత్రక గాథలు, ఆధునిక అభివృద్ధి, పర్యాటక ప్రాముఖ్యతను ప్రపంచానికి తెలుపడంతో పాటు– తెలంగాణ గ్రామీణ పర్యాటక ప్రదేశాలను ప్రపంచ పటంలో ప్రముఖంగా నిలిపే అవకాశం లభిస్తుంది. నాగార్జునసాగర్ బుద్ధవనం , బౌద్ధ థీమ్ పార్క్, బౌద్ధ సంస్కృతి , ఆధ్యాత్మికతకు ప్రత్యేకించిన ఆకర్షణ. ఇది బుద్ధుని విగ్రహాలు, స్తూపాలు, ధ్యాన మండపాలతో కూడిన ప్రశాంత వాతావరణాన్ని సృష్టిస్తుంది. ఇక్కడి థీమ్ పార్క్ బుద్ధుని జీవితం, బోధలు, బౌద్ధ కళ, సంస్కృతిని సజీవంగా ప్రదర్శిస్తుంది. ఈ ప్రాజెక్టు పర్యాటక రంగాన్ని బలపరుస్తూ, సాంస్కృతిక మార్పిడి, ఆర్థిక అభివృద్ధికి దోహదపడుతోంది. ఆధ్యాత్మిక శాంతి, జ్ఞానోదయం కోసం ప్రయత్నిస్తున్నవారికి ఇది ఒక ఆదర్శ స్థలం. హన్మకొండ జిల్లా కేంద్రంలో ఉన్న వేయి స్థంభాల గుడి, కాకతీయ రాజవంశం శిల్పకళా వైభవానికి నిదర్శనం. రుద్రదేవ మహారాజు 12వ శతాబ్దంలో నిర్మించిన ఈ గుడి శివుడు, విష్ణువు సూర్యదేవుడికి అంకితమైంది. ప్రత్యేకమైన త్రికూటాకార నిర్మాణంతో, నక్షత్ర ఆకారపు వేదికపై నిలిచి ఉంది. గర్భగుడి చుట్టూ 1000కు పైగా సున్నితంగా చెక్కబడిన స్థంభాలు ఉన్నాయి. ప్రధాన ఆకర్షణ ఏకశిలా నంది విగ్రహం, ఇది శిల్పుల నైపుణ్యాన్ని చాటుతుంది. ఈ దేవాలయం తురుష్కుల దండయాత్రలో కొంత భాగం నాశనమై, 20వ శతాబ్దంలో పునరుద్ధరించబడింది. ప్రాచీన భారతీయ వాస్తుశిల్పం అద్భుతమైన నమూనాగా నిలిచింది. కాకతీయ రాజవంశం వాస్తుశిల్ప వైభవానికి అద్భుతమైన నిదర్శనమే వరంగల్ కోట. 13వ శతాబ్దంలో నిర్మించబడిన ఈ కోట కాకతీయుల రాజధానిగా, వ్యూహాత్మక స్థానంగా పనిచేసింది. 3 కిలోమీటర్లకు పైగా విస్తరించిన భవ్యమైన ప్రాకారాలు, దీని గొప్పతనాన్ని ప్రతిబింబిస్తాయి. కాకతీయ కళాతోరణం అనే సూక్ష్మశిల్పాలు కలిగిన తోరణం ఈ కోటకు ప్రత్యేక ఆకర్షణ. స్వయంభూ దేవాలయంలోని శివలింగం భక్తులకు పవిత్ర తీర్థస్థలం. కోటలోని ధాన్యాగారాలు, సరుకు గిడ్డంగులు ఆ కాలపు సంపదను తెలియ జేస్తున్నాయి. తెలంగాణ సంపన్న సాంస్కృతిక వారసత్వానికి ఈ కోట ఒక జీవంత ముద్ర. చారిత్రక ప్రాధాన్యత, శిల్ప సౌందర్యం కారణంగా ప్రతి ఒక్కరూ ఇక్కడికి తప్పక వెళ్లాల్సిన ప్రదేశంగా ఇది నిలిచింది. ములుగు జిల్లా పాలంపేట వద్ద ఉన్న రామప్ప గుడి, కాకతీయ సామ్రాజ్యం వాస్తు శిల్ప సంపదకు ప్రతీక. ఇది 13వ శతాబ్దంలో గణపతి దేవ మహారాజు పాలనలో నిర్మించబడింది. ఈ శివాలయానికి ప్రధాన శిల్పి రామప్ప పేరు మీదుగా ప్రసిద్ధి చెందింది. ఇక్కడి శిల్పాలు, సుందరమైన నృత్య ముద్రలు, పురాణ కథలను చిత్రించే శిల్పాకృతులు అద్భుతంగా ఉంటాయి. 2021లో యునెస్కో ప్రపంచ వారసత్వ స్థలంగా గుర్తించబడిన ఈ దేవాలయం చుట్టూ సహజ సుందరమైన చెరువు, హరిత వనాలు ఉన్నాయి. పోచంపల్లి ప్రాంతంలో నేతన్న మేధస్సుతో తయారయ్యే పోచంపల్లి ఇక్కత్ చీరలు ప్రపంచ ప్రసిద్ధి చెందాయి. 200 ఏళ్లకు పైగా చరిత్ర కలిగిన ఈ నేతకళలో నూలు లేదా పట్టుదారాలను డైలో ముందుగా రంగు వేసి, సంక్లిష్టమైన జ్యామితీయ నమూనాలతో నేస్తారు. 120 దేశాల ప్రతినిధులు హాజరయ్యే.. 150కి పైగా దేశాల్లో ప్రత్యక్ష ప్రసారం అయ్యే మిస్ వరల్డ్ పోటీలు ఈవెంట్‌లో తెలంగాణ రాష్ట్రంలోని వరంగల్, గ్రామీణ పర్యాటకంకు ప్రపంచ వ్యాప్తంగా ప్రముఖంగా ప్రమోట్ చేసేందుకు , పెద్ద ఎత్తున విదేశీ పర్యాటకులను ఆకర్షించుకునేందుకు తద్వారా గ్రామీణ ముఖ చిత్రాన్ని మార్చేందుకు అధికారులు ప్రత్యేక ప్రణాళికలు రూపొందించారు. మిస్ వరల్డ్ పోటీలలో భాగంగా వరంగల్ , హన్మకొండ , ములుగు, యాదాద్రి భువనగిరి, మహబూబ్ నగర్ జిల్లాలోని పర్యాటక ప్రదేశాలను షోకేజ్ కు చేసేందుకు రాష్ట్రంలోని ప్రముఖ పర్యాటక ప్రదేశాలను మిస్ వరల్డ్ కంటెస్టెంట్‌లు సందర్శించనున్నారు. మిస్ వరల్డ్ ఈవెంట్‌లో భాగంగా ఈనెల 12న ఆధ్యాత్మిక టూరిజానికి చిహ్నంగా ఉన్న నాగార్జునసాగర్‌లోని బుద్ధవనాన్ని, బుద్ధిష్టు థీమ్ పార్కును మిస్ వరల్డ్ కంటెస్టెంట్లు సందర్శించనున్నారు. అలాగే ఈ నెల 14న చారిత్రక, ఆధ్యాత్మిక నగరం వరంగల్‌లోని వెయ్యి స్థంభాల గుడి, వరంగల్ పోర్టును సందర్శిస్తారు. ఇదే రోజు వరంగల్ జిల్లాలో యునెస్కో వారసత్వ సంపదగా గుర్తింపు పొందిన రామప్ప ఆలయంను సందర్శిస్తారు. అక్కడే ఏర్పాటు– చేసిన పేరిణి నృత్యంను తిలకిస్తారు. 15న యాదగిరిగుట్ట ఆలయాన్ని సందర్శిస్తారు. హ్యాండ్లూమ్ ఎక్స్‌పీరియన్సల్ టూర్‌లో భాగంగా పోచంపల్లిలో చేనేత వస్త్రాల తయారీని, ప్రదర్శనను ప్రత్యక్షంగా తిలకిస్తారు. 16న మహబూబ్‌నగర్ జిల్లాలోని పిల్లలమర్రి వృక్షాన్ని సందర్శిస్తారు. 21న శిల్పారామంలో తెలంగాణ కళాకారుల చే నిర్వహించే ఆర్ట్స్ , క్రాఫ్ట్స్ వర్క్ షాప్‌కు హాజరవుతారు. స్వయంగా వాటి తయారీలో భాగమై ప్రత్యక్షంగా తయారీ గురించి తెలుసుకుంటారు. మొత్తంగా తెలంగాణ టూరిజానికి ప్రాముఖ్యత ఏర్పడనుంది.

## మద్యం స్కామ్ కేసులో నిందితులకు షాక్

### ధనుంజయ్ రెడ్డి తదితరకుల బెయిల్ తిరస్కరణ

### విచారణ ఈ నెల 13కు వాయిదా వేసిన సుప్రీం

న్యూఢిల్లీ : ఏపీ లిక్కర్ స్కాంలో నిందితులకు సుప్రీం కోర్టు షాక్ ఇచ్చింది. ఈ కేసులో నిందితులు కృష్ణమోహన్ రెడ్డి, ధనుంజయ రెడ్డి, బాలాజీ గోవిందప్పలకు మధ్యంతర రక్షణ ఇచ్చేందుకు సుప్రీం ధర్మాసనం నిరాకరించింది. ఈ ముగ్గురికి ఏపీ హైకోర్టులో చుక్కెదురైన విషయం తెలిసిందే. ఈ కేసులో వీరికి ముందస్తు బెయిల్ ఇచ్చేందుకు ఏపీ హైకోర్టు నిరాకరించింది. దీంతో హైకోర్టు తీర్పును సవాల్ చేస్తూ నిందితులు సుప్రీంలో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై గురువారం సుప్రీం కోర్టులో విచారణ జరిగింది. ఈ ముగ్గురికి మధ్యంతర రక్షణ ఇచ్చేందుకు సుప్రీం ధర్మాసనం నిరాకరిస్తూ.. తదుపరి విచారణను ఈనెల 13కు వాయిదా వేసింది. ఈ కేసు మొదలైనప్పుడే ఈ ముగ్గురు కూడా ముందస్తు బెయిల్ కోసం సుప్రీం కోర్టుకు వచ్చారు. అయితే దీనికి సంబంధించిన కేసు హైకోర్టులో పెండింగ్‌లో ఉన్నందున.. అక్కడ న్యాయస్థానం తీర్పు ఇచ్చిన తర్వాత ఇక్కడకు రావాలని సుప్రీం న్యాయమూర్తి జస్టిస్ పార్థివాలా, జస్టిస్ మహాదేవన్‌తో కూడిన ధర్మాసనం ఆదేశాలు చేసింది. ఈ క్రమంలో బుధవారం ఈ ముగ్గురు నిందితులు వేసిన పిటిషన్‌పై ఏపీ హైకోర్టులో విచారణకు వచ్చింది. కానీ వీరికి బెయిల్ ఇచ్చేందుకు హైకోర్టు ధర్మాసనం నిరాకరించింది. దాంతో ఈరోజు సుప్రీం కోర్టు ముందుకు వచ్చిన ముగ్గురు నిందితులు.. హైకోర్టు నిరాకరించినందుకు తమకు మధ్యంతర బెయిల్ ఇవ్వాలని వినతి చేశారు. ఏపీ హైకోర్టులో వీరికి బెయిల్ ఇచ్చేందుకు నిరాకరించినందున.. హైకోర్టులో పెండింగ్‌లో ఉండగానే సుప్రీంలో దాఖలైన ఈ పిటిషన్ నిరర్థకమైందని ఏపీ ప్రభుత్వం తరపున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. ఈ క్రమంలో గతంలో వేసిన పిటిషన్‌ను సవరణ అయినా చేయాలి లేదా కొత్త పిటిషన్ అన్నా దాఖలు చేయాలని.. అంతవరకు దీనిని అనుమతించవద్దని ముకుల్ రోహత్గీ చెప్పారు. రోహత్గీ వాదనలతో ఏకభవించిన కోర్టు.. గతంలో వేసిన పిటిషన్‌ను సవరించి మరో పిటిషన్‌ను దాఖలు చేసుకోవచ్చని సుప్రీం కోర్టు తెలిపింది. తదుపరి విచారణను ఈనెల 13కు వాయిదా వేసింది. అయితే 13 వరకు తమను అరెస్ట్ చేయకుండా మధ్యంతర రక్షణ కల్పించాలని ముగ్గురి తరపున వాదించిన న్యాయవాదులు ధర్మాసనాన్ని కోరారు. కానీ మధ్యంతర రక్షణ కల్పించేందుకు కూడా సుప్రీం కోర్టు నిరాకరించింది. అప్పటి వరకు మిమ్మల్ని మీరే కాపాడుకోవాలని ధర్మాసనం తేల్చిచెప్పింది. మధ్యంతర బెయిల్‌పై మళ్లీ పిటిషన్ దాఖలు చేసిన తర్వాత 13వ తేదీన సుప్రీం కోర్టు విచారణ జరిపి మధ్యంతర బెయిల్‌పై నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది.

## శ్రీసిటీలో ఎల్జీ ఎలక్ట్రానిక్స్ ఏర్పాటు

అమరావతి : ఏపీలో ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ కొత్త తయారీ యూనిట్ ఏర్పాటుపై సీఎం చంద్రబాబు హర్షం ప్రకటించారు. ఎల్‌జీకి ఆంధ్రప్రదేశ్ ఆహ్వానం పలుకుతోందంటూ ట్వీట్ చేశారు. శ్రీసిటీలో రూ.5,800కోట్లకు పైగా పెట్టుబడులతో ప్రత్యక్షంగా, పరోక్షంగా 2,500పైగా ఉద్యోగాలతో ఈ సంస్థ ఏపీని ప్రపంచ తయారీ కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ఒప్పందం చేసుకుందన్నారు. ఈ ప్రాజెక్టు రాష్ట్ర పెట్టు–బడి ప్రోత్సాహక కమిటీ–(ఃూఒఈ) కింద ఈ సంస్థ 100శాతం ప్రోత్సాహకాలు పొందిందని సీఎం తెలిపారు. ఇది మన రాష్ట్రంలోని పారిశ్రామిక వృద్ధికి ఒక ఉత్తేజకరమైన కొత్త అధ్యాయానికి నాంది పలికిందని పేర్కొంటూ శ్రీసిటీ–లో ఎల్జీ ఎలక్ట్రానిక్స్‌కు మంత్రి నారా లోకేశ్ నేడు శంకుస్థాపన చేసిన అనంతరం దిగిన ఫొటోను సీఎం షేర్ చేశారు.

## జిహాద్ పేరుతో హత్యలు చేస్తారా

### పాక్ ఘాతుకాలపై మండిపడ్డ ఓవైసీ


న్యూఢిల్లీ : భారతదేశంపై జిహాద్ పేరిట హత్యలు చేయాలని పాకిస్తాన్ మద్దతుతో ఉన్న ఉగ్రవాదులు ప్రయత్నిస్తున్నారని ఎంఐఎం పార్టీ అధ్యక్షుడు, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ మరోసారి ఉగ్రవాదంపై ఘాటు వ్యాఖ్యలు చేసారు. ఇందులో భాగంగా ఆయన మాట్లాడుతూ.. పహల్గామ్ ఉగ్రదాడికి బాధ్యత వహించిన లష్కరే తోయిబాకి అనుబంధ సంస్థ అయిన ది రెసిస్టెన్స్ ఫ్రంట్ పై అంతర్జాతీయ స్థాయిలో ప్రచారం నిర్వహించాలని అన్నారు. ఇకపోతే, భారత వైమానిక దళాలు పాకిస్థాన్, పాక్ ఆక్రమిత కశ్మీర్ లోని తొమ్మిది ఉగ్ర స్థావరాలపై ఎయిర్‌టసైక్స్ర్ నిర్వహించిన మరుసటి రోజు గురువారం కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన జరిగిన అన్ని పార్టీల సమావేశంలో ఓవైసీ పాల్గొన్నారు. సమావేశం అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఆపరేషన్ సింధూర్ ను విజయవంతంగా నిర్వహించిన భారత సాయుధ దళాలకు, ప్రభుత్వానికి అభినందనలు తెలుపుతున్నానని అన్నారు. అలాగే టిఆర్‌ఎఫ్‌పై ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి ఆధ్వర్యంలో అంతర్జాతీయ ప్రచారం ప్రారంభించాలని, అమెరికా కూడా దీన్ని విదేశీ ఉగ్రవాద సంస్థగా గుర్తించాలని ఆయన పేర్కొన్నారు. ఫిబ్రవరిలో హాఫీజ్ అబ్దుర్ రౌఫ్ పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో 'ఈ ఏడాది జిహాద్ చేయాలి' అని అన్నారని ఆయన గుర్తు చేసారు. 'జిహాద్' పేరిట భారతదేశంలో హత్యలు, భయోత్పాతం సృష్టించడమే వారి లక్ష్యమని, పాకిస్తాన్‌ను ఉగ్ర లిస్ట్ లో చేర్చాలని ఆయన కోరారు. అలాగేప్రభుత్వం కూడా ఉగ్రసంస్థను నిషేధించి పాకిస్తాన్‌పై ఆంక్షలు విధించాలని ఓవైసీ తెలిపారు. కశ్మీరీ ప్రజలను భారత్‌కు మరింత చేరువ చేయాల్సిన అవసరం ఉందని, పూంఛ్‌లో పౌరులు హత్యకు గురవడం, ఉరి ప్రాంతంలో ప్రజలు తమ ఇల్లు కోల్పోవడం తీవ్ర విషాదకరం అని తెలిపారు. అలాగే ఘటనలో బాధితులను ఉగ్రవాద ఘటనల బాధితులుగా గుర్తించి, వారికి తగిన పరిహారం అందించాలని అలాగే వారి ఇళ్లను తిరిగి నిర్మించాలని.. కేంద్ర ప్రభుత్వం అందుకు బాధ్యత తీసుకోవాలని సూచించారు.

## ఉగ్రవాదాన్ని ఎగదోస్తే..మీకు నూకలు చెల్లినట్లే

### భారత్ వైపు కన్నెత్తి చూడాలంటే భయపడాల్సిందే

### దేశ సార్వభౌమత్వాన్ని దెబ్బతీస్తే తాటతీస్తాం

### ఆపరేషన్ సిందూర్ కు మద్దతుగా ర్యాలీలో సిఎం రేవంత్



హైదరాబాద్ : ఉగ్రవాదాన్ని ప్రోత్సహించి భారత దేశ సార్వభౌమత్వాన్ని దెబ్బతీయాలని చూస్తే సహించేది లేదని దయాది దేశం పాకిస్థాన్‌కు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో భారత సైన్యానికి సంఘీభావంగా గురువారం హైదరాబాద్‌లో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో సీఎం రేవంత్ రెడ్డితోపాటు– పలువురు మంత్రులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. దేశ రక్షణలో అందరం ఒక్కటేనని చాటుతూ తెలంగాణ గడ్డ నుంచి భారత జవాన్లకు స్ఫూర్తి నిచ్చేందుకే ఈ సంఘీభావ ర్యాలీ చేపట్టినట్లు– ఆయన వివరించారు. భారతదేశ సార్వభౌమత్వాన్ని ఎవరైనా దెబ్బతీయాలని చూస్తే వారికి నూకలు చెల్లినట్లేనని.. ఇది మా హెచ్చరిక అంటూ సీఎం రేవంత్ రెడ్డి వార్నింగ్ ఇచ్చారు. దేశ రక్షణ విషయంలో రాజకీయాలకు అతీతంగా ఒక్కటవుతామని ఆయన తెలిపారు. మేం శాంతి కాముకులమని ఆయన పేర్కొన్నారు. అది మా చేతగానితనం అనుకుని మా ఆడబిడ్డల నుదిటి సిందూరం తుడిచేయాలనుకుంటే.. వారికి ఆపరేషన్ సిందూర్ ద్వారా సమాధానం చెబుతామన్నారు. ఉగ్రవాదాన్ని తుదముట్టించేందుకు భారత సైన్యానికి మద్దతుగా నిలుస్తామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తూ భారత సార్వభౌమత్వం మీద దాడి చేయాలని చూసేవారికి ఈ భూమ్మీద నూకలు చెల్లినట్లేనని సీఎం రేవంత్ హెచ్చరించారు. ఈ సందర్భంగా ఉగ్రమూకలకు ఆయన తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. పాక్ ఉగ్రవాదులు, పాక్ పాలకులు, అంతర్జాతీయ ముఖచిత్రంలో ఉన్న ఏ దేశమైనా సరే ఉగ్రవాదాన్ని ప్రోత్సహించి భారత సార్వభౌమత్వంపై దాడి చేయాలనుకొని.. భారత్ వైపు కన్నెత్తి చూస్తే ఈ భూమ్మీద మీకు నూకలు చెల్లినట్లే. భూమ్మీద మీరు నివసించేందుకు అర్హత కోల్పోయినట్లే. ఎన్నికలు వచ్చినప్పుడు రాజకీయాలు ఉండొచ్చు. భిన్న సిద్ధాంతాలు ఉండొచ్చు. కాంగ్రెస్ అగ్రనేతలు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ ప్రధాని నరేంద్ర మోదీని కలిసి ఉగ్రవాదుల పీచమణిచేందుకు ఏ చర్య తీసుకున్నా సంపూర్ణ మద్దతు ఉంటుందని ప్రకటించారు. ఇదీ భారతీయుల స్ఫూర్తి అని అన్నారు. బ్రిటిష్ వాళ్ల నుంచి శాంతి ద్వారానే భారత్‌తో పాటు– పాక్‌కు కూడా స్వేచ్ఛా వాయువులు అందించి అమరుడయ్యారు మహాత్ముడు. ఆయన చేసిన శాంతియుత పోరాటం వల్లే మనం ఈరోజు స్వేచ్ఛను అనుభవిస్తున్నాం. ఆయన శాంతి సిద్ధాంతాన్ని పుణికి పుచ్చుకున్న భారతీయులు శాంతిని కోరుకుంటూ దేశాన్ని అభివృద్ధి పథం వైపు నడిపిస్తూ ప్రపంచానికే ఆదర్శంగా నిలిచే దిశగా కొనసాగుతున్నారు. మా శాంతి ఆకాంక్షను చేతగానితనంగా భావించి ఎవరైనా మా భూభాగంలో కాలుమోపి.. మా ఆడబిడ్డల నుదుట సిందూరాన్ని తుడిచేయాలని అనుకుంటే.. ఆపరేషన్ సిందూరే మీకు సమాధానం. ఆపరేషన్ సిందూర్ ద్వారానే మిమ్మల్ని నేలమట్టం చేసే శక్తి మా వీర జవాన్లకు ఉంది. ఆ వీర జవాన్‌లకు 140 కోట్ల భారతీయులు అండగా నిలబడతారని ఈ ర్యాలీ ద్వారా సందేశం ఇవ్వదలచుకున్నాం అని రేవంత్ అన్నారు. ఉగ్రవాదానికి వ్యతిరేకంగా సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో చేపట్టిన ఈ ర్యాలీ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయం నుంచి నెక్లెస్ రోడ్డు వరకు కొనసాగింది. జాతీయ జెండాలను చేతబూని ర్యాలీగా ముందుకు సాగారు. సీఎం రేవంత్ రెడ్డి పిలుపు మేరకు ఈ ర్యాలీలో డిప్యూటీ– సీఎం భట్టివిక్రమార్క, మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్సీ విజయశాంతి, సచివాలయ ఉద్యోగులు, మాజీ సైనికాధికారులు, భారీ సంఖ్యలో విద్యార్థులు, యువత పాల్గొన్నారు. పహల్గాం ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి పుష్పాంజలి ఘటించారు. అనంతరం రెండు నిమిషాల పాటు మౌనం పాటించి నివాళులర్పించారు. అంతకుముందు గురువారం సాయంత్రం ఈ సంఘీభావ ర్యాలీ సెక్రటేరియట్ నుంచి నెక్లెస్ రోడ్డులోని ఇందిరాగాంధీ విగ్రహం వరకు సాగింది. అనంతరం పహల్గాం మృతులకు సీఎం రేవంత్ రెడ్డితోపాటు ఆయన కేబినెట్‌లోని పలువురు మంత్రులు ఘనంగా నివాళులర్పించారు. వారి చిత్రపటాలకు పుష్పాంజలి ఘటించి.. వారి మృతికి సంతాప సూచకంగా రెండు నిమిషాలపాటు– మౌనం పాటించారు. పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో భారత్ ప్రతీకార చర్యగా బుధవారం తెల్లవారుజామున ఆపరేషన్ సిందూర్ చేపట్టింది. అందులోభాగంగా పాకిస్థాన్‌తోపాటు– పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని ఉగ్రవాద మూకల స్థావరాలను నేలమట్టం చేసింది. కేంద్ర ప్రభుత్వ చర్య పట్ల సర్వత్ర హర్షం వ్యక్తమవుతోంది.

## పుట్టిన పాపకు సిందూర్ నామకరణం

### బీహార్‌లో ఓ కుటుంబం నిర్ణయం

పాట్నా : బిహార్‌లో ఆసక్తికర సంఘటన చోటు–చేసుకుంది. కాతిహార్ జిల్లాలోని కుందన్ కుమార్ మండల్ తన కుమార్తెకు సిందూర్ అని పేరు పెట్టారు. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకార చర్యగా దాయాది దేశం పాకిస్థాన్‌పై కేంద్రం సిందూర్ పేరుతో సైనిక చర్యకు పాల్పడిన రోజు.. తమకు పాప జన్మించిందని ఆయన వివరించారు. అందుకే తమ పాపకు సిందూర్ అనే పేరు పెట్టినట్లు– తెలిపారు. ఈ పాపకు సిందూర్ అంటే అర్థం ఇప్పుడే తెలియక పోవచ్చు. కానీ ఆమె పెరిగి పెద్దదైన తర్వాత ఆ పేరుకు అర్థం తెలుసుకుంటుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. అమాయకుల ప్రాణాలను తీయడం ద్వారా దేశానికి హాని కలిగించే పాకిస్థాన్‌లోని ఉగ్రమూకల పీచమణచడానికి కేంద్ర ప్రభుత్వం ఈ చర్య చేపట్టడం తమకు గర్వంగా ఉందన్నారు. పాపకు ఈ పేరు పెట్టడం పట్ల తమ కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారని గుర్తు చేసుకున్నారు. మరోవైపు పాపకు సిందూర్ పేరును ఆసుపత్రిలోని వైద్య సిబ్బంది సైతం ఆమోదించారని చెప్పారు. మే 7వ తేదీ తెల్లవారుజామున పాకిస్థాన్‌తోపాటు– పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని ఉగ్రమూకల స్థావరాలపై భీకర దాడులు జరిపింది. ఈ దాడుల్లో దాదాపు 100 మంది మరణించినట్లు– భారత్ ప్రకటించింది. భారత్ చేపట్టిన ఈ చర్యకు సిందూర్ అని కేంద్రం నామకరణం చేసింది. అదే రోజు.. కుందన్ కుమార్ మండల్‌కు కుమార్తె జన్మించడంతో ఆమెకు ఈ పేరును పెట్టారు.

## కాంగ్రెస్‌కు పాలన చేతకావడం లేదు

### బిఆర్‌ఎస్‌ను తిట్టడమేపనిగా పెట్టుకుంది

### మాజీమంత్రి ఎర్రబెల్లి దాయకర్ రావు

వరంగల్ : రాష్ట్రాన్ని సమర్థవంతంగా పరిపాలించడం చేతకాక కాంగ్రెస్ ప్రభుత్వం దివాలా తీయిస్తున్నదని రాష్ట్ర మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తూల్ల కుమారస్వామి అధ్యక్షతన జరిగిన ఐనవోలు, వర్ధన్నపేట మండలాల ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రభుత్వ ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉందనేవిధంగా మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. రాష్ట్రం తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉందని చెప్పడం వల్ల అనేక పరిశ్రమలు, పెట్టు–బడిదారులు వెనకడుగు వేస్తున్నారని అన్నారు. దీనివల్ల రానున్న రోజుల్లో నిజంగానే తెలంగాణ రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో పడిపోయే ప్రమాదం ఉందన్నారు. కొత్తగా రాష్ట్రం ఏర్పడిన కూడా పదేళ్లపాటు–గా కేసీఆర్ ముఖ్యమంత్రిగా సమర్థవంతగా పనిచేయడం జరిగిందన్నారు. అనేక పరిశ్రమలు తెలంగాణకు వచ్చి పారిశ్రామిక ప్రగతి సాధించిందన్నారు. కానీ, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి, రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు తీసుకున్న తర్వాత క్రమంగా రాష్ట్రం అనేక ఇబ్బందుల్లో పడిపోతున్నదన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి సహా మంత్రులు కేవలం దోచుకోవడం, దాచుకోవడంతోనే సరిపుచ్చుకుంటు–న్నారని అన్నారు. రాష్ట్రంలో తిరిగి మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వమే వస్తుందన్నారు. అలాగే ఉగ్రవాదంపై భారత సైన్యం చేస్తున్న యుద్ధానికి మద్దతుగా బీఆర్ఎస్ చేపట్టిన ర్యాలీలో మాజీ మంత్రి దయాకర్‌రావు జాతీయ జెండా పట్టు–కొని పాల్గొన్నారు. ఉగ్రవాదాన్ని సమూలంగా తుదముట్టించేందుకు భారతసైన్యానికి దేశ ప్రజలంతా అండగా ఉండాలని కోరారు. ఈ సమయంలో కేంద్ర ప్రభుత్వానికి సంపూర్ణ మద్దతు ఇస్తూ రాజకీయాలను పక్కన బెట్టాలని కోరారు.

## పూర్తిస్థాయి యుద్ధం వస్తే భారత్‌దే విజయం

### అమెరికన్ మాజీ పైలట్ డేల్ స్టార్క్ వ్యాఖ్యలు

న్యూఢిల్లీ : పాక్‌తో యుద్ధంలో భారత్‌దే విజయం అంటూ అమెరికా ఎయిర్‌ఫోర్స్‌కు చెందిన ఓ మాజీ పైలట్ నెట్టింట పెట్టిన పోస్టు ప్రస్తుతం వైరల్ అవుతోంది. డేల్ స్టార్క్ అనే మాజీ పైలట్ గురువారం ఈ పోస్టు నెట్టింట పంచుకున్నారు. భారత్ గెలుపుపై తన మొత్తం డబ్బును పందెం కాసేందుకు సిద్ధమేనని అన్నారు. పహల్గాం దాడికి ప్రతీకారం తీర్చుకునేందుకు ఆపరేషన్ సిందూర్ ప్రారంభించిన భారత్ పాక్‌లోని ఉగ్రస్థావరాలను కచ్చితమైన మిసైల్ దాడులతో ధ్వంసం చేసింది. అయినా బుద్ధి తెచ్చుకోని పాక్ ప్రస్తుతం సరిహద్దు వెంబడి కవ్వింపు చర్యలకు దిగుతోంది. ఈ నేపథ్యంలో పరిస్థితులు ముదిరితే ఎలా అన్న చర్చ మొదలైంది. ఈ విషయంపై డేల్ స్టార్క్ తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. భారత్, పాక్ పైలట్లు– ఇద్దరితోనూ నేను గతంలో కలిసి పనిచేశా. ఈ పరిస్థితి ముదిరితే మాత్రం భారత్‌కే విజయం దక్కుతుందని నా అభిప్రాయం అని పేర్కొన్నారు. డేల్ కామెంట్స్‌కు పలు కారణాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. పాక్ వద్ద అమెరికాకు చెందిన ఎఫ్–16, చైనాకు చెందిన జేఎఫ్–17 విమానాలు ఉంటే భారత్ వద్ద ఫ్రాన్స్‌కు చెందిన అత్యాధునిక రఫేల్ విమానాలు ఉన్నాయి. 4.5 తరం యుద్ధ విమానమైన రఫేల్.. భారత యుద్ధ విమానాల్లో అత్యాధునికమైనది. భారత ఉపఖండ పరిస్థితుల కోసం 13 ప్రత్యేక ఫీచర్లను కూడా రఫేల్‌కు జోడించారు. బియాండ్ విజువల్ రేంజ్ లక్ష్యాలను ధ్వంసం చేసే మెటియార్ మిసైల్స్, ఎలక్ట్రానిక్ యుద్ధరీతులకు ఉద్దేశించిన సాధనాలు, గొప్ప సామర్థం కలిగిన రాడార్, కమ్యూనికేషన్ వ్యవస్థలు ఈ విమానంలో ఉన్నాయి. ఫలితంగా యుద్ధ సమయాల్లో అత్యంత సమర్థవంతంగా ఈ విమానాలు తమ లక్ష్యాలను ధ్వంసం చేయగలవు. ఇక హామర్ బాంబ్స్, స్కాల్ప్ మిసైల్స్‌తో రఫేల్ యుద్ధ విమానాలు శత్రుదేశ మూలమూలాల ఉన్న లక్ష్యాలను ధ్వంసం చేయగలవు. ఇక పాక్‌కు ఎఫ్–16లు విక్రయించేటప్పుడే అమెరికా ఎన్నో ఆంక్షలు విధించింది. భారత్‌పై ఈ విమానాలను వాడొద్దని స్పష్టం చేసింది. ఎఫ్–16ల వినియోగంపై వేయి కళ్లతో నిఘా పెట్టింది. ఆర్థిక కష్టాల్లో ఉన్న పాక్‌కు ఎఫ్–16ల నిర్వహణ కష్టంగా మారింది. దీంతో, ఎఫ్–16 అన్ని అవసరాలకు వినియోగించుకోలేని పరిస్థితుల్లో పాక్ ఇరుక్కుపోయింది.

## మైనర్స్‌కు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై చర్యలు



.గరిడేపల్లి మే 8 (నినాదం న్యూస్): 18 ఏళ్ల లోపు పిల్లలకు వాహనాలు ఇస్తే చర్యలు తీసుకుంటాం. ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయి రోడ్డు ప్రమాదాల విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. 18 సంవత్సరాలు లోపు పిల్లలకు వాహనాలు ఇచ్చినట్లయితే తల్లిదండ్రులపై చట్టపరమైన కేసులు నమోదు చేస్తాం. కారు డ్రైవింగ్ చేసేవారు తప్పకుండా సీట్ బెల్ట్ ధరించాలి. ద్విచక్ర వాహనదారులు ప్రతి ఒక్కరూ హెల్మెట్ తప్పకుండా ధరించి వాహనాలు నడపాలని, ఏదైనా అనుకోని ప్రమాదం జరిగినట్లయితే హెల్మెట్ ఉంటే స్వల్ప గాయాలతో బయటపడే అవకాశం ఉంటుంది. డ్రైవింగ్ చేస్తూ మొబైల్ ఫోన్స్ ఉపయోగించకూడదు,మద్యం తాగి వాహనాల నడపకూడదని గరిడేపల్లి సబ్ ఇన్స్పెక్టర్ చలిగంటి నరేష్ మండల ప్రజలు సురక్షితంగా వారి గమ్యాలకు చేరాలని తెలియపరుస్తున్నారు.

## ఘనంగా మంత్రి పొన్నం జన్మదిన వేడుకలు

- పలు సేవా కార్యక్రమాలు చేసిన కార్యకర్తలు అభిమానులు
- కొత్తకొండ ఆలయంలో పూజలో పాల్గొన్న మంత్రి పొన్నం



.భీమదేవరపల్లి మే 8 (నినాదం న్యూస్): హుస్నాబాద్ నియోజకవర్గం లోని భీమదేవరపల్లి మండలం కొత్తకొండ లో కార్యకర్తలతోజన్మదినం సందర్భంగా కొత్తకొండ శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి ఆలయం లో ప్రత్యేక పూజలు చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదినం సందర్భంగా కొత్తకొండ లో మంత్రి పొన్నం ప్రభాకర్ చేత కేక్ కట్ చేపించి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ నేతలు,కార్యకర్తలు, అభిమానులు అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి పొన్నం ప్రభాకర్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల కార్యక్రమం పై మాట్లాడుతూ, 2014- 23 మధ్య గత 10 సంవత్సరాల్లో హుస్నాబాద్ నియోజకవర్గానికి 1237 డబుల్ బెడ్ రూం లు సంక్షన్ చేయగా అందులో 443 మాత్రమే ప్రజలకు హ్యాండ్ ఓవర్ చేశారు ఆ 443 లో 243 అప్పటి సీఎం ముల్కానూరు లో ఇల్లు కోలగొట్టబడి కేటాయించిన ఇల్లు 200 10 ఏళ్లలో నియోజకవర్గంలోని మండలాల్లో భీమదేవరపల్లి , సైదాపుర్ , ఎల్కతుర్తి, కొహెడ, అక్కన్నపేట లో సున్నా ఇల్లు కట్టారు. హుస్నాబాద్ లో 163 ఇల్లు నిర్మించారు.20 ఇల్లు సైదాపూర్ లో నిర్మాణంలో ఉన్నాయని చెప్తున్నారు.రాష్ట్ర ప్రభుత్వం సంవత్సరానికి నియోజక వర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లు ఇస్తుంది.వీటిని పేదలల్లో పేదలకు ఇవ్వాలని నిర్ణయించాం.వచ్చే రెండు నెలల్లో మళ్ళీ 3500 ఇందిరమ్మ ఇళ్లు వస్తాయి.గ్రామాల్లో రాజకీయాలకు అతీతంగా ఎలాంటి అవినీతి లేకుండా పారదర్శకంగా అర్హుల ఎంపిక జరుగుతుంది.గ్రామాల్లో అర్హుల పేర్లు డిస్ ప్లే చేయాలి.క్షేత్ర స్థాయిలో ఈ పథకం అర్హులకు చేరాలి.అన్యాయం జరిగితే చర్యలు తప్పవు.ఇళ్ల ఎంపిక వల్ల స్థానిక సంస్థల ఎన్నికల్లో మనకు ఉపయోగపడాలి.హుస్నాబాద్ నియోజకవర్గంలో భూ భారతి మోడల్ గా అక్కనపేట మండలం ఎంపిక అయింది.సన్న బియ్యం పంపిణీ జరుగుతుంది.సిద్దిపేట జిల్లాలో కొత్తగా 46 వేల మందికి రేషన్ ద్వారా సన్న బియ్యం వచ్చాయి.ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులు ఉన్న అన్ని హామీలు అమలు చేస్తున్నాం అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు మహిళా కాంగ్రెస్ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ఆదర్శ పాఠశాల కళాశాలలో మొదటి సంవత్సరం ప్రవేశానికి దరఖాస్తులు

**-ఆదర్శ పాఠశాల జూనియర్ కళాశాల జక్రాన్ పల్లి ప్రిన్సిపాల్ కె. సుధారాణి**



.నిజామాబాద్ ప్రతినిధి, మే 8 (నినాదం న్యూస్) : తెలంగాణ ఆదర్శ పాఠశాల జూనియర్ కళాశాల జక్రాన్ పల్లి లో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ప్రవేశానికి నోటిఫికేషన్ విడుదల చేసినట్లు తెలంగాణ ఆదర్శ పాఠశాల జూనియర్ కళాశాల జక్రాన్ పల్లి ప్రిన్సిపాల్ కె. సుధారాణి తెలిపారు. ఆన్లైన్ దరఖాస్తు చేసుకోవడానికి 5 మే 2025 నుండి 20 మే 2025 వరకు అందుబాటులో ఉంటుందన్నారు. ఎంపికైన విద్యార్థుల జాబితా 26 మే 2025న సంస్థ నోటీసు బోర్డులో ప్రదర్శించబడుతుందని , సర్టిఫికెట్ల ధృవీకరణ ప్రవేశ ప్రక్రియ పూర్తి చేయడం 27 నుండి 31 మే 2025 వరకు పూర్తవుతుందన్నారు. సీట్ల కేటాయింపు పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో మెరిట్, రాష్ట్ర ప్రభుత్వ రిజర్వేషన్ నిబంధనల ఆధారంగా ఉంటుందన్నారు.ఎంపికైన విద్యార్థులకు ఆంగ్ల మాధ్యమంలో ఉచిత విద్య, ఉచిత పాఠ్యపుస్తకాలు, ఉచిత నోట్‌బుక్‌లు, ఈఏపిసిఈటి/ నీట్ కోచింగ్, కెరీర్ కౌన్సెలింగ్, బాలికలకు హాస్టల్ సౌకర్యం, మీడియా , ఎంటర్‌టైన్‌మెంట్ కుట్టు అల్లికలు వృత్తిపరమైన కోర్సులు, పోస్ట్ మెట్రిక్ స్కాలర్‌షిప్‌లు కూడా లభిస్తాయని ప్రిన్సిపాల్ కె సుధారాణి వివరించారు.

## యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో రక్త దానం



.భీమదేవరపల్లి మే 8 (నినాదం న్యూస్): రాష్ట్ర బీసీ మరియు రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ 58 వ జన్మదినాన్ని పురస్కరించుకొని గురువారం హుస్నాబాద్ నియోజక వర్గ కేంద్రం లో ప్రభుత్వ హాస్పిటల్లో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది, ఈ రక్తదాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ రావడం జరిగింది, ఈ రక్తదాన శిబిర కార్యక్రమం హుస్నాబాద్ అసెంబ్లీ యూత్ ప్రెసిడెంట్ కాంతాల శివారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో భీమదేవరపల్లి యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జక్కుల అనిల్ యాదవ్, భీమదేవరపల్లి మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు చిట్కురి అనిల్ రక్తదానం చేయడం జరిగింది, ఈ రక్తదాన శిబిర కార్యక్రమంలో హుస్నాబాద్ అసెంబ్లీ యువజన కాంగ్రెస్ కార్యకర్తలు, యూత్ మండల అధ్యక్షులు పాల్గొన్నారు.

# ఆసుపత్రి అభివృద్ధి పనుల ప్రతిపాదనలు సమర్పించాలి

- ప్రభుత్వ ఆసుపత్రులకు బ్రాండింగ్ కల్పించాలి
- వైద్య శాఖపై సమీక్ష నిర్వహించిన డిప్యూటీ సి.ఎం. మల్లు భట్టి
- విక్రమార్కవైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ



.ఖమ్మం, మే08( నినాదం న్యూస్ ): ఆసుపత్రి అభివృద్ధి పనుల ప్రతిపాదనలు సమర్పించాలని డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు అన్నారు.గురువారం డిప్యూటీ సీఎం, జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో వైద్య, ఆరోగ్య శాఖ పని తీరుపై రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రివర్యులు సి. దామోదర రాజనర్సింహ, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, హెల్త్ ప్రిన్సిపల్ సెక్రెటరీ క్రిస్టినా, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్, సత్తుపల్లి, వైరా ఎమ్మెల్యేలు మట్టా రాగమయి, రాందాస్ నాయక్ లతో కలిసి సమీక్ష నిర్వహించారు.ఖమ్మం జిల్లాలో ప్రభుత్వ వైద్య శాఖ పని తీరును జిల్లా కలెక్టర్, పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ఆసుపత్రికి అవసరమైన ప్రతిపాదనలు, వైద్య కళాశాలలో విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా ఉండేందుకు చేయాల్సిన ఏర్పాట్ల ప్రతిపాదనలను పూర్తిస్థాయిలో తయారు చేసి సమర్పించాలని జిల్లా కలెక్టర్ ను ఆదేశించారు.రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు సి. దామోదర రాజనర్సింహ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో జనాభా ఆధారంగా అవసరమైన నూతన పి.హెచ్.సి, సబ్ సెంటర్లు, బస్తీ దవాఖానాలు, ఆసుపత్రి భవనాలు, కూలిపోయే స్థితిలో ఉన్న పి.హెచ్.సి, సబ్ సెంటర్ల ప్రతిపాదనలు అందించాలని అన్నారు. అప్ గ్రేడ్ చేసిన ఆసుపత్రులలో అవసరమైన వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని మంత్రి తెలిపారు. అప్ గ్రేడ్ చేసిన ఆసుపత్రులకు అవసరమైన సిబ్బంది మంజూరు ప్రతిపాదనలు అందించాలని అన్నారు. షెడ్యూల్ ట్రైబ్ ఏరియాలో 2 అంబులెన్స్ సౌకర్యాలు ఉండేలా చూడాలని అన్నారు.సబ్ సెంటర్ నుంచి పి.హెచ్.సి. కు ఎంత సమయంలో చేరుకుంటున్నామో పరిశీలించి నివేదిక అందిస్తే, దాని ప్రకారం అంబులెన్స్ లను మంజూరు చేస్తామని అన్నారు. మొబైల్ ఎన్.సి.డి. సెంటర్ లను మంజూరు చేస్తామని అన్నారు. సీజనల్ వ్యాధుల నివారణకు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని అన్నారు.ఖమ్మం వైద్య కళాశాలలో ఉన్న 100 సీట్లను 150 వరకు పెంచుకునేందుకు అనుబంధంగా ఉన్న ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిని 600 పడకలకు విస్తరణ దిశగా చర్యలు తీసుకోవాలని, జనరల్ ఆసుపత్రి వద్ద అందుబాటులో ఉన్న స్థలం, ఆసుపత్రి ఓ.పి., ఐ.పి. వివరాలు అడిగి తెలుసుకున్నారు.ప్రభుత్వ ఆసుపత్రులకు బ్రాండింగ్ కల్పించాలని అన్నారు. ఆసుపత్రిలో హెల్ప్ డెస్క్, రిసెప్షన్, ఆర్వో ప్లాంట్ ఉండేలా ఏర్పాట్లు చేసుకోవాలని అన్నారు. జనరల్ ఆసుపత్రికి అవసరమైన వైద్య పరికరాలు తప్పనిసరిగా ఉండాలని, ఉమ్మడి జిల్లాల ఆసుపత్రులకు తప్పనిసరిగా ఎం.ఆర్.ఐ. ఉండాలని అన్నారు. ఆర్గన్ రిట్రీవల్ సెంటర్ ఖమ్మంలో ఏర్పాటు చేస్తామని అన్నారు. వాస్కులర్ సెంటర్ కు కావలసిన అదనపు సౌకర్యాలు మంజూరు జరుగుతుందని అన్నారు. డయాలసిస్ సౌకర్యాన్ని మరింత విస్తరించాలని అన్నారు. వైద్య కళాశాలలో బాయ్స్ హాస్టల్, అంతర్గత రోడ్డు, కాంపౌండ్ వాల్, స్టాఫ్ క్వార్టర్ నిర్మాణానికి ప్రతిపాదనలు పంపాలని అన్నారు. వైద్య కళాశాల విద్యార్థిని, విద్యార్థులతో మంత్రి చర్చించి వారి సమస్యల్ని అడిగి తెలుసుకున్నారు. గర్ల్స్ హాస్టల్ కు అవసరమైతే అదనపు భవనం తీసుకోవాలని అన్నారు. విద్యార్థులకు అవసరమైన టీచింగ్ స్టాఫ్ పూర్తి స్థాయిలో ఉండేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. జిల్లాకు వచ్చే వైద్య పరికరాల నిర్వహణ పకడ్బందీగా ఉండాలని అన్నారు. వైద్య కళాశాలకు అత్యవసరంగా కావలసిన బస్సులను వెంటనే మంజూరు చేస్తామని అన్నారు.మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి చేసిన సమీక్ష అనుగుణంగా నివేదికలు పంపాలని అన్నారు. వైద్య శాఖ మరింత సమర్థవంతంగా పని చేయాలని, పేద ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని అన్నారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూలి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి వద్ద అదనపు ఫ్లోర్ నిర్మాణానికి 12 కోట్లు, టాయిలెట్ బ్లాక్ నిర్మాణానికి కోటి రూపాయల అంచనాలతో ప్రతిపాదనలు సమర్పించామని అన్నారు. వైద్య కళాశాల వద్ద బాయ్స్ హాస్టల్, కాంపౌండ్ వాల్, అంతర్గత రోడ్లు, 2 బస్సులు, రెండు 108 సర్వీసులు, 4 పి.హెచ్.సి. ల వద్ద 102 సర్వీస్ ల అవసరం ఉందని కలెక్టర్ తెలిపారు.12 సబ్ సెంటర్ భవనాల పున:నిర్మాణానికి అవసరమైన నిధులు కేటాయించాలని కోరారు. ఖమ్మం జిల్లాలో అత్యవసరంగా ఎం.పి.హెచ్.ఏ.(ఎం)లు, రేడియాలజిస్ట్ , ఫార్మాసిస్టు, గైనకాలజిస్ట్ అవసరం ఉందని అన్నారు. ఖమ్మం జిల్లాలో నూతన బస్తీ దవాఖానా అవసరం ఉందని అన్నారు. ఖమ్మం జిల్లాలో గతంతో పోలిస్తే ప్రభుత్వ ఆసుపత్రులలో ఆరోగ్య శ్రీ ద్వారా చేసే వైద్య చికిత్సలు 3 రెట్లు పెరిగాయని, పాలేరు, సత్తుపల్లికి మంజూరు చేసిన నర్సింగ్ కళాశాలలో స్టాఫ్ కోసం సవరించిన జిఓ విడుదల చేయాలని కోరారు. పాలేరు నర్సింగ్ కళాశాల భవనం 85 శాతం పూర్తయిందని అన్నారు.నర్సింగ్ కళాశాల విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించాలని అన్నారు. ఖమ్మం జిల్లాలో ఆసుపత్రిలో హెల్ప్ డెస్క్, బయోమెట్రిక్ అటెండెన్స్, బెడ్ దగ్గర వైద్యులు సరైన సమయం ఉండేలా చూస్తున్నామని అన్నారు. సీనియర్ సిటిజన్ కోసం ప్రత్యేకంగా సేవలు అందిస్తున్నామని అన్నారు. బ్రెస్ట్ మిల్క్ సెంటర్ సమర్థవంతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ సమావేశంలో సీపీ సునీల్ దత్, రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ చైర్మన్ నాయుడు సత్యనారాయణ, మునిసిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస్ రెడ్డి, డిఎఫ్ఓ సిద్దార్థ్ విక్రమ్ సింగ్, జిల్లా రెవెన్యూ అధికారిణి ఏ. పద్మశ్రీ, రెవెన్యూ డివిజన్ అధికారులు నర్సింహారావు, రాజేందర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డా. బి. కళావతి బాయి, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా. రాజేశ్వర రావు, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కిరణ్ కుమార్, డిసిహెచ్ఎస్ డా. రాజశేఖర్, వైద్యాధికారులు, వైద్య కళాశాల విద్యార్థిని, విద్యార్థులు, అధికారులు పాల్గొన్నారు.

## రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి





- జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి తనిఖీ చేసిన డిప్యూటీ సీఎం, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ

.ఖమ్మం, మే08( నినాదం న్యూస్ ): ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు అన్నారు.గురువారం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు, రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రివర్యులు సి. దామోదర రాజనర్సింహ, వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు, హెల్త్ ప్రిన్సిపల్ సెక్రెటరీ క్రిస్టినా, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్ లతో కలిసి జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిని తనిఖీ చేశారు.జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో రిసెప్షన్, హెల్ప్ డెస్క్, ఓల్డేజ్ క్లినిక్, ఐసియూ వార్డు, ఫార్మా విభాగం, ఫిమేల్ వార్డు, ల్యాబ్ లను డిప్యూటీ సీఎం, మంత్రుల బృందం పరిశీలించారు.ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న మందుల విషయమై ఏర్పాటు చేసిన బోర్డును పరిశీలించారు. రోగులకు అవసరమైన మందుల స్టాక్ అందుబాటులో ఉన్నాయా, ఎమర్జెన్సీ మందుల స్టాక్ వివరాలను తెలుసు కున్నారు. రోగులతో మాట్లాడుతూ ఆసుపత్రిలో వైద్య సేవలు ఏ విధంగా ఉన్నాయి, పూర్తి స్థాయిలో మందులు ఇస్తున్నారా, ప్రైవేట్ కు ఏమైనా రాస్తున్నారా వంటి వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఆసుపత్రిలో ప్రతిరోజు ఔట్ పేషెంట్ సంఖ్య ఎంత ఉంటుంది, ఏ రకమైన వ్యాధిగ్రస్తులు అధికంగా వస్తున్నారు వంటి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రిలో అందిస్తున్న ఆహార నాణ్యతను మంత్రులు పరిశీలించారు. ల్యాబ్ లలో ఎన్ని పరీక్షలు జరుగుతున్నాయి, ఫలితాలు ఇవ్వడానికి ఎంత సమయం పడుతుంది ఆరా తీశారు. వైద్య ఆరోగ్య శాఖలో పనిచేయుచున్న అవుట్ సోర్సింగ్ సిబ్బంది తమ వేతనాలు రెగ్యులర్ గా అందేలా చర్యలు చేపట్టాలని, సేవలను క్రమబద్ధీకరణ చేయాలని కోరుతూ, వైద్య ఆరోగ్య శాఖామాత్యులకు వినతిపత్రం అందజేశారు.అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, వైద్య శాఖ సంచాలకులు డా. నరేంద్ర కుమార్, టిజి ఎంఐడిసి ఎండి ఫణిందర్ రెడ్డి, ఇఇ ఉమామహేశ్వర రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డా. బి. కళావతి బాయి, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కిరణ్ కుమార్ పాల్గొన్నారు.

## నగరంలో సందడి చేసిన ప్రముఖ యాంకర్ సావిత్రి



.నిజామాబాద్ ప్రతినిధి, మే 8 (నినాదం న్యూస్) : ప్రముఖ యాంకర్ సావిత్రి నగరంలో సందడి చేసింది. గురువారం జిల్లా కేంద్రంలోని ఆర్ పి రోడ్ లో బాలాజీ కలెక్షన్స్ ను రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందన్, నుడా చైర్మన్ కేశ వేణులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు నూతన డిజైన్లను చూసి ప్రజలను ఆకట్టుకునేలా ఉన్నాయని అన్నారు. ఈ సందర్భంగా ప్రారంభోత్సవానికి ప్రత్యేక ఆహ్వానితులుగా విచ్చేసిన ప్రముఖ యాంకర్ సావిత్రి షాపింగ్ మాల్లో సరికొత్త డిజైన్ లతో ఉన్న వస్త్రాలను చూసి ఎంతో ఆకట్టుకునేలా ఉన్నాయని ముచ్చటపడ్డారు. తెలంగాణ యాసతో మాట్లాడుతూ, కస్టమర్లతో మాట్లాడుతూ వారికి షాపులో నూతన డిజైన్ల గురించి వివరిస్తూ ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా షాపింగ్ కు వచ్చిన మహిళలు యాంకర్ తో కలిసి ఫోటోలకు ఫోజులు ఇస్తూ సందడిచేసారు. గత నలభై సంవత్సరాలుగా నిజామాబాద్ నగరంలో నాణ్యమైన వస్త్రాలను చౌక ధరలకు అందిస్తూ కొనుగోలుదారుల మన్ననలు పొందడం గొప్ప విషయమన్నారు. ఈ ప్రారంభోత్సవంలో డూప్ బిత్తిరి సత్తి సందడి చేస్తూ ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో నార్కోటిక్ డిఎస్పి సోమనాథం, బాలాజీ కలెక్షన్స్ యజమాని శ్రీనివాస్ పాల్గొన్నారు.

## డిఈవోను కలిసిన రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ నాయకులు



. నిజామాబాద్ ప్రతినిధి,మే 8 (నినాదం న్యూస్) : రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ ఆధ్వర్యంలో ఉన్నత పాఠశాలలో ఎస్ఏ,తెలుగు,హిందీ,ఉర్దూ అదనపు పోస్టుల మంజూరు చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారికి కోరారు. గురువారం డిఈవో కార్యాలయంలో డిఈవో అశోక్ ను కలిసి సన్మానించారు. జిల్లాలోని ఉన్నత పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య 250 కంటే అధికంగా ఉన్న చోట కేవలం ఒక్క పోస్టు మాత్రమే మంజూరి ఉందని, జిల్లాలోని కొన్ని పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య 400,500,600,1000,1200 వరకు కలిగి ఉన్నాయన్నారు. సంఖ్యకు అనుగుణంగా పోస్టులు మంజూరు చేయబడలేదు కావున సంఖ్యకు అనుగుణంగా తగిన విధంగా తెలుగు,హిందీ,ఉర్దూ పోస్టులను కేటాయించి నాణ్యమైన విద్య బోధన జరగాలంటే విద్యార్థుల సంఖ్య 250 కంటే అధికంగా ఉన్న పాఠశాలకు అదనపు పోస్టులను మంజూరు చేయాలన్నారు. ఒకవేళ పోస్టుల మంజూరు ఆలస్యమైతే అప్పటివరకు వర్క్ అడ్జస్ట్మెంట్ లో భాగంగా ఉపాధ్యాయులను ఈ విద్యా సంవత్సరం ప్రారంభంలోనే ఎక్కువ సంఖ్య విద్యార్థులు కలిగిన పాఠశాలలను గుర్తించి మండల విద్యాశాఖ అధికారుల ద్వారా రిపోర్టు తెప్పించుకొని సర్దుబాటు చేయగలరని రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ జిల్లా శాఖ పక్షాన కోరారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని జిల్లాల విద్యాశాఖ అధికారులకు ప్రిన్సిపల్ సెక్రెటరీ యోగితరాణా ఆధ్వర్యంలో ఎంసిహెచ్ఆర్ డిలో మూడు రోజులు సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు.తెలంగాణ వ్యాప్తంగా నిజామాబాద్ ఖ్యాతిని చాటిచెప్పి, ఆదర్శంగా నిలిచి,కార్యదర్శి నుండి మూడు విభాగాలలో ట్రోఫీ లు ,అవార్డులు అందుకున్న ఏకైక డిఈవో అశోక్ కుమార్ కి రాష్ట్రీ య ఉపాధ్యాయ పండిత పరిషత్ జిల్లా పక్షాన ప్రత్యేక అభినందనలు తెలుపుతూ సన్మానించారు. జిల్లా అధ్యక్షులు జమీలు ల్లా.ప్రధాన కార్యదర్శి కె.వి.రమణ చారి, కృపాల్ సింగ్ సోడి పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్

.చింతపల్లి, మే 8 (నినాదం న్యూస్) మండల కేంద్రంలోని సాయి సుమంగళి ఫంక్షన్ హాల్ లో వింజమూరు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మిడిదొడ్డి యాదయ్య సుగుణమ్మ ల కుమారుడు మిడిదొడ్డి రాజశేఖర్ నవనీత ల వివాహ వేడుకల్లో గురువారం బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు, మాజీ దేవరకొండ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల సహాయ కార్యదర్శి దండేటికార్ ప్రసాద్, యాచారం రాములు, దండేటికార్ నర్సింగ్, బిఆర్ఎస్వి మండల అధ్యక్షులు అరెకంటి మురళి మాదిగ, సీత ఎల్లయ్య, యాచారం వెంకటయ్య, మిడిదొడ్డి వెంకటయ్య, ముద్దం యాదయ్య, ఏర్పుల జంగయ్య, ఆరెకంటి యాదయ్య, అరెకంటి విజయ్ కుమార్, యాచారం సాంబయ్య, మిడిదొడ్డి ధర్మయ్య, తదితరులు పాల్గొన్నారు

## డిప్యూటీ సీఎం పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే జారె



.దమ్మపేట, మే 8(నినాదం న్యూస్): తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క శనివారం చంద్రుగొండ మండలం బెండలపాడు గ్రామాన్ని సందర్శిం చనున్న నేపథ్యంలో అధికారులు అన్ని ఏర్పాట్లను ముమ్మరంగా చేపట్టారు. ప్రభుత్వం పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసిన ఈ గ్రామంలో పోడు భూములకు పట్టాలు పొందిన లబ్దిదారులకు ఇందిర గిరి సౌర వికాసం అనే నూతన పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఉచితంగా సోలార్ పంప్ సెట్లు, బోర్లు, మోటర్లు పంపిణీ చేయనున్నారు. ఈ క్రమంలో స్థానిక శాసనసభ్యులు జారె ఆదినారాయణ పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను గురువారం స్వయంగా పర్యవేక్షించారు. అదేవిధంగా పర్యటనలో భాగంగా బహిరంగ సభ నిర్వహించనున్న సభా ప్రాంగణాన్ని సందర్శించి ముఖ్య అధికారులు పోలీస్ శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.

## పిడుగుపాటుతో పాడిఆవు మృతి



.భీమదేవరపల్లి మే08 (నినాదం న్యూస్): పిడుగు పడి పాడిగేదె మృతిచెందిన ఘటన హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ధర్మారం గ్రామంలో చోటుచేసుకుంది. ఆదివారం తెల్లావారు జామున ఉరుములతో గాలివాన భీభత్సం సృష్టించింది. కాగా మండలంలోని ధర్మారం గ్రామానికి చెందిన రైతు నూనె తిరుపతి వ్యవసాయ క్షేత్రం వద్ద పాడి గేదె పిడుగుపాటుతో మృతిచెందింది. పాలిచ్చే మేలు రకం ఆవు మృతిచెందడం చూసి రైతు కుటుంబం ఆవేదనకు గురవుతున్నారు. పాడిపంటలపై ఆధార పడి జీవిస్తున్న తమకు ప్రభుత్వం సహకారం అందించాలని కోరుతున్నారు.

## పోలీస్ టార్గెట్ వెబ్ మూవీ పోస్టర్ ఆవిష్కరణ



.కోదాడ,మే 8(నినాదం న్యూస్): ప్రముఖ లఘు చిత్ర దర్శక నిర్మాత తిరుప్ ఏర్పుల దర్శకత్వంలో నిర్మిస్తున్న పోలీస్ టార్గెట్ లఘు చిత్రం పోస్టర్ ను డిసిసి ఉపాధ్యక్షులు, కోదాడ మాజీ సర్పంచ్ పారా సీతయ్య చిత్ర బృందం సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోదాడకు చెందిన డైరెక్టర్ తిరుప్ ఏర్పుల ఎన్నో సందేశాత్మకమైన చిత్రాలను నిర్మించి ప్రేక్షకుల ఆదరాభిమానాలు పొందుతున్నారని అంతేకాకుండా కోదాడ నుండి అనేకమంది కళాకారులను తయారు చేశారని వారిని ప్రత్యేకంగా అభినందించారు. పోలీస్ టార్గెట్ లఘు చిత్రం ప్రేక్షకుల నుంచి మంచి విజయాన్ని అందుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో చింతా బాబు, పంది తిరపయ్య, నాగరాజు నటీనటులు చిత్ర బృందం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక ఉద్యమ నేత మద్ది కాయల ఓంకార్




**.నర్సంపేట, మే 8(నినాదం న్యూస్):** నర్సంపేట డివిజన్ లోని నల్లబెల్లి మండల కేంద్రంలో ఎంసిపిఐ(యు) మండల సహాయ కార్యదర్శి మార్త నాగరాజు ఆధ్వర్యంలో మద్ది కాయల ఓంకార్ శతజయంతి ఉత్సవాల గోడ పత్రికలను గురువారం ఆవిష్కరిం చడం జరిగింది.ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన నల్లబెల్లి మండల కార్యదర్శి దామా సాంబయ్య హాజరై మాట్లాడుతూ మద్దికాయల ఓంకార్ తన జీవిత కాలమంతా బడుగు బలహీన వర్గాల సామాజిక అభివృద్ధి కోసం నిత్యం పోరాటాలను కొనసాగించారన్నారు.ఓంకార్ పోరాట ఫలితాలే నేడు తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన కుల గణన అని, బీసీలకు చట్ట సభలలో 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని ముందుకు రావడం జరిగిందన్నారు.ఓంకార్ చేసిన సామాజిక వర్గ పోరాటాలే కారణమని అన్నారు. మే 12వ తేదీన మచ్చాపూర్ వద్ద ఏర్పాటుచేసిన ఓంకార్ స్మారక స్తూపం వద్ద ఆయన శత జయంతి ప్రారంభ సభ ఉంటుందని, అట్టి సభను విజయవంతం చేయడానికి విద్యార్థులు యువకులు, సామాజిక ఉద్యమ కారులు, ఓంకార్ అభిమానులు వేలాదిగా తరలి రావాలని సాంబయ్య పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు ఎద్దు ఆగయ్య, శ్రీకాంత్, మొగిలి, తదితరులు పాల్గొన్నారు.

## సరస్వతి పుష్కరాల భక్తులకు ఇబ్బంది కలగకుండా పటిష్ట భద్రత ఏర్పాట్లు

**- ఐజి చంద్రశేఖర్ రెడ్డి**



**మహాదేవపూర్ మే 8, ( నినాదం న్యూస్):** .పవిత్ర పుణ్యక్షేత్రమైన కాళేశ్వరంలో ఈనెల 15 నుండిజరిగే సరస్వతి పుష్కరాల కు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు చోటు చేసుకోకుండా పటిష్ట భద్రత ఏర్పాట్లు చేయనున్నట్లు మల్టీ జోన్ ఐజి చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. గురువారం భూపాల్ పల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే తో కలిసి కాళేశ్వరంలో దేవాలయ పరిసర ప్రాంతాలు పార్కింగ్ ఏరియాలో సీసీ కెమెరాలు ఏర్పాటు క్యూలైన్లు పుష్కర ఘాట్ల వద్ద భద్రత చర్యలను ఐజి స్వయంగా పరిశీలించారు. ముందుగా కాళేశ్వర ముక్తేశ్వర స్వామిని దర్శించుకున్న ఐజి కి దేవాలయ అధికారులు పూజారులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామికి అర్చన అభిషేకా అనంతరం పూజారులు స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. అనంతరం పరిసరాలను పరిశీలించిన ఐజి మాట్లాడుతూ సరస్వతి పుష్కరాలకు తెలంగాణ తో పాటు మహారాష్ట్ర చత్తీస్గడ్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుండి అధిక సంఖ్యలో భక్తులు హాజరవుతారని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పటిష్ట భద్రత చర్యలు తీసుకోనున్నట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పి వేముల శ్రీనివాస్, కాటారం భూపాలపల్లి డిఎస్పీలు రామ్మోహన్ రెడ్డి సంపత్ రావు, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, మహాదేవపూర్ సిఐ రాంచందర్ రావు, కాళేశ్వరం ఎస్సై తమాషా రెడ్డి తో పాటు పలువురు పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ భవన నిర్మాణం పూర్తయ్యేదెన్నడో

**- బీజేపీ మండల అధ్యక్షులు మేడిపల్లి పూర్ణ చందర్**



**మహాముత్తారం, మే 8 (నినాదం న్యూస్):**.జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలంలోని దొబ్బల్ పాడ్ మోడల్ స్కూల్ భవన నిర్మాణానికి మోక్షమెప్పుడని బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు మేడిపల్లి పూర్ణచందర్ ప్రశ్నించారు. గత పదేండ్ల క్రితం భవన నిర్మాణ పనులు ప్రారంభించారని ఆయన గుర్తు చేశారు. 8 తరగతి గదులు, విద్యార్థుల వసతి గృహ నిర్మాణం లేక ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల వెలువడిన ఇంటర్ ఫలితాల్లో అధికారులు, ప్రభుత్వ నిర్లక్ష్యం మూలంగానే తక్కువ ఉత్తీర్ణత శాతం వచ్చిందని ఆయన ఆరోపించారు. 8 తరగతుల గదులు నిర్మాణం కొరత వల్ల పాఠశాలలో విద్యను అభ్యశించడంలో విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని, అలాగే వసతి గృహం లేకపోవడం వల్ల విద్యార్థులు ప్రతి రోజు ఇంటికి వెళ్లి రావడంతో చదువుపై శ్రద్ధ చూపలేక పోయారని ఆయన అన్నారు. మహాముత్తారం మండల పిల్లల భవిష్యత్ ని ఆగం చేసే నాయకులకు జై కొడుతూ పిల్లల భవిష్యత్ ని అంధకారంలో నెట్టొద్దని ఆయన హితవు పలికారు. మంథని ఎమ్మెల్యే మంత్రిగా అయి రెండేళ్ళైనా ఇప్పటి వరకు భవన నిర్మాణంపై మాట్లాడటకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం మారుమూల గ్రామీణ ప్రాంతాల విద్యార్థుల భవిష్యత్తు దృష్టిలో పెట్టుకొని భవన నిర్మాణం వేసవి సెలవ్లోపు పూర్తి చేయాలని, లేనిపక్షంలో బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల నాయకులు సిల్వరాజ్, మహేష్, వంశీ, నితిన్, ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల పథకం వెంటనే ప్రారంభించాలి

**- మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు సడవలిరావు**



**.మహాముత్తారం, మే 8(నినాదం న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోనే మారుమూల ప్రాంతమైన మహాముత్తారం మండలంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టి ఇందిరమ్మ పథకాన్ని వెంటనే ప్రారంభించాలని మాల మహనాడు జిల్లా అధ్యక్షుడు లింగమల్ల సడువలి రావు డిమాండ్ చేశారు. ఇందిరమ్మ పథకం ప్రారంబించి నెలలు గడుస్తున్నా మండలంలో మాత్రం ఇప్పటి వరకు ప్రారంభం ఎందుకు చేయలేదని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాలు, మండలాలలో ఇప్పటికే ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమాలు ప్రారంభమయ్యాయని మహాముత్తారంలో మాత్రం గోప్యంగా ఉంచుతున్నారన్నారు. మండలంలో ఇందిరమ్మ ఇండ్లు నిజమైన పేదలను గుర్తించి అర్హులైన వారికే ఇవ్వాలని ఆయన అన్నారు. అర్హులు కాని వారికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వకూడదన్నారు. ప్రభుత్వం నియమించిన ఇందిరమ్మ కమిటీలు నిజమైన అర్హులను గుర్తించాలని ఇంటింటి సర్వే చేసి అర్హులకే కేటాయించాలన్నారు. కొన్ని ఏళ్లుగా పూరి గుడిసెలో మగ్గుతున్న అనేక కుటుంబాలు ఉన్నాయని, ఎలాంటి ప్రభుత్వ పథకానికి నోచుకొని వేలమంది ప్రజలు ప్రభుత్వ సహాయం కోసం ఎదురుచూస్తున్నారని అలాంటి వారికి ఈ పథకం వర్తించేలా చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు.

## భక్తులకు ఇబ్బందుల్లేకుండా భద్రతా ఏర్పాట్లు

**- మల్టీ జోన్ ఐజీ చంద్రశేఖర్‌రెడ్డి**



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం న్యూస్):** ఈ నెల 15 నుంచి 26 వరకు 12 రోజుల పాటు కాళేశ్వర క్షేత్రంలో జరిగే సరస్వతీ పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేయనున్నట్లు మల్టీ జోన్ ఐజీ చంద్ర శేఖర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం జిల్లా ఎస్పీ కిరణ్ ఖరేతో కలిసి ఆయన కాళేశ్వర దేవాలయ పరిసర ప్రాంతాలు, పార్కింగ్ ఏరియాలు, సీసీ కెమెరాల ఏర్పాటు, భక్తుల క్యూ లైన్ లు, పుష్కర ఘాట్ల వద్ద భద్రతా చర్యలను స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సరస్వతి పుష్కరాలకు పెద్ద ఎత్తున తెలంగాణతో పాటు, ఆంధ్ర ప్రదేశ్, మహారాష్ట్ర, ఛత్తీస్ గడ్ నుంచి భక్తులు హాజరువుతారని, భక్తులకు ఇబ్బందుకు కలగకుండా పకడ్బంది చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. అంతకు ముందు కాళేశ్వర ముక్తేశ్వర స్వామిని దర్శించుకున్న ఆయనకు దేవాలయ అధికారులు, అర్చకులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పీ వేముల శ్రీనివాస్, కాటారం, భూపాలపల్లి, డీఎస్పీలు రామ్ మోహన్ రెడ్డి, సంపత్ రావు, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, మహాదేవ్ పూర్ సీఐ రాం చందర్ రావు, కాళేశ్వరం ఎస్ఐ తమాషా రెడ్డి, పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

- **రైతులకు న్యాయం జరిగేలా చూడాలి**
- **కలెక్టర్ రాహుల్ శర్మ**



**.భూపాలపల్లి, మే 8 (నినాదం న్యూస్):**రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ గురువారం రేగొండ మండలంలోని దమన్నపేట రైతు వేదిక మరియు తిరుమలగిరి గ్రామంలోని జిల్లా, మండల పరిషత్ పాఠశాలలో జరుగుతున్న రెవెన్యూ సదస్సులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ భారతి నూతన ఆర్ఓఆర్ రెవెన్యూ చట్టంపై పైలట్ ప్రాజెక్టు కింద రేగొండ మండలాన్ని ఎంపిక చేసి రైతుల నుండి సలహాలు, సూచనలు, భూ సంబంధత సమస్యల దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు తెలిపారు. మండలంలోని 11 గ్రామాలలో రెవెన్యూ సదస్సులు నిర్వహించాల్సి ఉండగా ఇప్పటి వరకు 8 గ్రామాల్లో సదస్సులు పూర్తి అయినట్లు తెలిపారు. హెల్ప్ డెస్క్ ను పరిశీలించి రైతులకు సలహాలు సూచనలు ఇవ్వాలని సూచించారు. ప్రజల దరఖాస్తులను పరిశీలించిన కలెక్టర్, రైతులు భూ సంబంధిత సమస్యలపై ఇచ్చిన దరఖాస్తులను తప్పనిసరిగా రిజిస్టర్‌లో నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. దరఖాస్తు స్వీకరించిన సమయంలోనే సంబంధిత రిమార్క్స్ కూడా నమోదు చేయాలని విచారణకు సులువుగా ఉంటుందని సూచించారు. దరఖాస్తుల విచారణ ప్రక్రియను వేగవంతం చేసి, ప్రజలకు త్వరితగతిన న్యాయం చేకూర్చేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ రాహుల్ శర్మ స్పష్టం చేశారు. సదస్సుల్లో వచ్చిన దరఖాస్తు లు ఆధారంగా నోటీసులు జారీ చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో ఆర్డీఓ రవి, తహసీల్దార్లు శ్వేతా, సత్యనారాయణ స్వామి పాల్గొన్నారు.

**సరస్వతి పుష్కరాల విధుల నిర్వహణకు డ్యూటీ తయారు చేస్తున్నాం : అన్ని శాఖల అధికారులతో కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్** సరస్వతి పుష్కరాల విధులు నిర్వహణకు డ్యూటీ రోస్టర్ తయారు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. గురువారం సరస్వతి పుష్కరాల విధులు, పనులు పర్యవేక్షణపై రెవెన్యూ, పంచాయతి రాజ్, అన్ని శాఖల జిల్లా అధికారులు, తహసీల్దార్లు, ఎంపిడిఓలు, ఎంపిఓలతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ పుష్కరాలకు ముఖ్య అతిథిగా రాష్ట్ర ముఖ్యమంత్రి వస్తున్నారని అన్నారు. తహసీల్దార్లు, ప్రోటోకాల్ విధులు, ఎంపీడీఓలు పారిశుధ్య విధులు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ఘాట్ వద్ద రెండు రోజుల్లో మొత్తం పారిశుద్ధ్య పనులు పూర్తి చేసి పరిశు భ్రం చేయాలని సూచించారు. పారిశుద్ధ్య కార్యక్రమాలు పర్యవేక్షణ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పర్యవేక్షణ చేయాలని అన్నారు. పుష్కర విధులు కేటాయించిన అధికారులు శుక్రవారం నుండి క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేయాలని తెలిపారు. సమయం చాలా తక్కువ ఉందని పనులు, ఏర్పాట్లు. ముమ్మరం చేయాలని స్పష్టం చేశారు. సరస్వతి. మాతా విగ్రహం ప్రారంభోత్సవం, భక్తులు గోదావరిలోకి వెళ్లకుండా ప్రమాద హెచ్చరికల బోర్డ్స్, ఉచిత అన్నదానం ఇలా ప్రతి అంశాన్ని పర్యవేక్షణ చేసేందుకు నియమించిన అధికారులు శుక్రవారం నుంచి పటిష్ట పర్యవేక్షణ చేయాలని, వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని తెలిపారు. అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఆర్డిఓ రవి,జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు



**.వరంగల్ బ్యూరో (నినాదం న్యూస్):** భూ సమస్యలను సత్వరమే పరిష్కరించాలనే కృత నిశ్చయంతో ప్రభుత్వం భూభారతి రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తోందని కలెక్టర్ పి. ప్రావీణ్య అన్నారు. భూ భారతీ రెవెన్యూ సదస్సులో భాగంగా గురువారం నడికూడ మండల కేంద్రంలో, నడి కూడ మండలం చర్లపల్లి గ్రామాలలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులలో కలెక్టర్ పాల్గొన్నారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియ, దరఖాస్తుల స్వీకరణ, హెల్ప్ డెస్క్ తదితర వాటిని సందర్శించి, రైతుల నుండి అర్జీలు స్వీకరిస్తున్న తీరును పరిశీలించారు. సదస్సులతో భేటీ అయ్యి, వారి సమస్యలను అడిగి తెలుసుకుని సందేహాలను నివృత్తి చేశారు. ఈ సందర్భంగా భూభారతి విధివిధానాల గురించి, చట్టంలో పొందుపర్చిన అంశాలపై అవగాహన కల్పించారు. రెవెన్యూ అధికారులతో కూడిన బృందాలు అందుబాటులో ఉంటూ భూ సంబంధిత సమస్యలపై దరఖాస్తులు స్వీకరిస్తారని తెలిపారు. ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, క్షేత్రస్థాయిలో విచారణ జరిపిన మీదట నిర్ణీత గడువులోపు సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని కలెక్టర్ సూచించారు. రైతులు, ప్రజలు ఈ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సదస్సులలో పరకాల ఆర్డీఓ నారాయణ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ మంగీలాల్ , గృహ నిర్మాణ శాఖ అధికారి రవీందర్, తహసిల్దార్ నాగరాజు, ఎంపీడీవో విమల, మండల వెరిఫికేషన్ అధికారి హారిక, ఇతర అధికారులు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# ధాన్యంను మిల్లులకు తరలించాలి

**- కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్**



**.వరంగల్ బ్యూరో (నినాదం న్యూస్):** రైతులు కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చిన వరి ధాన్యాన్ని సకాలంలో తూకం జరిపించి, నిర్ణీత రైస్ మిల్లులకు తరలించాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య నిర్వాహకులకు సూచించారు. ప్రణాళికాబద్ధంగా వ్యవహరిస్తూ ధాన్యం సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని అన్నారు. నడికుడ మండలంలోని చర్లపల్లి లలో కొనసాగుతున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇప్పటివరకు సేకరించిన ధాన్యం నిల్వలు, రైస్ మిల్లులకు పంపించిన ధాన్యం నిల్వల గురించి, రైతుల ఖాతాలలోకి జమ చేసిన బిల్లుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అకాల వర్షాలు కురిసే ఆస్కారం ఉన్నందున ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని, ధాన్యం తడిసిపోకుండా రైతులకు టార్పాలిన్స్ అందజేయాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల్లో తాగునీరు, నీడ వంటి వసతులు తప్పనిసరిగా అందుబాటులో ఉండేలా చూడాలని, ముఖ్యంగా లారీల కొరత, హమాలీల కొరత లేకుండా చూసుకోవాలని అన్నారు. గన్నీ బ్యాగులు, ఎలక్ట్రానిక్ తూకం యంత్రాలు, తేమ శాతం కొలిచే మీటర్లు, గ్రెయిన్ క్యాలిపర్లు సరిపడా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఏ దశలోనూ రైతులు ఇబ్బందులు పడకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని, క్షేత్రస్థాయిలో ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తేవాలని నిర్వాహకులకు సూచించారు. కలెక్టర్ వెంట ఆర్డిఓ నారాయణ, తహసీల్దార్ నాగరాజు, ఎపిఎం రమాదేవి, ఏఇఓ నాగరాజు తదితరులు ఉన్నారు.

## కాళేశ్వర క్షేత్రంలో దుకాణదారులు రోడ్లను ఆక్రమించవద్దు

- **వ్యాపారస్తులు గ్రామపంచాయతీ లైసెన్స్ తీసుకోవాలి**



**. మహదేవపూర్ మే 8, ( నినాదం న్యూస్ ):** ఈనెల 15 నుండి కాలేశ్వరం క్షేత్రంలో జరిగే సరస్వతి పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు చోటు చేసుకోకుండా సౌకర్యాలు కల్పించబడుతున్నాయని దుకాణదారులు వ్యాపారస్తులు రోడ్లను ఆక్రమించి భక్తులకు ఇబ్బంది కలిగించకూడదని ఎంపీడీవో, తహసిల్దార్, మెడికల్ ఆఫీసర్, స్టేషన్ హౌస్ ఆఫీసర్లు ఒక సంయుక్త ప్రకటన చేశారు. ఈ సందర్భంగా ఆయా శాఖల అధికారులు కాళేశ్వర క్షేత్రంలో రోడ్లను ఆక్రమించి పందిర్లు మరియు ఇతర సామాన్లు రోడ్లపై వేస్తూ రోడ్లపై వెళ్లే వాహనదారులకు పాదచారులకు ఇబ్బంది కలిగిస్తున్నట్టు పరిశీలించడం జరిగింది అని వారు తెలిపారు. కొత్తగా ఏర్పాటు చేయబోవు దుకాణాలు ప్రస్తుతం నిర్వహిస్తున్న దుకాణాలు గ్రామపంచాయతీ అనుమతి మరియు లైసెన్స్ లేకుండా వ్యాపారాలు నిర్వహించరాదని తప్పనిసరిగా లైసెన్స్ తీసుకోవాలని దుకాణాలలో నుండి వచ్చే వ్యర్థాలను రోడ్లపై విచ్చలవిడిగా వేయకూడదని అంతేకాకుండా ప్లాస్టిక్ పాలిథిన్ సంచులు అమ్మకం వాడకంపై నిషేధం అమల్లో ఉన్నందున వీటిని ఎవరైనా అమ్మినా లేదా వాడిన పంచాయతీరాజ్ చట్టాన్ని అనుసరించి జరిమానా విధిస్తామని దుకాణదారులకు హెచ్చరించారు. పుణ్యస్నానాలు ఆచరించే భక్తులకు హోటల్లోని ఆహార పదార్థాలు మరియు హోటల్ రూముల రేట్ల నియంత్రణ కోసం విజిలెన్స్ టీం ఏర్పాటు చేయాల్సిందిగా దేవాదాయ శాఖ కమిషనర్ ఆదేశించారని హోటల్ యజమానులు, దుకాణదారులతో సమావేశం ఏర్పాటు చేస్తామని వారు తెలిపారు. కాళేశ్వరం ప్రజలు ప్రజాప్రతినిధులు వ్యాపారస్తులు ప్రభుత్వానికి సహకరించి సరస్వతి పుష్కరాలను విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటేశ్వర్లు, డిప్యూటీ తహసిల్దార్ కృష్ణ, ఎంపీవో ప్రసాద్, తో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

# పాకిస్తాన్‌కు ఇదే సరైన గుణపాఠం

- **శత్రుసేనలపై భారత సైన్యం వీరోచిత పోరాటం**
- **త్రివిధ దళాల ధైర్యసాహసాలతో భారత్ గర్విస్తుంది**
- **వైమానిక దళంలో పని చేసిన అనుభవం నాది**
- **యుద్ధ విమానాలలో పైలట్ గా విధులు నిర్వర్తించా**
- **కెప్టెన్ ఎన్.ఉత్తమ్‌కుమార్ రెడ్డి**





**.కోదాద,మే 8 (నినాదం న్యూస్):** ఆపరేషన్ సిందూర్ పేరుతో భారత్ సైన్యం చేస్తున్న పోరాటం అనన్యాసమాన్యమైనదని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.గురువారం మద్యాహ్నం కోదాడలో ఓ ప్రైవేట్ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన అనంతరం మీడియాతో మాట్లాడారు.భారత ప్రభుత్వం,దేశ ప్రజల లక్ష్యసాధన కోసం త్రివిధ దళాలు పాకిస్తాన్ లో,పాక్ ఆక్రమిత కాశ్మీర్ లో శత్రుసేనలకు చెందిన తొమ్మిది స్థావరాలపై చేసిన దాడులు విజయవంతం కావడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.ప్రేరేపిత తీవ్రవాదాన్ని తుదముట్టించే ప్రక్రియలో త్రివిధ దళాలు చూపిన ధైర్య సాహసాలను చూసి దేశం గర్విస్తుందని ఆయన కొనియాడారు.భారత వైమానికదళంలో పనిచేసిన అనుభవం తనకుందని,అందులో యుద్ధ విమానాల పైలట్ గా యుద్ధ సమయంలో పనిచేసిన అనుభవాన్ని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఈ సందర్భంగా గుర్తు చేశారు.ఆ అనుభవంతో చెబుతున్నా పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్గవాదాన్ని అణిచివేసేందుకు గాను త్రివిధ దళాలు సమర్ధవంతంగా, ఎంతో చాక చక్యంగా శత్రు శిబిరాలపై దాడులు జరిపి పాకిస్థాన్ కు సరైన గుణపాఠం నేర్పారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వ్యాఖ్యానించారు.

## ఇసుక లారీ ఢీకొని వ్యక్తి మృతి

**.జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, మే 8(నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై ఇసుక లారీ ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టిన ప్రమాదంలో వ్యక్తి మృతి చెందాడు. స్థానికులు కథనం ప్రకారం.. కాటారం మండలం ధన్వాడ గ్రామానికి చెందిన తులసగారి రాజలింగు(55) అనే వ్యక్తి తన ద్విచక్రవాహనంపై వ్యక్తిగత పనుల నిమిత్తం కొత్తపల్లికి వెళ్లి తిరిగి వస్తున్న క్రమంలో చింతకాని మలుపు వద్ద రాజలింగు ప్రయాణిస్తున్న ద్విచక్రవాహనాన్ని ఎదురుగా వస్తున్న ఇసుక లారీ అదుపు తప్పి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో రాజలింగు తలకు తీవ్ర గాయమై అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని వివరాలు సేకరించారు. ఇసుక లారీ నిత్యం ప్రమాదాలు జరుగుతున్నా అధికారులు పట్టించుకోవడంలేదని మృతుడి కుటుంబసభ్యులు నిరసన వ్యక్తం చేశారు.ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## సిపిఐ మండల ప్రధాన కార్యదర్శిగా ఎర్ర సాని రవి



**కోదాడ (అనంతగిరి), మే 8(నినాదం న్యూస్):** సిపిఐ పార్టీ అనంతగిరి మండల ప్రధాన కార్యదర్శి గా అనంతగిరి గ్రామానికి చెందిన ఎర్ర సాని రవి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గత మూడు సంవత్సరాలుగా ఏఐటీసీ మండల ప్రధాన కార్యదర్శిగా కొనసాగుతున్న రవి బుధవారం అనంతగిరి మండల పరిధిలోని బొజ్జగూడెం తండా గ్రామంలో జరిగిన మండల మహాసభలలో పార్టీ ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైనారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ.... ఎన్నికకు సహకరించిన జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బద్దం కృష్ణారెడ్డి, మండలంలోని వివిధ గ్రామాల పార్టీ ప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు. తనకు ఇచ్చిన పదవికి పూర్తిస్థాయిలో న్యాయం చేస్తానన్నారు. మండల వ్యాప్తంగా ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతామన్నారు. ఎన్ని పార్టీలు వచ్చిన ప్రజల పక్షాన పోరాడేది ప్రశ్నించేది ఒక కమ్యూనిస్టు పార్టీ మాత్రమే అన్నారు. ఈ సందర్భంగా రవి ని పార్టీ ప్రతినిధులు అభినందించారు.

## 20న నిర్వహించే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి



**నర్సంపేట, మే 8(నినాదం):** మే 20 తేదీన జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని రైతు వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఈరోజు నర్సంపేటలో గ్రీన్ రిసార్ట్స్ లో జిల్లా సదస్సు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు నమిల్ల స్వామి సిఐటి జిల్లా అధ్యక్షులు మాలోత్ సాగర్ తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు పుచ్చకాయల కృష్ణారెడ్డి అధ్యక్షతన నిర్వహించడంగురువారం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడు శోభన్, సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి కాసు మాదవి మాట్లాడుతూ మే 20 నా కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్పొరేట్ అనుకూల రైతు కార్మిక వ్యవసాయ కార్మిక విధానాలను నిరసిస్తూ జాతీయ కార్మిక సంఘాలు, సంయుక్త కిసాన్ మోర్చా ఈ సమ్మెకు పిలుపునిచ్చాయన్నారు.కేంద్రంలోని బిజెపి ఎన్డీఏ ప్రభుత్వం నిసిగ్గుగా ప్రజా వ్యతిరేకమైన విధానాలను అవలంబిస్తున్నదన్నారు.ప్రజలను మతం ముసుగులో ముంచి ప్రజలపై అధిక బారాలు మోపుతున్నదని విమర్శించారు. కార్మికులు అనేక సంవత్సరాలుగా పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కాలరాచిందన్నారు.పెట్టుబడిదారులకు అనుకూలంగా నాలుగు లేబర్ కోడలను తీసుకొచ్చిందని,వెంటనే లేబర్ కోడులను విరమించుకోవాలని లేనిచో ప్రభుత్వము ప్రజా అగ్రహాన్ని చవిచూడాల్సి వస్తుందని హెచ్చరించారు. అదేవిధంగా వ్యవసాయం ఈరోజు దేశంలో తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయిందని, నేడు యువత నష్టాల్లో ఉన్న వ్యవసాయం చేయడానికి ముందుకు రావడంలేదని అన్నారు. స్వామినాథన్ కమిషన్ సిఫారసులకు అనుగుణంగా వ్యవసాయ రంగంలో సంస్కరణలు తీసుకొచ్చి వ్యవసాయ ఉత్పత్తులకు గిట్టుబాటు ధర చట్టం పార్లమెంట్లో చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా గ్రామీణ పేదలను ఎంతో కొంత ఆదుకుంటున్నా ఉపాధి హామీ చట్టానికి రోజురోజుకు నిధులు కోత పెడుతూ పని దినాలు తగ్గిస్తున్నదన్నారు.గ్రామీణ పేదల ఆదాయాలలో కోతపడుతుందని అన్నారు. అందువలన ఈ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ చేస్తున్న మే 20 సార్వత్రిక సమ్మెను పారిశ్రామిక కార్మికులు, అసంఘటిత కార్మికులు, రైతాంగము, వ్యవసాయ కూలీలు, సమస్త పేద ప్రజానీకం పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి చాగంటి వెంకటయ్య,రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఈసంపెల్లి బాబు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి భూక్య సమ్మయ్య, ఐద్వా జిల్లా కార్యదర్శి నలిగంటి రత్నమాల,సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి, ప్రజాసంఘాల జిల్లా నాయకులు కొరబోయిన కుమారస్వామి, ముంజాల సాయిలు హన్మకొండ శ్రీధర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## మంచినీరు.. డ్రైనేజీ సమస్యలను త్వరగా పరిష్కరించండి : కార్పొరేటర్



**నాచారం, మే 8 ( నినాదం న్యూస్ ) :** నాచారం డివిజన్ లో డ్రైనే జీలు మంచినీటి సరఫరాకు సంబంధించి జల మండలి మేనే జర్ సిరాజ్ తో కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ సమీక్ష నిర్వహిం చడం జరిగింది. టెండర్ లైన పను లు త్వరి తగతిన ప్రారం భమ య్యేలా చూడాలని తెలి యజేశారు. కార్పొరేటర్ కొన్ని ప్రతిపాదనలు సూచించడం జరిగింది. అన్నపూర్ణ కాలనీలో ప్రజా సమస్యలతో కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారు తక్షణమే ప్రజా సమస్యను పరిష్కరించాల్సిందిగా కార్పొరేటర్ కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో బారాసా రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్, సివరేజ్ సూపర్వైజర్ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె వాల్ పోస్టర్ విడుదల




**కొడంగల్ మే, 08 (నినాదం న్యూస్) :** ఈనెల 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె కు రాష్ట్రం లోని కార్మికులందరూ తరలి రావాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు బుస చంద్రయ్య పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కోడంగల్ లో మున్సిపల్ కార్మికుల చేత వాల్ పోస్టర్ విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేకంగా పనిచేస్తుందని కార్మికుల హక్కులను కాలరాసేందుకు నాలుగు లేబర్ కోడ్ లను అమలు చేసేందుకు ప్రయత్నిస్తుందని తప్పుపట్టారు. కార్మికులు కర్షకుల హక్కుల సాధన కోసం దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెకు కొడంగల్ నియోజకవర్గం పరిధిలోని కార్మిక కర్షకులు అందరూ తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో కొడంగల్ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు పకీరప్ప, ఉపాధ్యక్షులు మొగులప్ప, కార్యదర్శి రమేష్, సహాయ కార్యదర్శిలు మహేష్, వెంకటలక్ష్మి, సుగుణమ్మ, విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు

## రక్తదానం చేద్దాం.. తల సేమియా రోగుల ప్రాణాలను రక్షిద్దాం

- టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సొంటి రెడ్డి పున్నారెడ్డి



**కుత్బుల్లాపూర్, మే 8 (నినాదం న్యూస్) :** అని తెలియజేసిన. శ్రీ ఎస్ పి ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ అండ్ చైర్మన్ ,టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు లిసొంటిరెడ్డి పున్నారెడ్డి గారు. భారతదేశంలో దాదాపుగా 145 కోట్ల జనాభాలో మూడు కోట్ల యాభై లక్షల మందికి పైగా తలసేమియా వ్యాధి బారినపడ్డారని టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్.పి.ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ అండ్ చైర్మన్ సొంటి రెడ్డి పున్నారెడ్డి తెలిపారు. తలసేమియా వ్యాధి తీవ్రత ఎక్కువగా ఉన్న వారికి శరీరంలో ఎర్రరక్తకణాల సంఖ్యను పెంచడానికి 15 నుంచి 20 రోజులకు ఒక్కసారి రక్తం ఎక్కిస్తారు. తలసేమియా రోగులకు తరచూ రక్తం ఎక్కించాల్సిన అవసరం ఉన్నది కాబట్టి ఒక మనిషి రక్తం ఇస్తేనే మరో మనిషికి అందించడం సాధ్యమవు తుంది. అందు వల్ల రక్తదానం పై ప్రజల్లో అవగాహన పెరగాలి. ఆరోగ్యంగా ఉన్న మనిషి ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తం ఇవ్వడం వలన కొత్త రక్తం ఏర్పడడంతోపాటు ఆ వ్యక్తి సంపూర్ణ ఆరోగ్యంగా జీవిస్తాడని సొంటి రెడ్డి పున్నారెడ్డి పేర్కొన్నారు. రక్తదానం చేద్దాం,తల సేమియా రోగుల ప్రాణాల ను రక్షిద్దాం అని గతంలో కూడా ఎస్ పి ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా రక్తదాన కార్యక్రమాలను నిర్వహించి తల సేమియా వ్యాధిగ్రస్తులకు అందించడం జరిగిందని ఆయన వివరించారు. రాబోయే రోజుల్లో కూడా ట్రస్టు ద్వారా ముందుకు తీసుకువెళ్తామని తెలిపారు.

## వైశాఖ శుద్ధి ఏకాదశి పర్వదినం సందర్భంగా చందన కాపు అభిషేకం



**అల్వాల్, మే 8 (నినాదం న్యూస్) :** వైశాఖ శుద్ధ ఏకాదశి పర్వదినం సందర్భంగా ఆనంద్ బాగ్ శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామివారికి చందన కాపు సేవను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు ముడుంబై వేంకట రమణ చార్యులు, అర్చకులు తులసి వేంకట రమణ చార్యులు ముందుగా ఉదయం విశ్వక్సేన ఆరాధన, శతఘర కళాశాల పూజ, కుంభ ప్రదక్షిణ, శిఖర సంప్రోక్షణ అనంతరం శ్రీవారికి శతఘరభిషేకం, 108 గోక్షీరం, సుగంధద్రవ్యాలు, వివిధ రకాల పుష్పాలతో అభిషేకం తరువాత చందన కాపు సేవలో చందనా లంకృతుడై ఆనంద్ బాగ్ ఆనంద నిలయుడు కన్నులకు నయానందంగా భక్తులను అనుగ్రహిస్తూ దర్శనం భాగ్యం కలిగించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు ముడుంబై వెంకట రమణ చార్యులు మాట్లాడుతూ ఈ వైశాఖ మాసంలో ఎండ తీవ్రతలో స్వామివారికి చల్లదనం కొరకు ఈ చందన సేవను నిర్వహిస్తాము, మన ఆలయంలో ఈ సేవను భక్తుల సమక్షంలో ప్రతిఏటా అంగరంగ వైభవంగా చేస్తున్నాము అని అన్నారు. ఈ పూజా కార్యక్రమానికి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని సేవించుకున్నారు.

## మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి మృతి

- నివాళులర్పించిన నాయకులు



**నాచారం, మే8 (నినాదం న్యూస్ ) :** మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి మృతి నివాళులు అర్పించిన వివిధ పార్టీల నాయకులు. ఉప్పల్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే బండారి రాజిరెడ్డి పార్థివ దేహానికి పూలమాలు వేసి నివాళులు అర్పించిన మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి.నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్. కాప్రా మున్సిపల్ చైర్మన్, ఉప్పల్ నియోజవర్గ ఎమ్మెల్యే, టిటిడి బోర్డు సభ్యులుగా ప్రజలకు ఎన్నో సేవలు అందించిన బండారి రాజిరెడ్డి మృతి తీరని లోటు అని నాయకులు తెలిపారు. ఉప్పల్ నియోజకవర్గంను ఎంతో అభివృద్ధి పరిచి, పార్టీలకు అతీతంగా ప్రజలందరికీ సేవలు అందించారు అని కొనియాడారు.

## ఆరోగ్యకరమైన జీవనశైలికి ఆయుర్వేద వైద్యం ఎంతో అవసరం : అజయ్ మిశ్రా రిటైర్డ్ ఐఏఎస్



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం న్యూస్) :** ఆయుర్వే దం మన సంప్రదాయ వైద్యమని, ఆరోగ్యకరమైన జీవనశైలికి ఒక సమగ్రమైన, సరళమైన వైద్య విధానాన్ని సూచిస్తుందని, ఆరోగ్యకరమైన జీవనశైలికి ఆయుర్వేద వైద్యం ఎంతో అవసరం అని రిటైర్డ్ ఐఏఎస్ అజయ్ మిశ్రా తెలిపారు. గురువారం నల్లగండ్లలో నూతనంగా ఏర్పాటు చేసిన ఇందు ఆయుర్వేద హాస్పి టల్ ప్రారంభోత్సవానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై హాస్పిటల్ వైద్య సిబ్బందితో కలిసి ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన ప్రాచీన వైద్య చికిత్సలో ఎంతో ప్రసిద్ధిగాంచిన ఆయుర్వేద హాస్పిటల్ ను అందరికీ అందుబాటులో ఉండేలా నల్లగండ్లలో ప్రారంభించడం సంతోషంగా ఉందన్నారు. ఆయుర్వేదం మన సంప్రదాయ చికిత్స, దీని ద్వారా ఎలాంటి దుష్ప్రభావాలు ఉండవన్నారు. ఎంతోకాలంగా ఆయుర్వేద చికిత్స విధానాలను అనుసరిస్తున్నానని, తద్వారా 35 ఏళ్ల పాటు ఎలాంటి సమస్యలు లేకుండా ప్రభుత్వానికి సేవలందించానన్నారు. మానసిక, శారీరక రుగ్మతలతో పాటు దీర్ఘకాలిక రోగాలకు సైతం మెరుగైన వైద్య చికిత్సలో ఆయుర్వేదంలో అందుబాటులో ఉన్నాయని వైద్యులు ప్రదీప్ నోరి అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ కాంగ్రెస్ కమిటీ చైర్మన్ పవన్ మల్లాడి, డాక్టర్ వంశీధర్ అల్లం, డాక్టర్ సుష్మ తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు సీఎంఆర్ఆఫ్ చెక్కులు పంపిణి చేసిన మాజీ ఎమ్మెల్యే




**కుత్బుల్లాపూర్, మే 8 (నినాదం న్యూస్) :** కుత్బుల్లాపూర్ నియోజ కవర్గం గాజులరామారం పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ఇటీవల అనారోగ్య పరిస్థితులతో ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేద బాధితులకు సీఎం ఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. అందులో భాగంగా చౌదరిగారి కృష్ణవేణి కి రూ.49వేలు, వెలుగలా పుష్ప మ్మ కు రూ.60వేలు, ఈరప్ప పంచల్ కు రూ.60వేలు, పల్లపు రేణుకకు రూ.60వేల సిఎంఆర్ఎఫ్ మంజూరి పత్రాలను పంపిణి చేశారు. అనంతరం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గం ప్రజల ను కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకొని పలు ఆహ్వానాలు వినతి పత్రాలను స్వీకరించి సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ సిఎం సహాయనిధి పేద, మధ్యతరగతి ప్రజలకు కొండంత అండగా మారిందాన్నారు. ప్రజా ప్రభుత్వంలో ప్రైవేట్ ఆసుపత్రులకు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రులలో కార్పొరేట్ వైద్యం అందు తుందన్నారు. పేద,మధ్యతరగతి ప్రజలకు ఆసుపత్రలో మెరుగైన వైద్యం నిమిత్తం కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి పథకం ద్వారా మంజూరైన ఎల్ ఓ సి పత్రాలను ను అందజేస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ ప్రజా ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు సూచించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజలు, సంక్షేమ సంఘాల నాయకులు, మహిళా సంఘాలు, ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## మే 20న దేశ వ్యాపిత కార్మికుల సమ్మె సైరన్

- లేబర్ కోడ్స్ రద్దు, కనీస వేతనం, రిటైర్మెంట్ పెన్షన్, ఆశా వర్కర్లను కార్మికులుగా గుర్తించాలని కార్మిక సంఘాల డిమాండ్స్



**మేడ్చల్ మల్కాజిగిరి, మే8 (నినాదం న్యూస్):** శతాబ్ది కాలం నుంచి కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను సవరించి, రద్దుచేసి యజమానులు అనుకూలంగా బిజెపి నాయకత్వంలోని ఎన్ డి ఎ ప్రభుత్వం తెస్తున్న నాలుగు లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలి, కలిస వేతనం26000 ఇవ్వాలని రిటైర్మెంట్ బెనిఫిట్ పెన్షన్ నెలకి 10,000 ఇవ్వాలని కోరుతూ మే 20న జరిగే సమ్మెలో ఆశా కార్యకర్తలు అందరూ కూడా పాల్గొనబోతున్నట్లు కీసర పిహెచ్సి వైద్య అధికారి కి గురువారం రోజు ఆశలు సమ్మె నోటీసు అందజేశారు. ఈ సందర్భంగా ఆశ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎం రేవతి కళ్యాణి మాట్లాడుతూ ఎనిమిది గంటల పని దినాన్ని 12 గంటలకు పొడిగించడం, సంఘం పెట్టుకొని సంఘటితంగా పోరాడే రాజ్యాంగపు హక్కును కాదనడం తదితర అనేక కార్మిక వర్గానికి నష్టం కలిగించే నాలుగు కార్మిక కోడ్లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. మే 20న జరిగే దేశవ్యాప్త కార్మిక కర్షక జాతీయ సమ్మెల మేడ్చల్ జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో ఆశ కార్యకర్తలు నిరసన ప్రదర్శనలు చేయాలని కోరారు .ప్రభుత్వాల విధానాల వల్ల కార్మికులకు రైతులకు ప్రజలకు నష్టం కలిగిస్తే ఉద్యమించడమే మార్గం తప్ప మరొకటి లేదని తెలిపారు. లక్షల కోట్ల రూపాయలు బడా పెట్టుబడిదారులకు పారిశ్రకవేత్తలకు రునమాఫీలు ప్రకటిస్తున్న ప్రభుత్వాలు 24 గంటల పాటు వైద్య సదుపాయాలు ప్రజలకు అందిస్తున్న ఆశా కార్యకర్తలకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు .కార్మిక కర్షక సమ్మెతో నైనా ప్రభుత్వాలు దిగివచ్చి కార్మికులను కట్టు బానిసత్వంలోకి నెట్టే నాలుగు కార్మిక కోడ్లను వెంటనే రద్దు చేయాలని కార్మిక హక్కులను కాపాడాలని కోరారు .

## వైభవంగా శ్రీ వాసవి మాత నగరేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట

- జగద్గురు శంకరాచార్య పుష్పగిరి పీఠాధిపతి శ్రీ విద్యా శంకర భారతి మహాస్వామిచే ప్రాణప్రతిష్ట



**అల్వాల్, మే 8 (నినాదం న్యూస్) :** శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మాత, నగరేశ్వర స్వామి మూర్తులతో కొలువైన అల్వాల్ పట్టణం మహిమాన్విత క్షేత్రంగా విరాజిల్లుతుందని జగద్గురు పుష్పగిరి శంకరాచార్య మహాసంస్థాన పీఠాధిపతులు, శ్రీమత్పరహంస పరివ్రాజకాచర్య అనంత శ్రీవిభూషిత శ్రీ విద్యా శంకర భారతి మహాస్వామి అన్నారు. గురువారం అల్వాల్ పట్టణ పరిధి సాయిసూర్యనగర్, ఫెజ్ -2, మురళీకృష్ణ కాలనీ (వాసవిమాత టెంపుల్ రోడ్డు)లో వెలసిన శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి సమేత నగరేశ్వర స్వామి దేవాలయ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ప్రాణ ప్రతిష్ట చేశారు. ఆర్యవైశ్య సంఘం అల్వాల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన మరియు యాదాద్రి దేవాలయ ప్రధాన అర్చకులు, రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్ పర్సన్ కాల్వ సుజాత, మాజీ టూరిజం కార్పొరేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త విశిష్ట అతిథులుగా హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. సందర్భంగా అతిథులను శాలువాలతో నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. అనంతరం స్థలదాతలు, జీవిత సభ్యులు, ధర్మకర్తలకు, దాతలను, మోమెంటోలు అందజేసి, శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అల్వాల్ సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు సిరిపురం ఆనంద్ బాబు ప్రొద్దుటూరు నాగేశ్వరరావు, అమర శ్రీను, ఉప్పల రాంబాబు, గంగాధర్, జి జగ్గయ్య, పెద్ది రమేష్, గంగా రవికుమార్, మందమూల వీరేశం, ఆలయ ధర్మకర్తలు, జీవితకాల సభ్యులు, స్తలదాతలు, మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉక్కు పిడికిలితో ఉగ్రవాదాన్ని కూకటివేళ్ళతో పెకిలించాలి

- భారత మహిళల నుదుటిపై వీరతిలకంలా ఆపరేషన్ సిందూర్
- పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం న్యూస్) :** దేశమంతా ఒక్కటై ఉక్కు పిడికిలితో ఉగ్రవాదాన్ని కూకటి వేళ్ళతో పెకిలించాలని, ఆపరేషన్ సిందూర్ విజయాన్ని ప్రపంచానికి చాటి, భారత మహిళల నుదుటిపై వీరతిలకం దిద్దారని పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన బుధవారం మీడియాతో మాట్లాడుతూ ఉగ్ర దాడిలో భర్తలను కోల్పోయిన ప్రతీ మహిళ ప్రతీకారానికి చిహ్నంగా చేపట్టిన ఆపరేషన్ సింధూర్ విజయవంతంగా నిర్వహించిన ఇండియన్ ఆర్మీకి జోహార్లు అని, ఉగ్రవాదుల పహల్గామ్ దాడికి కౌంటర్ గా ఇండియన్ ఆర్మీ చేపట్టిన ఆపరేషన్ సింధూర్ విజయవంతం అయిన శుభ సందర్భంగా భారత సైన్యంకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. భారత సైన్యం ప్రదర్శించిన తన సైనిక పాటవనికి తాను గర్వపడుతున్నానని, భారతీయులుగా మనందరికీ ఎంతో గర్వకారణం అని తెలియచేసారు. భారత సాయుధ బలగాలు కొనసాగిస్తున్న ఆపరేషన్ సిందూర్‌కు పూర్తి స్థాయిలో మద్దతు ఇస్తున్నామని, పాకిస్తాన్, పాక్ ఆక్రమిత కాశ్మీర్ (పీఓకే)లోని ఉగ్రవాద కేంద్రాలపై భారత సైన్యం నిర్వహించిన నిర్దేశిత దాడులు దేశ ప్రజలందరినీ గర్వపడేలా చేశాయని పేర్కొన్నారు. ఈ సమయంలో ప్రతి పౌరుడు భారత సైనికులకు అండగా సంఘీభావంగా, ఐక్యంగా నిలబడాలని కోరారు. భారత సైన్యం ఎంత వీరోచితంగా దాడులు చేసిందో అంతే అప్రమత్తంగా వుండి దేశ రక్షణలో మేమెవరికి తీసిపోము అన్నట్టుగా వారికి శక్తి సామర్థ్యాలుండాలని భగవంతున్ని ప్రార్థిస్తున్నానని అన్నారు. ఒక భారతీయ పౌరుడిగా, నేను ముందుగా మన సాయుధ దళాలకు బలంగా అండగా నిలుస్తున్నాను. ఉగ్రవాద నిర్మూలన కోసం భారత సైన్యం చేపట్టిన ఈ ధైర్యవంతమైన చర్య దేశ భద్రతకు నిదర్శనం. ఈ దాడులు మన సైన్యం సామర్థ్యం, ధైర్యాన్ని ప్రపంచానికి స్పష్టంగా చాటాయి. మనమంతా ఒకే గొంతుకై, ఒకే స్వరం వినిపిద్దాం – జై హింద్!" అని పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ తెలియచేసారు. అదేవిధంగా తాజా పరిణామాల నేపథ్యంలో ప్రజలెవరూ భయభ్రాంతులకు గురికాకుండా, అప్రమత్తంగా ఉండాలని అయన విజ్ఞప్తి చేశారు. ఏవైనా అనుమానాస్పద విషయాలు కనిపిస్తే వెంటనే పోలీసు విభాగానికి సమాచారం అందించాలని సూచించారు.

## ఉగ్రవాద స్థావరాలను తుద ముట్టించడం హర్షనీయం

- జ్ఞానశీల ఏకత భారత్ ప్రత్యేకత
- మాజీ మేయర్ మేకల కావ్య ఆధ్వర్యంలో ర్యాలీ



**జవహర్ నగర్ మే 8 (నినాదం న్యూస్):** ఉగ్రవాద స్థావరాలపై భార త సైన్యం ఆపరేషన్ సింధూర్ పేరుతో తుద ముట్టించడం హర్షనీ యమని ప్రపంచ మానవాళి ఉగ్రవాదాన్ని సహించదని ఉగ్రవాదం అంతం కావాల్సిందేనని మాజీ మేయర్ మేకల కావ్య అన్నారు. ఆపరేషన్ సింధూర్ కు మద్దతుగా బి ఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ మేయర్ కావ్య ఆధ్వర్యంలో గురువారం జవ హర్ నగర్ కార్పొరేషన్ పరిధిలోని సీఎంఆర్ హాస్పిటల్ నుంచి అంబేద్కర్ ప్రధాన చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కావ్య మాట్లాడుతూ ఉన్మాదుల దాడి మహిళలకు కన్నీటి మిగిల్చితే ప్రతీకారంగా భారత్ నారిశక్తితో బదిలీ ఇవ్వడం దేశ ప్రజల సంతోషం వ్యక్తం చేశారని అన్నారు. పాకిస్తాన్ ఉగ్రవాద శిబిరాలు నాశనం చేసేందుకు కేంద్రం చేపట్టిన దాడులు సరైనవేనని భవిష్యత్తులో మన దేశం వైపు కన్నెత్తి చూడాలన్న శత్రువులు భయపడాలని పేర్కొన్నారు. ఆపరేషన్ సింధూర్ తో పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్లోని తొమ్మిది ఉగ్రవాద స్థావరాలపై భారత్ చేయడం అభినందనీయమని ఈ దాడిలో ఉగ్రవాదులు సుమారుగా 100 మంది వరకు చనిపోయిన విషయం భారత్ పరాక్రమానికి ప్రతీక అని తెలిపారు. ఆపరేషన్ సింధూర్ కు సంబంధించి కేంద్రం నిర్వహించిన ప్రెస్ మీట్ లో ఇద్దరు మహిళలు ఒకరు ఆర్మీ కల్నల్ సోఫియా ఖురేషి, మరొక మహిళా మణి వింగ్ కమాండర్ వ్యోమికా సింగ్ లాంటి మహిళా మణులు ఉండడం నారీ లోకానికి గర్వకారణం అని తెలిపారు. వారిద్దరి తెగువ భారతదేశాన్ని పతాక శీర్షిక నిలబట్టిందని తెలిపారు. అనంతరం భారత సైన్యానికి మద్దతు పలుకుతూ భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు మేక లలిత యాదవ్, సంగీత రాజశేఖర్, బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు కొండల్ ముదిరాజ్, వర్కింగ్ ప్రెసిడెంట్ సుధాకర్ చారి,సోషల్ మీడియా కన్వీనర్ అహ్మద్ పాషా, నాయకులు మల్లేష్, కాసిం, సిద్దులు యాదవ్, శోభ, సంధ్యా, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పేద ప్రజలకు సీఎం సహాయనిధి వరం



**అల్వాల్, మే 8 (నినాదం న్యూస్) :** ముఖ్యమంత్రి సహాయ నిధి కొరకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు మంజూరైన చెక్కులు మీనాక్షి 60000, జ్ఞానేశ్వర్ 28000, రవీందర్ 19500 , మహేష్ సింగ్ 18000 చెక్కులను మల్కాజ్ గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు జెఎసి వెంకన్న, అమీనుద్దీన్, శోభన్ ,దినేష్, నర్సింగ్ రావు, పాల్గొన్నారు.

## శరగడం నర్సింగ రావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కోలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్, మే 8 (నినాదం న్యూస్) :** టీపీసీసీ లేబర్ సెల్ రాష్ట్ర కార్యదర్శి శరగడం నర్సింగ రావు జన్మదిన వేడుకలు కుటుంబ సభ్యులు ఆత్మీయులు అభిమానులు స్నేహితుల మధ్య ఘనంగా నిర్వహించారు. శరగడం నర్సింగరావు జన్మదిన వేడుకల సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిసి ఆశీస్సులు తీసుకున్నారు. అనంతరం కొలను హనుమంత రెడ్డి శెరగడము నర్సింగారావును శాల్వాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి కృషి

- ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి




**అల్వాల్, మే8 (నినాదం న్యూస్) :** ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అల్వాల్ సర్కిల్ ఇందిరాగాంధీ విగ్రహం వద్ద జంక్షన్ అభివృద్ధి పనుల కొరకు ఇంజనీరింగ్ అధికారులు, విద్యుత్ సంబంధిత అధికారులు, ట్రాఫిక్ పోలీసులు, హార్టికల్చర్ ,వివిధ శాఖల అధికారులు , స్థానిక కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ తో జాయింట్ ఇన్స్పెక్షన్ చేశారుఅధికారులు సమన్వయంతో పనిచేసి అల్వాల్ జంక్షన్ అభివృద్ధి పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. ఈ యొక్క కార్యక్రమంలో జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ అధికారులు ఈఈ శ్రీకాంతీ, డి ఈ రఘు , ఎ ఈ రవళి, జలమండలి జనరల్ మేనేజర్ సునీల్ ట్రాన్స్మిషన్ మేనేజర్ కృష్ణమాచారి, రమేష్, ఎలక్ట్రికల్ డి ఈ సుబ్బారెడ్డి, ఏడిఈ రామాచారి 33%ఖఎ% డి ఈ సునీల్, బిఎస్ఎన్ఎల్ డి. ఈ. చంద్రశేఖర్, ఏం హెచ్ వో రజిని, ట్రాఫిక్ పోలీస్ ఎస్సై నవీన్ రెడ్డి,హార్టికల్చర్ ప్రవీణ, స్ట్రీట్ లైట్స్ స్రవంతి, మాజీ ఎంబీసీ చైర్మన్ నందికంటి శ్రీధర్, బిఆర్ఎస్ నాయకులు డోలీ రమేష్, అనిల్ కిషోర్ గౌడ్, లక్ష్మణ్, శోభన్, పరమేష్ శ్రీనివాస్, అరుణ్,సురేష్ , శరణ్ గిరి, స్థానిక కాలనీవాసులు బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శేరిలింగంపల్లి నియోజకవర్గం దశా దిశా మార్చేందుకు కృషి : జగదీశ్వర్ గౌడ్



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, ( నినాదం న్యూస్ ) :** అటు సంక్షేమం ఇటు అభివృద్ధి రెండు పగ్గాలను ఒకే చేత్తో పట్టుకొని ప్రభుత్వాన్ని జనరంజకంగా పాలిస్తూ, శేరిలింగంపల్లి నియోజకవర్గం దశా దిశా మార్చేందుకు ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి, ఇంచార్జ్ మంత్రుల నాయకత్వంలో యుద్ధ ప్రాతిపదికన పనిచేస్తోందని శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యులు వి జగదీశ్వర్ గౌడ్ అన్నారు. గురువారం జగదీశ్వర్ గౌడ్ గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యాలయంలో చీఫ్ ఇంజనీర్ సహదేవ్ రత్నాకర్ తో కలిసి శేరిలింగంపల్లి నియోజకవర్గ పరిధిలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై, విద్యుత్ దీపాల నిర్వహణ కొత్త లైట్ ల ఏర్పాటు పై ముఖ్యంగా హఫీజ్పేట్ డివిజన్ పరిధిలోని మంజీరా పైప్ లైన్ రోడ్డు పనులపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అభివృద్ధి పనులను వేగవంతంగా సకాలంలో పూర్తి చేయడం, వీధి దీపాల సమస్యలను పరిష్కరించడం వంటి కీలక అంశాలను కూడా సమావేశంలో ప్రస్తావించారు. గ్రేటర్ హైదరాబాద్ కమీషనర్ గా బాధ్యతలు స్వీకరించిన కమీషనర్, స్టాండింగ్ కమిటీ దృష్టికి ఈ విషయాలను చర్చించాలని కూడా ప్రణాళిక వేస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు అభిషేక్ గౌడ్, ఎలక్ట్రికల్ ఎస్సీ మమతా తదితరులు ఉన్నారు.

# సాధాసీదాగా ఎమ్మెల్యే గంగుల కమలాకర్ జన్మదిన వేడుకలు



**కరీంనగర్, మే 8(నినాదం న్యూస్) :** ఎమ్మెల్యే గంగుల కమలాకర్ జన్మదిన వేడుకలు కరీంనగర్ లో సాధాసీదాగా జరిగాయి. ఉగ్రవాదంపై పోరులో భాగంగా చేపట్టిన ఆపరేషన్ సిందూర్ సైనిక చర్యకు సంఘీభావంగా తన జన్మదిన వేడుకలకు బదులు సామాజిక కార్యక్రమాలు నిర్వహించాలని గంగుల కమలాకర్ పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో గంగుల కమలాకర్ యువత విభాగం సభ్యుల తో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో సుమారు వంద మంది జీకే యూత్ సభ్యుల తో పాటు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రొడ్డవేణి మధు, మాజీ కొత్తపల్లి మున్సిపల్ చైర్మన్ రుద్ర రాజు ఎమ్మెల్యే వ్యక్తిగత సహాయకులు అయిత కిషన్ ప్రసాద్ లు ఇందులో పాల్గొని రక్తదానం చేశారు. ఉగ్రవాద నిర్మూలనలో ప్రభుత్వానికి అండగా నిలవాలని తమ అధినేత కేసీఆర్ సూచనలు, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ ఆదేశాల మేరకు రక్తదానం నిర్వహించామని జీకే యూత్ నేతలు తెలిపారు. సేకరించిన రక్తాన్ని ఆపరేషన్ సిందూర్ సైనిక సహాయార్థం పంపిస్తామన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ రొడ్డవేణి మధు, మాజీ కొత్తపల్లి మున్సిపల్ చైర్మన్ రుద్ర రాజు, మాజీ కార్పొరేటర్ బోనాల శ్రీకాంత్, ఎమ్మెల్యే వ్యక్తిగత సహాయకులు కిషన్ ప్రసాద్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కలర్ సత్తన్న, యువత అధ్యక్షులు మొగిలోజు వెంకట్, జీకే యూత్ ప్రధాన కార్యదర్శి పొన్నం రాజు గౌడ్, బి ఆర్ ఎస్ పార్టీ కరీంనగర్ నియోజకవర్గ యువత ప్రధాన కార్యదర్శి గంగాధర చందు, కరీంనగర్ పట్టణ మైనారిటీ శాఖ అధ్యక్షులు మీర్ షౌకత్ అలీ, కరీంనగర్ అసెంబ్లీ మైనారిటీ యువత అధ్యక్షులు నవాజ్ హుసేన్, జి కె యూత్ సభ్యులు బోనాల శ్రవణ్, క్రిపాల్ సింగ్, ప్రశాంత్ గౌడ్, సంతు శ్రావణ్, తాటి పవన్, పూసల శ్రీకాంత్, మేచినేని పవన్ కుమార్, జీవ్వాజి హరికృష్ణ, చేట్లోజ శ్రీనివాస్, కాకుల మర్రి వరుణ్ రావు, మంతిని కిరణ్, పబ్బతి శ్రీనివాస్ రెడ్డి, అరుణ్ రావు, తమ్మి శెట్టి సాయి, నబియా, హనీఫ్, ఎమ్మెల్యే వ్యక్తిగత సిబ్బంది వినీత్ రెడ్డి. తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలు

- కేక్ కట్ చేసి మజ్జిగ పాకెట్ల పంపిణీ
- హాజరైన సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి



**కరీంనగర్, మే 8(నినాదం న్యూస్) :** కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కొరివి అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో స్థానిక మంచిర్యాల చౌరస్తాలో తెలంగాణ రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కరీంనగర్ కాంగ్రెస్ అధ్యక్షులు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి హాజరై కేక్ కట్ చేసి మజ్జిగ పాకెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, మంత్రి పొన్నం ప్రభాకర్ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు ఎన్నో జరుపుకోవాలని ఆ భగవంతున్ని కోరుకుంటున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షులు బానోతు శ్రవణ్ నాయక్, ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వెన్న రాజ మల్లయ్య ఎస్సీ సెల్ కన్వీనర్లు జీడి రమేష్, జుంజుపల్లి వివేక్ కాంగ్రెస్ నాయకులు కాడె శంకర్, దండి రవీందర్, మేడి అంజయ్య, అస్తపురం రమేష్, గాలి అనిల్, పెద్దిగారి తిరుపతి, కొట్టే ప్రభాకర్, షబానా హనీఫ్, కీర్తి కుమార్ పాల్గొన్నారు.

## అట్టహాసంగా మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలు



**జమ్మికుంట, మే 8 (నినాదం న్యూస్) :** రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ జన్మదిన వేడుకలను జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తాలో పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో అట్టహాసంగా నిర్వహించారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సుంకరి రమేష్ ఆధ్వర్యంలో మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ జన్మదిన వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సుంకరి రమేష్ మాట్లాడుతూ, బీసీ ముద్దుబిడ్డ తెలంగాణ ఉద్యమ నేత మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టడం జరిగిందని ఆయన తెలిపారు. విద్యార్థి సంఘ నాయకుడిగా తన ప్రస్థానాన్ని మొదలుపెట్టిన పొన్నం ప్రభాకర్ గౌడ్ ఎమ్మెల్యేగా ఎంపీగా మంత్రిగా కాంగ్రెస్ పార్టీలో విశిష్ట సేవలందిస్తూ పని చేస్తున్నారని భవిష్యత్తులో కూడా ఆయన మరిన్ని ఉన్నతమైన పదవులు పొందాలని ఆ భగవంతుడి ఆశీస్సులతో ఆయన నిండు నూరేళ్లు వర్ధిల్లాలని భగవంతుడిని ప్రార్థించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ మహిళా అధ్యక్షురాలు పూదరి రేణుక శివకుమార్ గౌడ్ జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పర్లపల్లి నాగరాజు సాయిని రవి కాంగ్రెస్ నేతలు వాసన రామస్వామి కల్వల సదాశివరెడ్డి తదితరులు పాల్గొన్నారు

## వీరభద్ర స్వామి ఆశీస్సులతో పొన్నం నిండు నూరేళ్లు వర్ధిల్లాలి

- మంత్రి పొన్నంకు శుభాకాంక్షలు తెలిపిన ఏఎంసీ వైస్ చైర్మన్

**జమ్మికుంట, మే 8 (నినాదం న్యూస్) :** కొత్తకొండ వీరభద్ర స్వామి ఆశీస్సులతో మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ నిండు నూరేళ్ళ ఆయురారోగ్యాలతో జీవించాలని ఆ భగవంతుని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి తెలిపారు. గురువారం పొన్నం ప్రభాకర్ గౌడ్ జన్మదినాన్ని పురస్కరించుకొని కొత్తకొండ వీరభద్ర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి అక్కడే మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపినట్లు సతీష్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా సతీష్ రెడ్డి మాట్లాడుతూ, ఒక విద్యార్థి సంఘం నాయకుడిగా తన రాజకీయ ప్రస్థానాన్ని మొదలుపెట్టిన ప్రభాకర్ గౌడ్ అంచలంచలుగా పార్టీలో ఎదిగి ఈరోజు రాష్ట్ర మంత్రిగా బాధ్యతలు స్వీకరించడం గర్వంగా ఉందని భవిష్యత్తులో ఆయన మరిన్ని ఉన్నతమైన పదవులు ఉంది ఉంది రాష్ట్ర



ప్రజలకు మరిన్ని చేయాలని ఆయన ఆశ భావం వ్యక్తం చేశారు.

## కమాన్ పూర్‌లో ఘనంగా మంత్రి పొన్నం జన్మదిన వేడుకలు

- కొత్తపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పంజాల స్వామి గౌడ్




**కరీంనగర్, మే 8(నినాదం న్యూస్) :** కరీంనగర్ ముద్దు బిడ్డ రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలు కొత్తపల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పంజాల స్వామి గౌడ్ ఆధ్వర్యంలో కేక్ కట్, స్వీట్లు పంపిణి చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్ టీ సెల్ అధ్యక్షులు శ్రవణ్ నాయక్, మండలం కిసాన్ సెల్ అధ్యక్షులు సిరిపురం నాగప్రసాద్, బి సి సెల్ జిల్లా ఉపాధ్యక్షులు గుండా మల్లేశం, గ్రామ శాఖ అధ్యక్షులు రుద్ర మనోహర్, యూత్ కాంగ్రెస్ మండలం అధ్యక్షులు కొక్కు సందీప్, యూత్ కాంగ్రెస్ మండలం ఉపాధ్యక్షులు బూస ప్రశాంత్, కిసాన్ సెల్ గ్రామ అధ్యక్షులు బూస సంపత్, మల్కాపూర్ యూత్ అధ్యక్షులు గొనె హరీష్ మండలం నాయకులు ఖాజిపూర్ రాజు మేడి శ్రీనివాస్,బూస సంపత్, నౌండ్ల వెంకటేష్,సంతోష్, డి.కృష్ణ యూత్ రవి, కుమార్ పాల్గొన్నారు.

## ఘనంగా లయన్ చింతల లావణ్య, కిషన్ పటేల్ పెళ్లిరోజు వేడుకలు

**కరీంనగర్, మే 8(నినాదం న్యూస్) :** లయన్స్ ఇంటర్నేషనల్ జిల్లా 320జి ఆధ్వర్యంలో మీల్స్ ఆన్ వీల్స్ ద్వారా లయన్ చింతల కిషన్ పటేల్ జెడ్సి లయన్ లేడీ చింతల లావణ్య లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ బొమ్మకల్ పెళ్లిరోజు సందర్భంగా,కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో 200 మందికి పైగా అవసరార్థులకు అన్నప్రసాద వితరణ చేయడము జరిగినది. వీరబ్రహ్మేంద్ర వృద్ధాశ్రమం నందు అల్పార వితరణ , ప్రభుత్వ వృద్ధుల, వికలాంగుల ఆశ్రమం కారానగడ్డ కరీంనగర్ నందు పండ్లు బ్రెడ్ వితరణ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో లయన్ చింతల కిషన్ పటేల్ జెడ్ సి . లయన్ లేడీ చింతల లావణ్య, లయన్ పురుమళ్ళ శ్రీనివాస్ చార్టర్ ప్రెసిడెట్, లయన్ కామ్ రెడ్డి నరసింహారెడ్డి, అధ్యక్షులు లయన్ భట్టు రాజేందర్ కార్యదర్శి లయన్ జగన్మోహన్ లయన్స్ క్లబ్ ఆఫ్



కరీంనగర్ బొమ్మకల్ లయన్ రావికంటి కృష్ణ కిషోర్ పాల్గొన్నారు.

## శాతవాహన ప్రొఫెసర్ సూరెపల్లి సుజాతపై చర్యలు తీసుకోవాలి

- బీజేపీ మహిళా మోర్చా అధ్యక్షురాలు చొప్పరి జయ శ్రీ

**కరీంనగర్, మే 8(నినాదం న్యూస్) :** దేశ ప్రజల మనోభావాలు దెబ్బ తినే విధంగా, సైనికుల సాహసాన్ని కించపరిచేలా , ఎగతాళి చేస్తూ సోషల్ మీడియాలో వ్యాఖ్యలు చేసిన శాతవాహన యూనివర్సిటీ ప్రొఫెసర్ సూరేపల్లి సుజాత పై చర్యలు తీసుకోవాలని కోరుతూ గురువారం రోజున బిజెపి మహిళా మోర్చా ఆధ్వర్యంలో యూనివర్సిటీ వద్ద నిరసన ఆందోళన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మహిళ మోర్చ జిల్లా అధ్యక్షురాలు చొప్పరి జయశ్రీ మాట్లాడుతూ, పెహల్గాంలో పాకిస్తాన్ ముష్కరులు ఒడిగొట్టిన దారుణానికి ప్రతీకారంగా ఆపరేషన్ సింధూర్ పేరుతో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన సైనిక చర్యను యావత్ దేశ ప్రజలు హర్షిస్తుంటే, బాధ్యతయుత హోదాలో శాతవాహన యూనివర్సిటీ ప్రొఫెసర్ , రాష్ట్ర విద్యా కమిషన్ సభ్యురాలు సూరేపల్లి సుజాత సోషల్ మీడియా వేదిక అనుచిత వ్యాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నా మన్నారు. పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్ తోపాటు పాకిస్తాన్ భూభాగంలలోని లష్కరే తోయిబా, జేషే మహ్మద్, హిజ్బుల్ ముజాహిదీన్ వంటి ఉగ్రవాద సంస్థల శిబిరాలను ధ్వంసం చేసి ఉగ్రవాదులను హతమార్చిన ఈ ఘటనను శ్లాషిస్తు, . భారత సైనికుల సాహసాలను, త్యాగాలను స్మరించుకుంటున్నరని తెలిపారు. ప్రపంచదేశాలు సైతం ఉగ్రవాద నిర్మూలన విషయంలో భారత ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు సంఘీభావం ప్రకటిస్తున్నాయన్నారు. ఇలాంటి సమయంలోశాతవాహన యూనివర్సిటీ ప్రొఫెసర్ సూరెపల్లి సుజాత మాత్రం అందుకు భిన్నంగా సోషల్ మీడియాలో చేసిన పోస్టింగ్స్ దేశ సైనిక చర్యను అవమానించేలా ఉన్నాయన్నారు.. ఇవి ముమ్మాటికీ సైనికుల పోరాటాలను కించపరచడమేన న్నారు.



ఉన్నతమైన ఉద్యోగంలో ఉంటూ ఆమె చేసిన పోస్టింగ్స్ ముమ్మాటికీ దేశద్రోహ చర్యలుగానే భావిస్తున్నామన్నారు. ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి సైతం కేంద్రం తీసుకుంటున్న చర్యలకు మద్దతు పలుకుతూ సైనికులకు సంఘీభావం తెలుపుతూ కార్యక్రమాలు చేపడుతుంటే, రాష్ట్ర ప్రభుత్వం నియమించిన తెలంగాణ విద్యా కమిషన్ అడ్వైజరి కమిటీ సభ్యురాలుగానూ కొనసాగుతున్న సూరెపల్లి సుజాత మాత్రం ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా వ్యవహరించడం సహించరాని విషయం అని పేర్కొన్నారు. గతంలోనూ సూరెపల్లి సుజాత నక్సల్స్ భావజాలానికి అనుకూలంగా మాట్లాడారనీ, . వివిధ సామాజిక మాధ్యమాల్లో ఆమె చేసిన పోస్టింగులు వివాదాస్పదమయ్యాయనే విషయాన్ని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేశారు . సైనికుల వీరోచిత పోరాటాలను కించపర్చేలా వ్యవహరించిన నేపథ్యంలో ప్రొఫెసర్ సుజాత పై పై చట్టపరంగా చర్యలుతీసుకొని, సస్పెండ్ చేయాలని ఆమె ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.

## మంత్రి జన్మదినం సందర్భంగా పాత బజార్ శివాలయంలో పూజలు

- గడ్డం విలాస్ రెడ్డి అర్బన్ బ్యాంక్ చైర్మన్



**కరీంనగర్, మే 8(నినాదం న్యూస్) :** మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన సందర్భంగా స్థానిక పాత బజార్ శివాలయంలో శ్రీరాముల రమేష్ ఆధ్వర్యంలో జరిగిన పూజా కార్యక్రమంలో పాల్గొన్నా అర్బన్ బ్యాంక్ చైర్మన్ గడ్డం విలాస్ రెడ్డి అనంతరం మార్కెట్ రోడ్ వెంకటేశ్వర ఆలయంలో అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ తో కలిసి పూజా కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది అర్బన్ బ్యాంక్ ముందు కేక్ కట్ చేసి చల్ల ప్యాకెట్లు పంపిణీ చేయడం జరిగింది. రాంపూర్ లోని గిద్ద పెర్మండ్ల ఆలయంలో బత్తిని చంద్రయ్య గౌడ్ ఆధ్వర్యంలో జరిగిన పూజా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొనడం జరిగింది. ఎలగందుల మునీందర్ ఆధ్వర్యంలో ప్రకాశం గంజి లో జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని కేక్ కట్ చేయడం జరిగింది. ఆదర్శనగర్ లో బ్యాంక్ డైరెక్టర్ విద్యాసాగర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని కేక్ కట్ చేయడం జరిగింది. భగత్ నగర్ చౌరస్తాలో కేక్ కట్ చేసి చల్ల ప్యాకెట్లు పంపిణీ చేయడం జరిగింది. వివిధ కార్యక్రమా లలో పాల్గొని మంత్రి పొన్నం జన్మదిన వేడుకలు ఘనంగా జర్పించిన గడ్డం విలాస్ రెడ్డి అర్బన్ బ్యాంక్ చైర్మన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదిత్య మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో అరుదైన శస్త్ర చికిత్స

- వృద్ధురాలు కడుపు నుండి మూడు కిలోల కనితి తొలగింపు



**జమ్మికుంట, మే 8 (నినాదం న్యూస్) :** జమ్మికుంట పట్టణంలోని ఆదిత్య మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో బుధవారం రాత్రి హుజరాబాద్ మండలం వెంకట్రావుపల్లి గ్రామానికి చెందిన ఒక వృద్ధ మహిళ కడుపులో నుండి మూడు కిలోల కనితిని తొలగించి అరుదైన శస్త్ర చికిత్స చేసిన డాక్టర్ వి కార్తీక్ రెడ్డి. ఈ సందర్భంగా హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్ ఎలుక దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ, సుమారు 75 సంవత్సరాల వయస్సు గల వృద్ధురాలు బాధపడుతూ ఆదిత్య మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ కి రాగా ఆమెను స్కానింగ్ చేసి చూడగా కడుపులో కనితి ఉన్నదని గుర్తించి డాక్టర్ వి కార్తీక్ రెడ్డి ఆధ్వర్యంలో మెరుగైన శాస్త్ర చికిత్స అందించి ఆమె కడుపులో నుండి కనితిని తొలగించామని ఆయన పేర్కొన్నారు. కార్పొరేట్ స్థాయి వైద్యం జమ్మికుంటలో అందించి వృద్ధురాలి ప్రాణాన్ని కాపాడిన ఏకైక హాస్పిటల్ ఆదిత్య మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ అని వృద్ధురాలి కుటుంబ సభ్యులు డ్రాక్టర్లు అభినందిస్తూ హాస్పిటల్ సేవలు అద్భుతంగా ఉన్నాయని తెలిపారు.

## మైనారిటీ సెల్ ఆధ్వర్యంలో మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలు



**కరీంనగర్, మే 8(నినాదం న్యూస్) :** రాష్ట్ర రవాణా బీసీ శంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ 58 జన్మదినం సందర్భంగా గురువారం జిల్లా కాంగ్రెస్ మైనారిటీ సెల్ చైర్మన్ మొహమ్మద్ తాజోద్దీన్ ఆధ్వర్యంలో నగరం లోని తీగల వంతెన పక్కన షేర్అలీ బాబ దర్గా లొ పూలు, చదర్ సమర్పించి ప్రార్ధన చేసి స్వీట్స్ పంపిణి చేయడం జరిగింది. అనంతరం మాట్లాడుతూ, మంత్రి గత 35 సంవత్సరాలు గా పార్టీ కోసం ఎనలేని సేవలు చేస్తూ, విద్యార్థి దశ నుండి రాష్ట్ర ఎన్ఎస్ యూ ఐ అధ్యక్షుడిగా యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మార్క్ ఫెడ్ చైర్మన్, కరీంనగర్ ఎంపీ, ఎంపీ ల ఫోరం అధ్యక్షుడి, ప్రస్తుతం మంత్రి, ఇలా ఎన్నో ఉన్నతమైన పదవులు చేపట్టిన ప్రభాకర్ అన్న చల్లగా ఉండాలని ఇంకా ఎన్నో ఉన్నతమైన పదవులు చేపట్టాలని ప్రార్ధనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లొ కాంగ్రెస్ పార్టీ మైనారిటీ నాయకులు నేహాల్ అహ్మద్, లేయిూఖ్ ఖాద్రీ,ఎండీ కలిమోద్దీన్, అబ్దుల్ రహేమాన్, సయ్యద్ కరీం,ఫెరోజ్, ఎండీ అజీం, జమీల్ ఉద్దీన్, ఆమెర్, సలీం పాషా,సాజిద్ హనీఫ్, బషీర్,జలీల్ అజీం, అసిఫ్ నజీర్, దర్గా ప్రెసిడెంట్ వాజీద్ భాయ్,నదీం పాల్గొన్నారు.

## మంత్రి పొన్నంకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ప్రణవ్



**జమ్మికుంట, మే 8 (నినాదం న్యూస్) :** రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ 58వ జన్మదిన వేడుకలు హుజురాబాద్ నియోజకవర్గం వ్యాప్తంగా అన్ని మండలాల్లో హుజురాబాద్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిం చారు. పలు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు,58వ పుట్టినరోజు సంధర్భంగా యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో రక్తదానం చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నంను హైదరాబాద్ లో కలిసి బర్త్డే విషెస్ తెలిపారు ప్రణవ్. తెలంగాణ రాష్ట్ర సాధన విష యంలో ముందుండి కొట్లాడిన వ్యక్తి,నిజమైన ఉద్యమకారుడు పొన్నం ప్రభాకర్ అని,వారు ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరె న్నో జరుపుకోవాలని మన స్ఫూర్తిగా ఆకాంక్షించారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బీసీ బిల్లులో తనదైన ముద్ర వేస్తూ బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించడంలో విశేష కృషి చేశారని, భవిష్యత్ లో ఉన్నత స్థాయికి చేరుకోవాలని కోరారు.



## ఘనంగా మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలు

**జమ్మికుంట, మే 7 (నినాదం న్యూస్) :** రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ జన్మదిన వేడుకలను బుధవారం హుస్నాబాద్ లో ఘనంగా నిర్వహిం చిన జమ్మికుంట కాంగ్రెస్ నేతలు. ఇల్లంతకుంట దేవస్థానం మాజీ చైర్మన్ దేశిని కోటి ఆధ్వర్యంలో జమ్మికుంట పట్టణం నుండి కాంగ్రెస్ నేతలు హుస్నాబాద్ కు చేరుకొని మంత్రి పొన్న ప్రభాకర్ గౌడ్ కు ముందస్తు జన్మదిన వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు. అభిమానుల సమక్షంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టి మంత్రిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నేతలు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో విద్యార్థి సంఘ నాయకుడిగా తన ప్రస్థానాన్ని మొదలుపెట్టి అంచెలంచెలుగా ఎదుగుతూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కొరకు నిరంతరం పాటు ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న పొన్నం ప్రభాకర్ గౌడ్ భవిష్యత్తులో మరిన్ని ఉన్నతమైన పదవులు పొంది పార్టీకి సేవ చేయాలని ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నాయకులు శ్రీపతి నరేష్ గౌడ్ బొంగోని వీరన్న గౌడ్ జిల్లెల్ల తిరుపతిరెడ్డి శివకుమార్ గౌడ్ చిన్నాల శ్రీకాంత్ యాదవ్ కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు

## స్పందన అనాధాశ్రమంలో ఘనంగా పొన్నం జన్మదిన వేడుకలు

- భగవంతుడి ఆశీస్సులతో పొన్నం క్షేమంగా ఉండాలి
- యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పార్లపల్లి నాగరాజు

**జమ్మికుంట, మే 8 (నినాదం న్యూస్) :** యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పర్లపల్లి నాగరాజు ఆధ్వర్యంలో మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలు మున్సిపల్ పరిధిలోని స్పందన అనాధాశ్రమంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ, విద్యార్థి సంఘ నాయకుడిగా కాంగ్రెస్ పార్టీలో విస్తృత సేవలు అందించి అంచలంచెలుగా ఎదిగి రాష్ట్ర మంత్రిగా ప్రజలకు సేవలు అందిస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో జీవించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను ఆయన తెలిపారు. అనంతరం స్పందన అనాధాశ్రమంలో కేక్ కట్ చేసి పిల్లలకు స్వీట్స్, పండ్లు నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్ర మంలో జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు సుంకరి రమేష్, ఇల్లంతకుంట దేవస్థానం మాజీ చైర్మన్ దేశిని కోటి, యూత్ కాంగ్రెస్ మాజీ జిల్లా ఉపాధ్యక్షులు సాయిని రవి, జిల్లా అధ్యక్షులు అంబాల శ్రీనివాస్, సేవాదల్ నియోజకవర్గ అధ్యక్షులు నరెడ్ల వినోద్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు తోట స్వప్న, మాజీ కౌన్సి లర్లు బొంగోని వీరన్న, పిట్టల శ్వేత రమేష్ యువజన కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి మహ్మద్ సజ్జు జమ్మికుంట మండల అధ్యక్షులు బుడిగే శ్రీకాంత్, హుజురాబాద్ మండల అధ్యక్షులు పంజాల అరవింద్ గౌడ్, వీణవంక మండల



అధ్యక్షులు శీలం సురేందర్ రెడ్డి యువజన కాంగ్రెస్ అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి పంజాల అజయ్, చెన్నావేనా రమేష్ కార్యదర్శులు ఉమ్మడి సందీప్, రోమాల రాజ్ కుమార్, పాతకాల రమేష్, మండల కమిటీ ఉపాధ్యక్షులు వినయ్, శ్యామ్, ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్, మహేష్, కార్యదర్శులు రవి, అజయ్, సెల్ మండల అధ్యక్షులు రాచపల్లి రమేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు దొడ్డే నవీన్, మొలుగూరి రమేష్, యువజన నాయకులు ప్రవీణ్, రాజు, జావీద్, శివ, శ్రీకాంత్, భాను, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీసిటీలో ఎల్జీ ఎలక్ట్రానిక్స్ శంకుస్థాపన

### ఆవిష్కరణలు పెట్టుబడులతో భవిష్యత్‌కు బాటలు

### కార్యక్రమంలో మంత్రి లోకేశ్ వెల్లడి




తిరుపతి నా: ఆవిష్కరణ, పెట్టుబడి కలిసేచోట భవిష్యత్తు రూపుదిద్దుకుంటుందని మంత్రి నారా లోకేశ్ అన్నారు. శ్రీసిటీలో ఎల్జీ ఎలక్ట్రానిక్స్ యూనిట్‌కు శంకుస్థాపన చేసిన అనంతరం ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో సృష్టించే ప్రతి ఉద్యోగం, ఆవిష్కరణ ద్వారా ఏపీని ఎలక్ట్రానిక్ పవర్‌హౌస్‌గా మార్చేందుకు బాటలు వేస్తున్నామన్నారు. ఈరోజు ఎల్జీ యూనిట్‌కు మాత్రమే కాదు.. ఏపీ భవిష్యత్తు కోసం కొత్త పునాదులు వేస్తున్నాం. ఈ కార్యక్రమం ఒక నిర్మాణ ప్రాజెక్టు కంటే పెద్దది. ఇది రాష్ట్రంతో పాటు- దేశ పారిశ్రామిక వృద్ధి, సాంకేతిక పురోగతిలో ఒక మైలురాయి. రూ.5వేల కోట్లకు పైగా పెట్టుబడితో రాష్ట్రానికి ప్రపంచస్థాయి తయారీ యూనిట్‌ను ఎల్జీ తీసుకొచ్చింది. 'మేడ్ ఇన్ ఆంధ్రా నుంచి మేడ్ ఫర్ ది వరల్డ్' వరకు మా జైత్రయాత్ర కొనసాగుతుందని లోకేశ్ అన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తొలి ప్రధాన విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల్లో ఒకటిగా శ్రీసిటీ- యూనిట్‌లో ఎల్జీ ఆవిష్కృతమైంది. పారిశ్రామిక రంగంలో వేగం, బలమైన మౌలిక సదుపాయాలు, ఏపీ భవిష్యత్తుపై సీఎం చంద్రబాబు నిబద్ధతకు ఇది అద్దం పడుతోంది. సులభతరమైన వ్యాపారానికి హామీ ఇవ్వడంతో పాటు- స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాలను అనుసరిస్తున్నామని లోకేశ్ అన్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో మంత్రి నారా లోకేష్ ఇగురువారం పర్యటించారు. యువగళం పాదయాత్రలో భాగంగా నారా లోకేష్ ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నారు. రూ. 839 కోట్లతో ఐదు అనుబంధ యూనిట్లను ఏర్పాటు చేయనున్నారు. ఎల్జీ ఎలక్ట్రానిక్స్ కంపెనీకి భూమి పూజ చేయడంతో 20 లక్షల ఉద్యోగాల లక్ష్యాన్ని చేరుకునే దిశగా రాష్ట్రంలో మరో అడుగు పడింది. రూ. 5,001 కోట్ల పెట్టుబడిలో భాగంగా 2 వేల ఉద్యోగావకాశాలను కల్పించనున్నారు. ఎల్జీ తమ సంస్థలు ఏర్పాటు- చేయడంతో ఇక్కడ ఎల్జీ సిటీ- ఏర్పడనుందని లోకేశ్ అన్నారు. విదేశీ సంస్థల ప్రతినిధుల రాకపోకలకు రాబోయే నాలుగు సంవత్సరాల్లో తిరుపతికి అంతర్జాతీయ విమానయానం పెరిగేలా చేస్తామని చెప్పారు. పరిశ్రమలు తీసుకు రావటానికి మంత్రులు, కలెక్టర్లు మాత్రమే కాదని..ప్రతి నియోజక వర్గం మరో నియోజక వర్గంతో పోటీ- పడాలని అన్నారు. పరిశ్రమల ఏర్పాటు-కు అన్ని రకాలుగా తోడ్పాటు- అందిస్తామని తెలిపారు. ఎల్జీ సంస్థ రూ.5000 కోట్లతో ఏర్పాటు- చేస్తున్న పరిశ్రమ ఆంధ్రప్రదేశ్‌కు మరిన్ని పెట్టుబడులు పెట్టే నమ్మకాన్ని తెచ్చిందని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో మంత్రి నారా లోకేష్ పర్యటిస్తున్న నేపథ్యంలో ముందస్తు అనుమతితో కేబినెట్‌కు రావడం లేదని సమాచారం ఇచ్చారు. శుక్రవారం సత్య సాయి జిల్లాలో సీఎం చంద్రబాబు పర్యటన నేపథ్యంలో ఆ ఏర్పాట్లను పర్యవేక్షించేందుకు కేబినెట్ సమావేశానికి మరో మంత్రి పయ్యావుల కేశవ్ హాజరు కాలేదు. విదేశీ పర్యటనలో ఉన్న కారణంగా కేబినెట్ భేట-కి మరో మంత్రి సత్య కుమార్ యాదవ్ హాజరుకాలేదు. ఈ మేరకు మంత్రులు ముందస్తు అనుమతి పొందారు.

# 11 నుంచి పాడేరు మోదకొండమ్మ జాతర

### సిఎం చంద్రబాబుకు ఆహ్వాన పత్రిక అందచేత

### వివరాలు వెల్లడించిన మంత్రి గుమ్మిడి సంధ్యారాణి

అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో గతంలో ఎన్నడూ లేని విధంగా పాడేరులోని మోద కొండమ్మ అమ్మవారి జాతరను ఘనంగా నిర్వహిస్తామని మహిళా, శిశు, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి గురువారం అమరావతిలో వెల్లడించారు. మే 11 నుంచి 13వ తేదీ వరకు మూడు రోజులపాటు- ఈ అమ్మవారి జాతర ఉత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు సర్వం సిద్ధం చేశామన్నారు. మరోవైపు.. ఈ జాతరను రాష్ట్ర పండుగగా నిర్వహిస్తున్న నేపథ్యంలో సీఎం చంద్రబాబుకు గురువారం మంత్రి గుమ్మడి సంధ్యారాణి ఆహ్వాన పత్రిక అందిజేశారు.అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరులోని గిరిజనుల కొంగు బంగారంగా పూజలందుకునే ఈ అమ్మ వారి జాతరను ఏపీ ప్రభుత్వ పండుగగా కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈ సారి అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు- ఆమె వివరించారు. అమ్మవారికి పసుపు, కుంకుమ ఇచ్చి మూడు రోజులపాటు- ఉత్సవాలు నిర్వహిస్తామన్నారు. గిరిజన సాంప్రదాయ వంటలు అన్నం, పప్పు, బూరెలు, అరిసెలు, అట్లు- నైవేద్యంగా సమర్పిస్తామని చెప్పారు. తెలంగాణాలో సమ్మక్క, సారలమ్మ తరహాలోని ఆంధ్రప్రదేశ్‌లోనూ మోదకొండమ్మ అమ్మవారి జాతర నిర్వహిస్తున్నట్లు- తెలిపారు. దేవాలయం ఒకచోట, అమ్మవారి పాదాలు మరోక చోట ఉండడం ఈ గిరిజన జాతర ప్రత్యేకతలన్నారు. పాడేరు గ్రామ పొలిమేరల్లో అమ్మవారి పాదాలకు పూజ చేశాక జాతరకు రావడం అనవాయితీగా వస్తుందని మంత్రి గుమ్మడి సంధ్యారాణి వివరించారు. కూటమి సర్కార్ అధికారంలోకి వచ్చాక అమ్మవారి జాతరను ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని నిర్ణయించామన్నారు. ఈ జాతరకు ఒడిశాతోపాటు- ఏపీ నలుమూలల నుంచి దాదాపు 5 లక్షల మంది గిరిజనులు హాజరవుతారని అంచనా వేస్తున్నట్లు- చెప్పారు.

# వెనక్కి వచ్చిన గగన్‌యాన్ వ్యోగమగామి అజిత్ కృష్ణన్

న్యూఢిల్లీ : పాక్‌తో నెలకొన్న ఈ ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో గగన్‌యాన్ వ్యోమగామి అజిత్ కృష్ణన్ ను వాయుసేన వెనక్కి పిలిపించింది. భారత్ ప్రతిష్ఠాత్మకంగా తలపెట్టిన తొలి మానవసహిత అంతరిక్ష యాత్ర గగన్‌యాన్ కోసం వాయుసేన నుంచి ఎంపికైన వారిలో అజిత్ కూడా ఒకరు. తాజాగా దిల్లీలో నిర్వహించిన గ్లోబల్ స్పేస్ ఎక్స్‌ప÷-లోరేషన్ కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న ఆయన.. ఈ విషయాన్ని ధ్రువీకరించారు. 'ప్రస్తుత పరిస్థితుల నేపథ్యంలో ఐఏఎఫ్ నుంచి నాకు పిలుపొచ్చింది' అని తెలిపారు. వాయుసేనకు చెందిన గ్రూప్ కెప్టెన్లు ప్రశాంత్ బాలకృష్ణన్ నాయర్, అంగద్ ప్రతాప్, అజిత్ కృష్ణన్, వింగ్ కమాండర్ శుభాంశు శుక్లా.. గగన్‌యాన్ యాత్రకు ఎంపికయ్యారు. భారత నేల నుంచి స్వదేశీ వ్యోమనౌకలో అంతరిక్షంలోకి వెళ్లనున్న మొదటి భారతీయ బృందం వీరే. 2027లో ఈ యాత్ర జరగనుంది. దీనికోసం అజిత్, అంగద్ ప్రస్తుతం భారత్‌లో శిక్షణ పొందుతుండగా.. శుభాంశు శుక్లా, నాయర్ అమెరికాలో శిక్షణ తీసుకుంటున్నారు. అజిత్.. 2003లో ఐఏఎఫ్‌లో చేరారు. వాయుసేనలో ఫ్లయింగ్ ఇన్‌స్ట్రక్టర్‌గా ఉన్నారు. 2900 గంటలకు పైగా పలురకాల యద్ధ విమానాల్ని నడిపిన అనుభవం ఆయన సొంతం. ఇదిలాఉంటే.. మరో వ్యోమగామి మే 29న శుభాంశు శుక్లా అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి (ఐఎస్ఎస్) పయనం కానున్నారు.

# చంద్రబాబు సెక్యూరిటీపై రాజీపడొద్దు

### పూర్తి స్థాయిలో సెక్యురిటీ ప్రొటోకాల్స్ అమలు

### సెక్యూరిటీ వింగ్‌తో పాటు..జిల్లా ఎస్పీలకు డిజిపి ఆదేశాలు

అమరావతి : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సెక్యూరిటీ- విషయంలో పటిష్ట చర్యలు తీసుకోవాలని ఇంటలిజెన్స్ అండ్ సెక్యూరిటీ- వింగ్ ఉన్నతాధికారులను డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఆదేశించారు. సెక్యురిటీ ప్రొటోకాల్స్ పూర్తి స్థాయిలో అమలు చేయాలని.. ఎక్కడా రాజీ పడ వద్దని ఉన్నతాధికారులకు ఆయన కీలక సూచన చేశారు. అలాగే జన సమూహంలోకి ముఖ్యమంత్రి వెళుతున్న సమయంలో పాటించాల్సిన నిబంధనలు, ప్రత్యేక ఏర్పాట్లపై దృష్టి పెట్టాలని జిల్లాల ఎస్పీలను ఆయన ఆదేశించారు. ఆ తర్వాత ఇదే విషయాన్ని సీఎం చంద్రబాబు నాయుడు దృష్టికి డీజీపీ హరీష్ కుమార్ తీసుకు వెళ్లారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు తనదైన శైలిలో స్పందించారు. సామాన్య ప్రజలు, కార్యకర్తలకు ఎటు-వంటి ఇబ్బంది కలగకుండా అవసరమైన మేర భద్రతా చర్యలు చేపట్టాలని పోలీస్ ఉన్నతాధికారులకు సిఎం చంద్రబాబు సూచించారు. పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో పాకిస్థాన్‌పై ఆపరేషన్ సింధూర్ పేరుతో ప్రతీకార చర్యలకు భారత్ దిగిన సంగతి తెలిసిందే. అనంతరం వివిధ ప్రాంతాల్లో చేపట్టిన భద్రతా చర్యలు, ప్రజలు, సంస్థల రక్షణతోపాటు- వీఐపీల భద్రతపై గురువారం అమరావతిలో ఉన్నతస్థాయి సమీక్ష సమావేశం జరిగింది. ప్రస్తుత పరిస్థితులతోపాటు- తదుపరి తీసుకోవాల్సిన భద్రత చర్యలపై డీజీపీ హరీష్ కుమార్ గుప్తా అధ్యక్షతన కీలక సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమీక్షా సమావేశానికి ఇంటిలిజెన్స్ చీఫ్ మహేష్ చంద్ర లడ్హాతోపాటు- పలువురు కీలక ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఆ క్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు భద్రత విషయంపై కీలక సమీక్ష నిర్వహించారు. పహల్గాం ఉగ్రదాడి నేపథ్యంలో పాకిస్థాన్‌కు వ్యతిరేకంగా భారత్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. ఆ క్రమంలో బుధవారం తెల్లవారుజామున పాకిస్థాన్‌తోపాటు- పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లోని ఉగ్రవాదు స్థావరాలపై దాడులు చేసింది. ఈ దాడుల్లో 100 మంది వరకు మరణించినట్లు- కేంద్రం ప్రకటించింది. భారత్ తీసుకున్న ఈ చర్యలు అనంతరం కేంద్రం హోం మంత్రి అమిత్ షా.. అన్ని రాష్ట్రాల సీఎంలు, గవర్నర్లతో మాట్లాడారు. ఈ సందర్భంగా రాష్ట్రాలకు కేంద్ర మంత్రి అమిత్ షా పలు కీలక సూచనలు చేసిన సంగతి తెలిసిందే.

# కార్యకర్తలను ఇబ్బంది పెట్టిన వారిని వదిలి పెట్టం

### రాసి పెట్టుకుఓండి... లెక్కలు తేలుస్తాం

### పోలీసులను మరోమారు మెచ్చరించిన జగన్

అమరావతి : ఎవ్వరినీ వదలం.. ఎక్కడున్నా.. కార్యకర్తల్ని ఇబ్బంది పెడుతున్న పోలీసు అధికారుల పేర్లు రాసుకోండి అని వైఎస్ జగన్ హెచ్చరించారు. లెక్కలు తేలుస్తామని అన్నారు.. వైసీపీ కేంద్ర కార్యాలయంలో ఆయా జిల్లాల ముఖ్య నేతలతో ప్రత్యేకంగా భేటీ- అయిన వైఎస్ జగన్.. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. మీ బాధలు చూస్తున్నాను.. హామీ ఇస్తున్నాను.. కేవలం వైసీపీని ప్రేమించినందుకు, పార్టీని అభిమానించినందుకు కార్యకర్తలు పడుతున్న బాధను చూశాను.. అందుకే జగన్ 2.0 లో కార్యకర్తలకు అత్యంత ప్రాధాన్యం ఇస్తాను. వారికి పూర్తి న్యాయం చేస్తాను.. ఎవ్వరినీ వదలం..ఎక్కడున్నా.. కార్యకర్తల్ని ఇబ్బంది పెడుతున్న పోలీసు అధికారుల పేర్లు రాసుకోండి.. అధికారంలోకి వచ్చాక వారిని చట్టం ముందు నిలబెడదామని హెచ్చరించారు. ఈరోజు చంద్రబాబు, పోలీసులు చేస్తున్న దుర్మార్గం.. వారు ఏదైతే విత్తనం వేస్తున్నారో రేపు అదే పెరుగుతుందన్నారు జగన్.. అందుకే ఈరోజు దౌర్జన్యాలు చేస్తున్న అధికారులు, పోలీసులు.. ఆరోజు ఎక్కడున్నా, రిటైర్ అయినా, సప్త సముద్రాల అవతల ఉన్నా వదిలిపెట్టం.. అది మామూలుగా ఉండదు అని వార్నింగ్ ఇచ్చారు.. పశ్నించకూడదని నిరంకుశత్వం, డైవర్షన్.. ఈరోజు తప్పుడు కేసులు, తప్పుడు సాక్ష్యాలు. సంబంధం లేకున్నా కేసుల్లో ఇరికిస్తున్నారు.. ఇలాంటి రాజకీయాలు గతంలో ఏనాడూ చూడలేదు.. చంద్రబాబు ఇవన్నీ ఎందుకు చేస్తున్నాడంటే, ఆయన ప్రజల్లో చులకన అయ్యారు. హామీలు అమలు చేయడం లేదు. దీంతో ప్రజల్లో వ్యతిరేకత పెరుగుతోంది.. ఎవరూ ప్రశ్నించకూడదని, రాష్ట్రంలో భయానక పరిస్థితి సృష్టిస్తున్నాడని పేర్కొన్నారు.. ఎక్కడ ఏ సమస్య వచ్చినా, ప్రజల్లో వ్యతిరేకత కనిపించినా, వెంటనే డైవర్షన్. ఒకరోజు తిరుపతి లడ్డూ అంటాడు. ఇంకోరోజు సినీ నటి కేసు అంటాడు.. వారికి ప్రజల్లో వెళ్లే ధైర్యం లేదు.. ప్రజలు అడిగే ప్రశ్నలకు చంద్రబాబు సమాధానం చెప్పలేడు. టీ-డీపీ వారు ఎక్కడికి వెళ్ళినా.. ఏం జరుగుతుంది.. నా 15 వేలు ఏమయ్యాయని పిల్లలు, మా 26 వేలు ఏమయ్యాయని రైతులు, అవ్వలు వారి 48 వేలు, యువత తమ 36 వేలు ఏమయ్యాయని అడుగుతారు.. ఎన్నికల ముందు మాట ఇచ్చి, మోసం చేయడంతో సమాధానం చెప్పలేని దుస్థితి. అన్ని వ్యవస్థలు నాశనం. నిర్వీర్యం చేశారని వైసీపీ అధినేత వైఎస్ జగన్..మండిపడ్డారు.

# సిబి అధికారిగా బెదరింపులు

### కూపీ లాగితే లేడీ పోలీస్ పాత్ర ఉన్నట్లు గుర్తింపు

విశాఖపట్నం : విశాఖపట్నంలో నకిలీ ఏసీబీ అధికారి కలకలం సృష్టించాడు.. శ్రీకాకుళం జిల్లా పాతపట్నానికి చెందిన బలగా సుధాకర్ చాలాకాలం కిందట విశాఖలోని ఆదర్శనగర్ పాత డెయిరీఫారం వద్ద నివాసం ఉంటూ..రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నాడు. మధురవాడ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి వెళ్లి, జాయింట్ సబ్‌రిజిస్ట్రార్ చక్రపాణిని కలిసి.. తాను ఏసీబీ ఇన్‌స్పెక్టర్‌నని పరిచయం చేసుకుని.. మీ ఆఫీస్‌లో అవినీతిపై తమకు చాలా ఫిర్యాదులు అందాయని, వాటిపై కేసు నమోదుచేయాల్సి ఉందంటూ బెదరించాడు.. అయితే, ఏసీబీ అధికారినంటూ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి వెళ్లి డబ్బులు డిమాండ్ చేసిన అతడిని విశాఖ పీఎం పాలెం పోలీసులు అరెస్ట్ చేశారు.. అయితే, నకిలీ ఏసీబీ అధికారి కేసులో సంచలన అంశాలు వెలుగు చూస్తున్నాయి.. నకిలీ ఏసీబీ అధికారి కేసులో ఊహించని ట్విస్ట్ వచ్చింది. నకిలీ ఏసీబీ వెనుక కిలాడీ లేడీ ఖాకీ ఉన్నట్టుగా అధికారులు చెబుతన్నారు.. ఆ కిలాడీ లేడీ ఖాకీ ఎవరో కాదు.. గతంలో నోట్ల మార్పిడి కేసులో సంచలనంగా మారిన రిజర్వుడు ఇన్స్పెక్టర్ స్వర్ణలత.. ఈ ఘటనతో లేడీ పోలీస్ స్వర్ణలత తన తీరు మార్చుకోలేదని విమర్శలు వినిపిస్తున్నాయి.. సస్పెండ్ అయ్యి జైలుకి వెళ్లొచ్చినా ఆమె వ్యవహార శైలిలో మార్పురాలేదు. మధురవాడ సబ్ రిజిస్టర్‌ను బెదిరించిన కేసులో ఈమె పాత్ర ఉందని తేల్చారు పోలీసులు... నకిలీ ఏసీబీ సుధాకర్ ను అడ్డుపెట్టుకొని డబ్బుల కోసం ఈ ఆగడాలకు దిగారట.. సుధాకార్ కాల్ లిస్ట్ ఆధారంగా స్వర్ణలత బండారం బట్ట బయలు అయినట్టు- అయ్యింది.. ప్రస్తుతం బాపట్ల జిల్లాలో ఏఆర్ ఇన్స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్నారు స్వర్ణలత.. ఈ వ్యవహారంలో వెలుగు చూడడంతో కిలేడీ లేడీ పోలీస్ పరారీలో ఉన్నారు. దీంతో, స్వర్ణలత కోసం పోలీసుల ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారు..

# మూడేళ్లు గట్టిగా పోరాడితే ప్రభుత్వం మనదే

### అప్పడే ఏడాది పూర్తి చేసుకున్న కూటమి

### ఏడాదిలోనే ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చేసింది

### పార్టీ నేతల సమావేశంలో వైకాపా అధినేత జగన్



అమరావతి : మనం గట్టిగా నిలబడి మూడేళ్లు ఇలాగే పోరాడితే.. ఆ తర్వాత వచ్చేది కచ్చితంగా మన ప్రభుత్వమే అని వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అన్నారు. చూస్తుండగానే ఏడాది గడిచింది. కళ్లు మూసుకుని తెరిస్తే మూడేళు గడుస్తాయి.. మనం గట్టిగా నిలబడి మూడేళ్లు ఇలాగే పోరాడితే, ఆ తర్వాత వచ్చేది కచ్చితంగా మన ప్రభుత్వమే అని ధీమా వ్యక్తం చేశారు.. ఇప్పుడు మిమ్మల్ని వేధిస్తున్న వారెవ్వరినీ వదిలిపెట్టబోం.. మనం అధికారంలోకి వచ్చాక, వారిని చట్టం ముందు నిలబెడతామని స్పష్టం చేశారు..వైసీపీ కేంద్ర కార్యాలయంలో అన్నమయ్య జిల్లా రాజంపేట మున్సిపాలిటీ-, చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గం రామకుప్పం మండలం, శ్రీ సత్యసాయి జిల్లా మడకశిర మున్సిపాలిటీ-, పెనుకొండ నియోజకవర్గం రొద్దం మండల ఎంపీపీలు, వైస్ ఎంపీపీలు, మున్సిపల్ చైర్ పర్సన్లు, మున్సిపల్ వైస్ ఛైర్ పర్సన్లు, కౌన్సిలర్లు, ఎంపీటీ-సీలతో పాటు- ఆయా జిల్లాల ముఖ్య నేతలతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్ మాట్లాడుతూ.. నాడు-నేడు లేదు. ఇంగ్లీస్ మీడియం లేదు... పిల్లలకు ట్యాబ్‌లు లేవు. గోరుముద్ద సక్రమంగా లేదు.. గవర్నమెంట్ బడులు రివర్స్‌లోకి వెళ్లాయి.. పిల్లలు ఎదగాలంటే, ఆ కుటు-ంబం బాగు పడాలంటే, ఆ పిల్లవాడు బాగా చదవాలి అన్నారు వైఎస్ జగన్.. మన ప్రభుత్వంలో ప్రతి మూడు నెలలకు ఫీజు రీయింబర్స్‌మెంట్ విద్యాదీవెన ఇచ్చాం. అందుకే ప్రతి మూడు నెలలకు 700 కోట్లు-, అలా ఏటా 2800 కోట్లు-, వసతి దీవెన కింద మరో 1100 కోట్లు- ఇవ్వాలి.. ఇచ్చాం. కానీ, ఈ పెద్దమనిషి చంద్రబాబు గత ఏడాది 3900 కోట్లకు బదులు 700 కోట్లు- మాత్రమే ఇచ్చాడు.. ఈ ఏడాది ఏమీ ఇవ్వలేదు. దీంతో పిల్లలు చదువుకు దూరం అవుతున్నారు.. ఆరోగ్యశ్రీని నిర్వీర్యం చేశారు. మనం పక్కాగా అమలు చేశాం.. ఇంకా ఆరోగ్య ఆసరా అమలు చేశాం. ఆరోగ్యశ్రీకి నెలకు 300 కోట్లు- కావాలి. రూపాయి ఇవ్వలేదు.. ఆరోగ్య ఆసరా ఇవ్వడం లేదు. దీంతో పేదలు వైద్యం కోసం అప్పులు చేయాల్సి వస్తోంది.. రైతులకు ఏ పంటకూ గిట్టు-బాటు- ధర రావడం లేదు. రైతు ఈరోజు దళారుల పాలయ్యాడు. టమోటా కిలో 2 కూడా రావడం లేదు. ఆర్బీకేలు నీరు గారిపోయాయి. ఉచిత పంటల బీమా లేదు అంటూ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.. గత ప్రభుత్వ హయాంలో ఎక్కడ ప్రకృతి వైపరీత్యం జరిగినా, ప్రభుత్వ యంత్రాంగం కనిపించేది. సీజన్ ముగిసేలోగా వారిని ఆదుకునే వాళ్లం.. ఇప్పుడు విచ్చలవిడిగా ఎక్కడ చూసినా అవినీతి యథేచ్ఛగా రాజ్యమేలుతోంది.. రైతులకు ఉచితంగా విద్యుత్ ఇవ్వడం కోసం యూనిట్ విద్యుత్ కొనుగోలు కోసం సెకీతో 2.49కి ఒప్పందం చేసుకుంటే, ఈరోజు 4.60కి ఒప్పందం చేసుకున్నారు.. రూపాయికి ఇడ్లీ వస్తుందో లేదో తెలియదు కానీ, ఊరూ పేరూ లేని ఉర్సా కంపెనీకి రూపాయికి 3 వేల కోట్ల విలువైన భూమి. లులూ కంపెనీకి కూడా 1500 కోట్ల విలువైన భూమి ఇచ్చారని ఆరోపించారు. ఇక, మద్యం. ఎక్కడ చూసినా అందుబాటు-లో ఉంది.. ఊరూరా బెల్టుషాప్‌లు. ఎక్కువ ధరకు అమ్ముతున్నారు. డోర్ డెలివరీ చేస్తున్నారు అని దుయ్యబట్టారు జగన్.. ఉచిత ఇసుక పేరుకే. కానీ, ఎక్కువ ధరకు ఇస్తున్నారు. మనం వర్షాకాల సీజన్‌ను దృష్టిలో పెట్టు-కుని 80 లక్షల టన్నులు స్టాక్ పెడితే, ఈ ప్రభుత్వం వచ్చీ రాగానే ఎక్కడికక్కడ అమ్మేసుకున్నారు.. ఇప్పుడు రాష్ట్రంలో ఏ కంపెనీ నడపాలన్నా, ఎక్కడ ఏ మైనింగ్ చేయాలన్నా ఎమ్మెల్యేకు కప్పం కట్టాల్సిందే అని విమర్శించారు. బాండ్ల పేరుతో కొత్త అవినీతికి తెరలేపారిన ఆరోపించారు.. ఇంత పచ్చిగా అవినీతి చేస్తూ, దాన్ని గత మన ప్రభుత్వం మీదకు నెడుతూ, అదే పనిగా తప్పుడు ఆరోపణలు. విమర్శలు చేస్తున్నారు.. కొత్తగా బాండ్ల పేరుతో అవినీతి. ఏపీ ఎండీసీలో కొత్తగా బాండ్లు జారీ చేస్తూ, అవినీతికి పాల్పడుతున్నారు. అలా కోరుకున్న వారికి గనులన్నీ ఇచ్చుకునే తంతు చేస్తున్నారు. ఇలాంటి అవినీతి వ్యవహారం ఇప్పటి వరకు చూడలేదు అంటూ ఆవేదన వ్యక్తం చేశారు.

# పాక్, భారత్ మధ్య ఉద్రిక్తతలు

### నష్టాలతో ముగిసిన సూచీలు

ముంబయి : భారత్- పాక్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతలు దలాల్ స్ట్రీట్‌ను తాకాయి. . భారత్‌లోని సరిహద్దు రాష్ట్రాల్లో డ్రోన్లు, క్షిపణి దాడులకు పాక్ యత్నించింది. దీంతో ఆ దేశంలో మోహరించిన గగనతల రక్షణ వ్యవస్థలను భారత సైన్యం లక్ష్యంగా చేసుకుంది. ఈ దాడుల్లో లాహోర్‌లోని ఎయిర్ డిఫెన్స్ వ్యవస్థ ధ్వంసమైనట్లు భారత రక్షణశాఖ వర్గాలు వెల్లడించాయి. ఈ వార్తల నేపథ్యంలో ఉదయం లాభాల్లో ప్రారంభమైన సూచీలు.. ఉద్రిక్తతల నేపథ్యంలో చివరి గంటలో అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. ఈ క్రమంలో సెన్సెక్స్ 400 పాయింట్లకు పైగా నష్టపోగా.. నిఫ్టీ 24,300 దిగువకు చేరింది. అంతర్జాతీయంగా మార్కెట్ల నుంచి మిశ్రమ సంకేతాల నేపథ్యంలో ఉదయం 80,912.34 పాయింట్ల (క్రితం ముగింపు 80,746.78) వద్ద లాభాల్లో ప్రారంభమైంది. తర్వాత స్వల్ప శ్రేణిలో లాభనష్టాల మధ్య చలించింది. చివరి గంటలో అమ్మకాల ఒత్తిడిని సెన్సెక్స్ 411.97 పాయింట్ల నష్టంతో 80,334.81 వద్ద ముగిసింది. నిఫ్టీ 140 పాయింట్ల నష్టంతో 24,273.80 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 85.72గా ఉంది. నిఫ్టీ మిడ్‌క్యాప్ సూచీ 1.95 శాతం పతనం అవ్వగా.. నిఫ్టీ స్మాల్‌క్యాప్ సూచీ 1.43 శాతం మేర క్షీణించింది. సెన్సెక్స్ 30 సూచీలో ఎటర్నల్, మహీంద్రా అండ్ మహీంద్రా, మారుతీ సుజుకీ, బజాజ్ ఫైనాన్స్, టాటా స్టీల్ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. హెచ్‌సీఎల్ -టె-క్నాలజీస్, కోటక్ మహీంద్రా బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్, -టైటాన్, టాటా మోటార్స్ షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 61.95 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు 3,348 డాలర్ల వద్ద కొనసాగుతోంది. భారత్ దెబ్బకు పాక్ స్టాక్ మార్కెట్ కుదేలవుతోంది. 'ఆపరేషన్ సిందూర్'తో నిన్న భారీగా పతనమైన పాక్ స్టాక్ ఎక్స్ఛేంజ్.. నేడు అరగంట పాటు- నిలిచిపోయింది. కరాచీ సమీపంలో భారత సైనిక బలగాలు విరుచుకుపడ్డాయన్న సమాచారంతో వ్యాపించడంతో ఈ పరిస్థితి నెలకొంది. ట్రేడింగ్ నిలిపివేతకు ముందు తకేఎస్‌ఈ 100 సూచీ దాదాపు 6,948 పాయింట్ల (6.32 శాతం) నష్టంతో 103,060 వద్ద నిలిచింది. కాసేపటికే ట్రేడింగ్ ప్రారంభమైనప్పటికీ నష్టాలు కొనసాగాయి.

## ఘనంగా మంత్రి పొన్నం ప్రభాకర్ జన్మదిన వేడుకలు

**-జిల్లా ఆర్టిఏ మెంబర్ మంథని సురేష్**



**.మంథని టౌన్ మే 08 (నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ జన్మదిన వేడుకలను గురువారం మంథ నిలో ఘనంగా నిర్వ హించారు. మంథని బస్టాండ్ లో కేక్ కట్ చేసి మంత్రి పొన్నం ప్రభాకర్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆర్టిఏ మెంబర్ మంథని సురేష్ మాట్లాడుతూ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ఎన్ ఎస్ యు ఐ స్థాయి నుంచి అంచలంచలుగా ఎదిగి అనేక పదవులు అలంకరించి రాష్ట్ర, జాతీయ స్థాయిలో గుర్తింపు పొందారని అన్నారు. తెలంగాణ బిల్లు ఏర్పాటు సందర్భంగా పార్లమెంటులో ముందు వరసలో ఉన్నారని అన్నారు. పదవులకు వన్నె తెచ్చిన పొన్నం ప్రభాకర్ గౌడ్ మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో తాటి సమ్మయ్య గౌడ్, గౌడ సంఘం నాయకులు పొన్నం చంద్రయ్య గౌడ్, పొన్నం మోహన్ గౌడ్, కమ్మగొని రవి గౌడ్, తాటి సంతోష్ గౌడ్, ఆటో యూనియన్ నాయకులు ఎండి షఫీ, బొలిశెట్టి సతీష్, బండారి నవీన్, నాయి బ్రాహ్మణ నాయకులు మంథని రామచంద్రం, మంథని సూరి, మంథని ప్రదీప్, మంథని సాయి, ఆర్టీసీ సిబ్బంది పాల్గొన్నారు.

## గౌడ సంఘం ఆధ్వర్యంలో పొన్నం ప్రభాకర్ గౌడ్, జన్మదిన వేడుకలు



**.సుల్తానాబాద్, మే 08 (నినాదం న్యూస్):** బీసీ సంక్షేమ శాఖ, రవాణా శాఖ మంత్రి పోన్నం ప్రభాకర్ గౌడ్ 58వ. పుట్టినరోజును పురస్కరించు కొని గురువారం సుల్తానాబాద్ గౌడ సంఘం ఆధ్వ ర్యంలో స్థానిక ఎల్లమ్మ గుడి వద్ద కేక్ కట్ చేసి స్వీ ట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మా ట్లాడుతూ పొన్నం ప్రభాకర్ గౌడ్ ఎన్ ఎస్ యు ఐ నాయకుడి నుండి రాష్ట్ర మంత్రిగా ఎదిగాడని, క రీంనగర్ ఎంపీగా ఉన్నప్పుడు తెలంగాణ రాష్ట్రం కోసం పార్ల మెంట్లో ప్రాణాలకు తెగించి కొట్లాడిన గొప్ప నాయకుడని అని కొనియాడారు.నాడు ఆం ధ్ర నాయకులు పెప్పర్స్ స్ప్రే దాడి చేసినా కూడా తెలంగాణ రాష్ట్ర కోసం తెలంగాణ ఎంపీల అంద రిని ఒక తాటిపై తీసుకొచ్చి సోనియా గాంధీని, ప్ర తిపక్ష నేత సుష్మా స్వరాజ్ ను మెప్పించి తెలంగా ణ రాష్ట్రాన్ని సాధించిన గొప్ప నాయకుడు పోన్నం ప్రభాకర్ అని అన్నారు.ఇప్పుడు తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి గా ఉండి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కావాలని ఉద్యోగులకు విద్యా ర్థులకు రాజకీయంగా 42 శాతం రిజర్వేషన్ కల్పిం చాలని ముఖ్యమంత్రిని మెప్పించి అసెంబ్లీలో తీ ర్మానం చేసి కేంద్రానికి పంపించారని పేర్కొన్నారు. ఆయన ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఎ ప్పుడూ చల్లగా ఉండాలని రానున్న రోజుల్లో ఉ న్నతమైన పదవులు చేపట్టాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గడ్డం సత్యనారాయణ గౌడ్, మంద శ్రీనివాస్ గౌడ్, పొన్నం తిరుపతి గౌడ్, కొ య్యడ శ్రీనివాస్ గౌడ్, గడ్డం అంజయ్య గౌడ్, అం తటి లచ్చయ్య గౌడ్, అంతటి సాగర్ గౌడ్, పోడేటి వెంకటేష్ గౌడ్, కొయ్యడ ఎల్లయ్య గౌడ్, శ్రీకాంత్ గౌడ్, పొన్నం మధుకర్ గౌడ్, అంతటి రవి గౌడ్ త దితరులు పాల్గొన్నారు.

## లైసెన్స్ సర్వేయర్ల శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

**-కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**.పెద్దపల్లి,మే 08 (నినాదం న్యూస్):** మే17 లోపు లైసెన్స్ సర్వేయర్ల శిక్షణకు దరఖాస్తులు చేసుకో వాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గురువారం ఒక ప్రకట నలో తెలిపారు.లైసెన్స్ సర్వేయ ర్ల శిక్షణ కోసం అర్హత గల అభ్యర్థుల నుంచి తెలంగాణ అకాడమీ ఆఫ్ ల్యాండ్ ఇన్ఫర్మేషన్ అండ్ మేనేజ్మెంట్ దరఖాస్తులు ఆహ్వానిస్తుందని, మే 5 నుంచి మీ సేవా కేంద్రాలలో 100 రూపాయలు చెల్లించి దరఖాస్తు, ప్రాస్పెక్టస్ పొందవచ్చని, మే 17 లోపు ఆసక్తి గల అభ్యర్థులు తమ దరఖాస్తులను మీసేవ కేంద్రాల్లోని సమర్పించాలని కలెక్టర్ తెలిపారు. ఇంటర్ లో గణితం లో 60 శాతం మార్పులు సాధించిన వారు, ఐటిఐ డ్రాఫ్ట్ మెన్(సివిల్) , డిప్లమా (సివిల్), బీటెక్ (సివిల్) లేదా సమానమైన అర్హత గలవారు దరఖాస్తు చేసుకోవచ్చని వెల్లడించారు. ఎంపికైన అభ్యర్థులకు 50 పని దినాలలో శిక్షణ ఇస్తామని, శిక్షణ కోసం ఓసి అభ్యర్థులు పదివేల రూపాయలు బీసీ అభ్యర్థులు 5000 రూపాయలు ఎస్సీ ఎస్టీ అభ్యర్థులు 200,500 ఫీజు చెల్లించాల్సి ఉంటుందని , మరిన్ని వివరాలకు 9849081489, 7032634404, 9441947339 ఫోన్ నెంబర్ల నందు సంప్రదించాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## 92 ఎస్ఎస్సి పూర్వ విద్యార్థుల ఔదార్యం

**-మిట్టపల్లి ప్రవీణ్‌కుమార్**

**-బాల్య మిత్రుడికి కుటుంబానికి అండగా.. ఆర్థిక చేయుత**



**.సుల్తానాబాద్, మే 08(నినాదం న్యూస్):** సుల్తానాబాద్ మండల కేంద్రా నికి చెందిన కన్నాల సురేష్ ఇటీవల అనారోగ్యంతో బాధప డుతూ మృ తిచెందగా,నిరుపేద కుటుంబానికి చెందిన కన్నాల సురేష్ 1992 ఎస్ ఎస్ సి బ్యాచ్ మిత్రులు వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలియ జేస్తూ,వారి కుటంబ అవసరాల నిమిత్తం 10వేల 5 వందల నగదు 10వేల రూపాయల విలువగల బి య్యం వంట సామాగ్రి మిట్టపల్లి ప్రవీణ్ చేతుల మీ దుగా అందచేసారు. అనంతరం మిట్టపల్లి ప్రవీణ్ మాట్లాడుతూ, బాల్య మిత్రుని మరణం తీరని లో టని,వారి కుటుంబానికి అండగా నిలుస్తామని వా రిని ఓదార్చారు. అలాగే సాంబమూర్తి ఒక్కడే అం త్య క్రియలు నిర్వహించినందుకు ప్రత్యేక కృతజ్ఞ తలు తెలియజేశారు.ఈ కుటుంబానికి సహాయం చేసిన కందునూరికుమార్ ని కొనియాడారు.ఈ కా ర్యక్రమంలో గజబీంకర్ శ్రీనివాస్,కామని వెంకట ర మణ,విజయ్,సర్వర్ పాషా,క్యాంపు శ్రీనివాస్ తది తరులు పాల్గొన్నారు.

## రక్త దానం చేయండి... ప్రాణదాతలు కండి

**-రెడ్ క్రాస్ చైర్మన్ కావేటి రాజగోపాల్**



**.పెద్దపల్లి, మే 08 (నినాదం న్యూస్):** రక్త దానం చేసి ప్రాణ దాతలు కావాలని రెడ్ క్రాస్ చైర్మన్ కావేటి రాజగోపాల్ అన్నారు. గురువారం ప్రపంచ రెడ్ క్రాస్ దినోత్సవం, తలసేమియా దినోత్స వాన్ని పురస్కరించుకుని పెద్దపల్లి ప్రధాన ఆసుపత్రిలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు.ఈ శిబిరంలో 10 మంది స్వచ్ఛంద రక్తదాతలు పాల్గొని తమ మానవత్వాన్ని చాటుకున్నారని తెలిపారు.రక్త ధానం చెయ్యడంతో మంచి ఆరోగ్యంతో పాటు ఇద్దరి ప్రాణాలు కాపాడినవారవుతారని రెడ్ క్రాస్ చైర్మన్ కావేటి రాజగోపాల్ అన్నారు.రక్తదానం ఓ మహత్తరమైన సేవ అని, ప్రతి ఒక్కరూ ఎప్పటికప్పుడు ఈ సేవ కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ సభ్యులు పాంపాటి శ్రీకాంత్ , సతీష్రెడ్డి, రాజేందర్, అనిల్ కుమార్,డివిఎస్ మూర్తి మరియు డాక్టర్ సిబ్బంది సురేష్, రాము,తదితరులు పాల్గొన్నారు.

# పోలీసులు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి

- **జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే**





**భూపాలపల్లి, మే 8 (నినాదం న్యూస్):** .జిల్లాలోని పోలీసు అధికారులు, సిబ్బంది ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని జయశంకర్ భూపాలపల్లి ఎస్పి కిరణ్ ఖరే అన్నారు. గురువారం జిల్లా పోలీసు కార్యాలయంలో హైదరాబాద్ యశోద హాస్పిటల్ సౌజన్యంతో పోలీస్ అధికారులు, సిబ్బంది, వారి కుటుంబ సభ్యుల, ఆరోగ్య పరిరక్షణలో భాగంగా ఎస్పీ గారు ప్రత్యేక చొరవతో మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఎస్పీ ముఖ్య అతిథిగా పాల్గొని వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ వైద్య శిబిరంలో సుమారు 650 మంది పోలీసు అధికారులు, సిబ్బంది, పోలీసుల కుటుంబ సభ్యులకు కార్డియాలజీ, ఆర్థోపెడిక్, గైనకాలజీ, జనరల్ మెడిసిన్, ఆప్తమాలజీ, మరియు పలు రకాల వైద్య పరీక్షలు నిర్వహించి, ఆరోగ్య సమస్యలు ఉన్నవారిని గుర్తించి, ఉచితంగా మందులు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ కిరణ్ ఖరే మాట్లాడుతూ నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండి విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బంది ఆరోగ్యానికి ప్రాధాన్యం ఇవ్వాలని, అప్పుడే విధులు సమర్థంగా నిర్వహించగలరన్నారు. పోలీసులు రాత్రింబవళ్లు పని చేయడంతో పాటు, ప్రతి రోజు ఎన్నో ఆటంకాలు ఎదుర్కొంటూ అధిక ఒత్తిడిని ఎదుర్కొంటున్నారని తెలిపారు. పోలీసులు తమ ఆరోగ్యం పట్ల జాగ్రత్తగా ఉండాలని, వైద్యుల సలహాలను పాటించాలని సిబ్బందిని ఆదేశించారు. ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు నడక, వ్యాయామం, యోగా వంటివి దినచర్యలో భాగం చేసుకోవాలన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో వ్యాధులు ఎంతో వేగంగా విస్తరిస్తున్నాయని వ్యాధుల బారిన పడకుండా ఉండేందుకు తగిన ఆరోగ్య సూచనలు పాటిస్తే మంచిదన్నారు. పోలీసు అధికారులకు, సిబ్బందికి వారి కుటు%శీ%బ సభ్యులకు వైద్య పరీక్షలు నిర్వహించిన యశోద హాస్పిటల్ వైద్యులకు, యాజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో భూపాలపల్లి అదనపు ఎస్పి బోనాల కిషన్, ఏఆర్ అదనపు ఎస్పి వేముల శ్రీనివాస్ భూపాలపల్లి డిఎస్పి సంపత్ రావు, సీఐలు, నరేష్ కుమార్, మల్లేశ్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు రత్నం నగేష్ శ్రీకాంత్, కిరణ్, యశోద డాక్టర్లు మాజిద్, లోకేశ్వరి, శ్రావ్య సింధు, నవీన్, లిఖిషా, సాయి దుర్గా జిల్లా పరిధిలోని ఎస్ఐలు, పోలీసు సిబ్బంది వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## తల్లీతండ్రులు కోల్పోయిన పిల్లలకు జిల్లా యంత్రాంగం అండగా ఉంటుంది



**.పెద్దపల్లి, మే08(నినాదం న్యూస్):** జిల్లాలో తల్లి తండ్రిని కోల్పోయిన పిల్లలకు జిల్లా యంత్రాంగం అండగా ఉంటుందని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో తల్లి తండ్రిని కోల్పోయిన పిల్లలు వారి సంరక్షకులతో స్త్రీ శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, పిల్లలు తమ చదువుల్లో ముందుండాలని తెలిపారు. పిల్లలకు ఉన్న అన్ని సమస్యలను ప్రభుత్వం పరిష్కరిస్తుందని, ప్రతి నిత్యం ఐ. సి. పి.ఎస్ సిబ్బంది వారికి అందుబాటులో ఉంటారని జిల్లా కలెక్టర్ తెలిపారు. పిల్లలందరూ వారి సమస్యలను తమకు వదిలేసి తమ చదువు తాము చదువుకోవాలని కోరారు. పదవ తరగతి, ఇంటర్ విద్యార్థులతో వ్యక్తిగతంగా మాట్లాడి ఉన్నత చదువుల అవకాశాల గురించి కలెక్టర్ చర్చించారు.ప్రభుత్వం పిల్లల కోసం ప్రతి నెల తప్పనిసరిగా 4 వేల రూపాయల సహాయం ఇస్తుందని, పిల్లల సంరక్షకులు పిల్లలు రక్త సంబంధీకులు కాబట్టి వారిని సొంత బిడ్డలతో సమానంగా చూసుకోవాలని కలెక్టర్ కోరారు. పిల్లలు ఏదైనా సమస్య ఉంటే వెంటనే 1098 కి ఫోన్ చేసి చెపితే తమ సిబ్బంది వెంటనే స్పందిస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి వేణు గోపాల్, జితేందర్,కనకరాజు,రజిత, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ సాగుకు పటిష్ట కార్యాచరణ

- **వానాకాలం పంటలో 1500 ఎకరాలలో ఆయిల్ పామ్ విస్తరించాలి**
- **హార్టికల్చర్ శాఖ పని తీరు పై రివ్యూ**

**కలెక్టర్ కోయ శ్రీ.హర్ష**



**.పెద్దపల్లి,మే08(నినాదం న్యూస్):** ఆయిల్ పామ్ సాగు లక్ష్యాల సాధనకు పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లో హార్టికల్చర్ శాఖ పని తీరుపై జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,2025-26 సంవత్సరంలో జిల్లాలో 2500 ఎకరాల ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణ లక్ష్యం సాధనకు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. ఖరీఫ్ సీజన్ కు 1500 ఎకరాలలో ఆయిల్ ఫామ్ సాగు లక్ష్యం చేరుకోవాలని కలెక్టర్ తెలిపారు.1500 ఎకరాల లక్ష్య సాధనకు మండలాల వారీగా లక్ష్యాలను నిర్దేశించుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఆయిల్ పామ్ సాగు వల్ల కలిగే లాభాలు, మొక్కలు, డ్రిప్, అంతర్ పంటల నిమిత్తం ప్రభుత్వం అందించే సబ్సిడీ, ఆయిల్ పామ్ పంట సాగు తో వచ్చే అధిక ఆదాయం సంబంధిత అంశాల పట్ల రైతులకు విస్తృతంగా ప్రచారం కల్పించాలని అన్నారు.ఆయిల్ పామ్ సాగు అవసరమైన మొక్కలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఆయిల్ పామ్ సాగు ఆసక్తి చూపుతున్న రైతుల నుంచి వెంటనే డ్రిప్, మొక్కల కోసం డిడి సేకరించాలని అన్నారు. నిర్దేశించిన లక్ష్యం ప్రకారం ఆయిల్ పామ్ సాగు విస్తరించేందుకు పక్కా ప్రణాళిక 4 రోజులలో తయారు చేసి సమర్పించాలని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా హార్టికల్చర్ అధికారి జగన్ మోహన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మోకు దెబ్బ గౌడ సంక్షేమ సంఘం ఆవిర్భావ వేడుకలు



**.సుల్తానాబాద్, మే 08(నినాదం న్యూస్):** సర్వాయి పాపన్న మోకు దెబ్బ గౌడ సంక్షేమ సం ఘం మూడో ఆవిర్భావ దినోత్సవ వేడుకలు పెద్ద పల్లి జిల్లా కేంద్రంలో జిల్లా అధ్యక్షులు వేగోళం శంక ర్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రనాయకులు జాగిరి అంజి గౌ డ్,మ్యాడగోని బుచ్చయ్య గౌడ్ ,ఇల్లందుల అంజి బాబు గౌడ్, గౌడ సంఘం నాయకులు బాలసాని ఈశ్వర్ గౌడ్, బాలసాని వెంకటేష్ గౌడ్ ,ధూళికట్ట మాజీ సర్పంచ్ పరుషరాములు గౌడ్ లు హాజర య్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ,సర్వాయి పాపన్న మోకుదెబ్బ గౌడ సంక్షేమ సం ఘం గీతా కార్మికుల సమస్యల పరిష్కారంలో ముందుంటుందని భవిష్యత్తులో కూడా ఈ సం ఘం రాష్ట్ర వ్యాప్తంగా వ్యాప్తి చెంది వృత్తి దారుల సమస్య పరిష్కారంలో మరింత చొరవ చూపాలని కోరారు. రాష్ట్రంలో కాటమయ్య కిట్ల ట్రై నింగ్ కా ర్యక్రమంలో సంఘం ముం దుండి పనిచేయడం జరిగిందని, గీత కార్మికుల సమస్య పరిష్కారం లో సంఘం ఎల్లవేళలా పనిచేస్తుందని అన్నారు.గత మూడు సంవత్స రాల్లో సంఘం సాధించిన పురో గతిని వివరించారు.దానిలో భాగంగా మొదటి సం వత్సరం నిర్వహించిన పాదయాత్ర కార్యక్రమాలు అదేవిధంగా రెండో సంవత్సరంలో గీత కార్మికుల కు బీసీ బందు అందించాలని13 మండలాలు ము ట్టడి కార్యక్రమంనిర్వహించమనిపేర్కొన్నారు.దాం తోపాటు ఈ సంవత్స రం రానాపూర్ గీత కార్మికు ల పక్షాన నిలబడి ఎన్ టి పి సి నుండి నష్ట పరిహా రం అందించడంలో కీలక పాత్ర పోషించిందని అ న్నారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా క్రమశిక్షణ కమిటీ చైర్మన్రాజా గౌడ్ ,జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు బత్తిని నాగమణి గౌడ్, క రీంనగర్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పల్లెర్ల కొమురయ్య గౌడ్ ,పెద్దపల్లి జిల్లా గౌరవ అధ్యక్షులు మూ ల మల్లేశం గౌడ్ ,పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్రం శ్రీనివాస్ గౌడ్ ,ఉపాధ్యక్షులు బూరుగు మ హేష్ గౌడ్, జిల్లా మహిళా ప్రధాన కార్యదర్శి గండి మమత గౌడ్, జిల్లా కార్యదర్శి గుర్రం మల్లేష్ గౌడ్, సుల్తానాబాద్ మండల అధ్యక్షులు బండారి లక్ష్మ ణ్ గౌడ్, ధర్మారం మండల కార్యదర్శి బంజారా ర వి గౌడ్ ,రామగిరి మండల అధ్యక్షులు మల్యాల మోహన్ గౌడ్ కమాన్పూర్ మండల అధ్యక్షురాలు పడాల మేఘన గౌడ్ కమాన్పూర్ మండల ఉపా ధ్యక్షురాలు లతా గౌడ్, పెద్దపల్లి మండల యూత్ కార్యదర్శి కార్తీక్ గౌడ్ ,నారాయణరపల్లి గ్రామ గౌ డ శాఖ అధ్యక్షులు వడ్లకొండ రాములు గౌడ్ తో పాటు సంఘం నాయకులు పాల్గొన్నారు.

## యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో అగ్రి రైస్ ఔట్రీచ్ అవగాహన





**హాజరైన రివిజన్ హెడ్ అపర్ణ రెడ్డి, ఏజిఎం సురేష్**

**.సుల్తానాబాద్, మే 08 (నినాదం న్యూస్):** సుల్తానాబాద్ మండల కేంద్రంలోని యశోద నర హరి ఫంక్షన్ హాల్ లో గురువారం యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సీనియర్ బ్యాంకు మేనే జర్ కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో అగ్రి రైస్ ఔట్రీచ్ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ముఖ్యఅతిథిగా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ హెడ్ అపర్ణ రెడ్డి, ఏజీఎం సురేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మా ట్లాడుతూ,వ్యవసాయ రుణాలు,స్వయం సహా యక సంఘాల రుణాల విధివిధానాల ప్రాముఖ్య త గురించి యూనియన్ బ్యాంక్ అందిస్తున్న సే వల గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, రైస్ మిల్ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నగునూరి అశోక్ తో పాటు మండల అధ్యక్షుడు పురుషోత్తం రావు, పల్ల మురళీధర్, కేశవరావు, జైపాల్ రెడ్డి తో పాటు రైస్ మిల్లర్ల యజమా ను లు, మహిళా సంఘాలు, బ్యాంక్ సిబ్బంది తదిత రులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నైపుణ్య శిక్షణకు మౌలిక వసతుల పరిశీలన



**.మంథని టౌన్ మే 08 (నినాదం న్యూస్)** తెలంగాణ ఐటి శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు చొరవతో మంథని నియోజక వర్గంలో డిగ్రీ పూర్తి చేసుకున్న యువతకు ఉద్యోగ కల్పనే ధ్యేయంగా యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ తరపున యువతకు నైపుణ్య శిక్షణతో పాటు ఉద్యోగ కల్పన ఇవ్వడానికి యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వైస్ ఛాన్సలర్ డా. సుబ్బారావు, రిజిస్ట్రార్ డా . సుధాకర్ జొన్నల్ ఆదేశాల మేరకు పరిశీలన బృందంలో ఒకరైన పుష్పమిత్ర గురువారం మంథని పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలను సందర్శించి కళాశాల లోని మౌలిక సౌకర్యాలు, వసతులను గురించి అడిగి తెలుసుకున్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జై కిషన్ ఓజా ఆయనను సాదరంగా ఆహ్వానించి కళాశాలలోని వసతులు, సౌకర్యాల గురించి గత రెండు ,మూడు విద్య సంవత్సరాలలో ఉత్తీర్ణులైన విద్యార్థుల వివరాలను గురించి వారికి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ఆశ్రమ పాఠశాలలు ఎదగాలి



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, .మే 08(నినాదం న్యూస్):**ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ఆశ్రమ పాఠశాలలు ఎదగాలని సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు అన్నారు. కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా బాబాపూర్, కల్వాడ ఆశ్రమ పాఠశాల విద్యార్థులు అనూష, లోకేష్ పదవ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన సందర్భంగా సిర్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ పాల్వాయి హరీష్ బాబు వారిని కాగజ్ నగర్ లోని తన నివాసంలో గురువారం శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా సిర్పూర్ శాసన సభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు మాట్లాడుతూ ప్రైవేటు విద్యా సంస్థలకు ధీటుగా ఆశ్రమ పాఠశాల విద్యార్థులు అన్ని రంగాల్లో ప్రతిభ కనబరచడం చాలా సంతోషకరమైన విషయమన్నారు. ఈ రోజుల్లో విద్యార్థులు మొబైల్ ఫోన్లకు అలవాటు పడి చదువుకు దూరమవుతున్నారన్నారు. వాటికి ప్రభావితం కాకుండా ఉన్నతమైన స్థాయిలో నిలిచి తల్లి తండ్రుల పేరు నిలబెట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ ఆఫీసర్ రమాదేవి, ఆశ్రమ పాఠశాల అధికారులు ఉద్ధవ్, శకుంతల, ఖమర్ హుస్సేన్, చిరంజీవి, శ్రీనివాస్, గోపి, భారతి, రవీందర్, ఉపాధ్యాయులు ప్రీతి, అశోక్, సోమయ్య, కన్నయ్య, నాందేవ్, వెంకటేశ్వర్ పాల్గొన్నారు.

## ఆర్మీ.. అభినందనలు



**.మంచిర్యాల ప్రతినిధి, మే 8(నినాదం న్యూస్):** పాకిస్తాన్ లోని ఉగ్ర స్థావరాలపై ఆపరేషన్ సిందూర్ పేరుతో భారత సైన్యం మెరుపు దాడులు చేసి విజయం సాధించిందని మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు పేర్కొ న్నారు. విజయాన్ని హర్షిస్తూ మంచిర్యాల జిల్లా కేంద్రం లో గురువారం బాణాసంచా పేల్చి సంబరాలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యాట కులపై దాడి చేసిన ఉగ్రవాదులను సైనికులు సరైన గుణపాఠం చెప్పారన్నారు. ఉగ్రవాదులకు మద్దతు ఇస్తున్న వారిని కఠినంగా శిక్షించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.

# కోదాడలో అందుబాటులోకి మెరుగైన వైద్య సదుపాయాలు

**వైద్యశాలలు వ్యాపార దృక్పథంతో కాక సేవా దృక్పథంతో వ్యవహరించాలి**

**మెరుగైన వైద్య సేవలు అందించి ఎస్వీఎస్ వైద్యశాల పేరు తెచ్చుకోవాలి.....**

**మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి**



**కోదాడ,మే 8 (నినాదం న్యూస్):** నగరాలకే పరిమితమైన కార్పొరేట్ స్థాయి వైద్యం కోదాడకు అందుబాటులోకి తేవడం అభినందనీయమని రాష్ట్ర భారీ నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారం కోదాడ పట్టణంలోని హుజూర్నగర్ రోడ్ లో ఫ్లై ఓవర్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ వెంకటేశ్వర మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ను ఆయన ప్రారంభించి మాట్లాడారు. కోదాడ హుజూర్నగర్ ప్రాంత ప్రజలకు అందుబాటులో కార్పొరేట్ వైద్యాన్ని అందించాలని వైద్యులకు సూచించారు పూర్తి వ్యాపార దృక్పథంతో కాకుండా వైద్యులు సేవా దృక్పథంతో పేద మధ్యతరగతి ప్రజలకు సేవలు అందించాలన్నారు. ప్రజలకు విద్య వైద్యం అత్యంత ఆవశ్యకమని కోదాడలో మెరుగైన వైద్య సదుపాయాలు అందుబాటులోకి రావడం ప్రశంసనీయమన్నారు. అభివృద్ధికి చెందిన అంశాలపై తన వంతు సహకారం అన్నివేళలా ఉంటుందన్నారు. వైద్యశాలలో అత్యాధునిక సదుపాయాలు అందుబాటులో ఉన్న వైద్య సేవల వివరాలను నిర్వాహకులు డాక్టర్ శివప్రసాద్ రావూరు మంత్రికి వివరించారు. అనంతరం డాక్టర్ శివప్రసాద్ రావూరు మాట్లాడుతూ వైద్యశాలలో హైదరాబాద్ వంటి నగరాలకు దీటుగా గుండె ఊపిరితిత్తులు మెదడు నరాలు మూత్రపిండా వ్యాధులు క్రిటికల్ కేర్ ఎమర్జెన్సీ సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు ప్రతి విభాగానికి అనుభావాజ్ఞులైన వైద్యులు వైద్య పరికరాలు వ్యాధి పరిశోధక యంత్రాలు అందుబాటులో ఉన్నట్లు పేర్కొన్నారు. వైద్యశాల అన్నివేళలా అందుబాటులో ఉంటుందన్నారు అనంతరం వైద్యశాల యాజమాన్యం మంత్రి ఉత్తంకుమార్ రెడ్డిని ఘనంగా సన్మానించింది ఈ కార్యక్రమంలో నిర్వాహకులు డాక్టర్ రావూరు శివప్రసాద్, డాక్టర్ నరేందర్ ఎస్ వి ఎస్ హాస్పిటల్ వైద్యుల బృందం, కోదాడ పట్టణ ప్రముఖ వైద్యులు డాక్టర్ జాస్తి సుబ్బారావు మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల రమేష్, కోదాడ హుజూర్నగర్ ఐఎంఏ వైద్యులు కోదాడ హుజూర్నగర్ పట్టణాల ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# షేర్‌తో పారాహుషార్

## నమ్మితే నట్టేట మునిగినట్టే



**కూకట్ పల్లి, మే8 (నినాదం న్యూస్) :** అతను కాంగ్రెస్ పార్టీ కూకట్ పల్లి నియోజకవర్గంలో కీలకమైన నాయకుడు. అది కూడా పార్టీ అధికారంలోకి వచ్చింది కాబట్టి. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పత్తా లేదు. ప్రజాసేవ కంటే సంపాదన పైనే మక్కువ. అందుకే అధికారం రాగానే పార్టీ పంచన చేరాడు. ఇలా వచ్చాడో లేదో మళ్లీ అక్రమ దందా షురూ చేశాడు. తమ పార్టీ అధికారంలో ఉంది కాబట్టి తామెందుకు సంపాదించుకోకూడదు అంటున్నాడు. కానీ అందుకు అన్నీ అక్రమదారులే. సంపాదనకు సులువు అనుకున్నాడు ఏమో. అందుకు అక్రమ నిర్మాణాలను ఎంచుకున్నాడు. ఎవరు అక్రమ నిర్మాణం చేపట్టిన అక్కడ వాలుతాడు. తమ పార్టీ అధికారంలో ఉంది. అధికారులంతా మనవాళ్లే అంటాడు. అధికారుల వద్ద తాను ఎంత చెబితే అంతే అంటాడు. మీ నిర్మాణానికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూసుకుంటానని నమ్మిస్తాడు. ఎవరినీ దరిచేరనీయనంటాడు. లక్షల్లో వసూలు చేస్తాడు. తేరగా వచ్చిన డబ్బుతో విలాసాలు అనుభవిస్తాడు. ఇంతవరకు బాగానే ఉంది. కానీ తాను నమ్మించినట్లుగా పనిచేయలేక పోతున్నాడు. ఏ ఒక్క నిర్మాణాన్ని కాపాడలేకపోతున్నాడు. అతను చూస్తున్న అన్నీ భవనాలు కూల్చివేతలు లేదంటే సీజింగ్ లు. దీంతో అతన్ని నమ్ముకున్న బిల్డర్లు, యజమానులు బిత్తర పోతున్నారు. భవనాలు మధ్యలోనే నిలిచిపోవడంతో లబోదిబోమంటున్నారు. నిర్మాణానికి వెచ్చించిన కోట్లు, ఇతనికి ఇచ్చిన లక్షలు తడిసి మోపిడవుతున్నాయి. అతనికి భవనాలు అప్పగించాలంటేనే భయపడే పరిస్థితి నెలకొంది. దీంతో బిత్తరపోవడం ప్రస్తుతం ఆ నాయకుడు వంతవుతుంది.

**పార్టీలో పలుచనయ్యాడా...?**

అధికార కాంగ్రెస్ పార్టీలో పైన చెప్పుకున్న ఆ నాయకుడి పలుకుబడి పలచనైందని తెలుస్తుంది. ఇందుకు క్షేత్రస్థాయిలో అతని అక్రమాలు అధిష్టానం దృష్టికి వెళ్లడమే కారణమని బహిరంగ చర్చ. ఇతను చేసిన ఒక అక్రమం ముఖ్యమంత్రి కార్యాలయంలో చర్చ జరిగినట్లు విశ్వసనీయ సమాచారం. అక్కడి నుండి కింది వరకు ఈ సమాచారం అందిందని, దీంతోనే స్థానిక అధికారులూ అతన్ని లెక్కచేయడం లేదని వాదనలు వినిపిస్తున్నాయి. అందులో భాగంగానే ఈ సీజింగ్ లు, కూల్చివేతలని ప్రచారం జరుగుతుంది. తనకు తానుగా గొప్ప నాయకుడిని భజనలు చేయించుకుంటున్న ఇతను అధికారుల చర్యలతో ప్రస్తుతం పార్టీ నాయకులు, కార్యకర్తల్లో కూడా విశ్వాసం కోల్పోతున్నాడు. తనకు భవనాలు అప్పగించి నిండా మునిగామని మరోవైపు భవన యజమానులు వాపోతున్నారు. కాబట్టి ఇలాంటి షేర్ లతో ప్రజలు పారా హుషార్ తో మెదులుకోవాలని పలువురు సూచిస్తున్నారు.

# లిఫ్ట్ ప్రమాద బాధితులకు నష్టపరిహారం చెల్లించాలి

**ముగ్గురు కాంట్రాక్ట్ కార్మికుల మృతి బాధాకరం**

**బాధిత కుటుంబాలకు రూ.50 లక్షలు, పర్మినెంట్ ఉద్యోగం ఇవ్వాలి**

**యూనియన్ అధ్యక్షుడు డిజి నరసింహారావు**



**జవహర్ నగర్ మే 8 (నినాదం న్యూస్):** రిధిలోని దంపింగ్ యార్డ్‌లో గల పవర్ ప్లాంట్ ఫేస్-2 చిమ్నీ వద్ద బుధవారం లిఫ్ట్ తెగిపడటంతో ముగ్గురు కాంట్రాక్ట్ కార్మికులు సురేష్ సర్కార్ (21), ప్రకాష్ మండల్ (24), అమిత్రాయ్ (20) ప్రాణాలు కోల్పోయిన సంఘటన విధితమే. ఈ ఘటన కార్మికుల భద్రతను పట్టించుకోని యాజమాన్యం నిర్లక్ష్యం వెల్లడిస్తోందని ఘటన స్థలాన్ని పరిశీలించేందుకు వచ్చిన కెవిఆర్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) అధ్యక్షుడుడి.జి.నరసింహారావు, వర్కింగ్ ప్రెసిడెంట్ జె.చంద్రశేఖర్ తదితరుల బృందాన్ని యాజమాన్యం లోపలికి అనుమతించకపోవడం, పట్ల యాజమాని చర్యను ఖండించింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాధిత కాంట్రాక్ట్ కార్మిక కుటుంబాలకు న్యాయం చేయాలని యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షుడు నర్సింగరావు మాట్లాడుతూ కార్మికులకు ఒక్కొక్కరికి 50 లక్షల నష్టపరిహారం చెల్లించాలని బాధితుల్లోని కుటుంబ సభ్యులకు ఉద్యోగాన్ని ఇవ్వాలని పరిశ్రమల ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో న్యాయ విచారణ జరిపించాలని టెక్నికల్ పనులు అర్హతలేని కాంట్రాక్ట్ కార్మికుల చేత చేయిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని వలస కార్మికుల హక్కులు కాపాడుతూ, చట్టప్రకారం రిజిస్టర్ మెయింటెన్ చేయాలని యాజమాన్యం బాధ్యత గల వైఖరిని తీసుకోకపోతే మైగ్రేట్ కార్మికులతో కలిసి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని యూనియన్ నాయకులు హెచ్చరించారు. కార్మికుల ప్రాణాలతో చెలగాటం ఆపాలని, మానవత్వంతో వ్యవహరించాలని కోరింది. ఈ కార్యక్రమంలో కేవిఆర్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ జె.చంద్రశేఖర్, మేడ్చల్ జిల్లా సిఐటియు అధ్యక్షులు ఎర్ర అశోక్, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

NINADAM CINEMA

## మహాభారతంలో నేనే కృష్ణుడిని


### మనసులో మాట వెల్లడించిన అమీర్ ఖాన్



మహాభారతం కల నెరవేర్చే క్రమంలో బాలీవుడ్ నటుడు అమీర్ ఖాన్ ఒక్కో విషయం వెల్లడిస్తున్నాడు. అతిపెద్ద పాన్ ఇండియా ప్రాజెక్ట్ అయిన మహాభారతంపై ఎప్పటికప్పుడు వార్తలు వస్తూనే ఉన్నాయి. ఈ భారీ ప్రాజెక్ట్ తన డ్రీమ్ అని అమీర్ ఖాన్ ఇప్పటి కే చాలా సార్లు ప్రకటించారు. ఇక తాజాగా ఈ ప్రాజెక్ట్ గురించి మరోసారి స్పందించారు అమీర్‌ఖాన్. 'ఈ సినిమాను ఈ ఏడాది లోనే ప్రారంభించేందుకు ప్రయత్నాలు చేస్తున్నాం. ఇందులో నాకు కృష్ణుడి పాత్ర చేయాలనిఉంది. ఆ పాత్ర నన్ను ఎంతగానో ఆకట్టు కుంది. ఒక పాత్రలో ఇన్ని రకాల వేరియేషన్స్ ఉంటాయా అనిపిం చేలా ఉంటుంది కృష్ణుడి పాత్ర. ఆ పాత్రలో నటించడం చాలా కష్టం. అందులో ఉండే అన్ని షేడ్స్ విభిన్నంగా ఉంటాయి. అందు కే ఆ పాత్ర చేయాలని ఉందని తెలిపారు. ఈ మహాభారతంను ఒక మూవీలో చూపించలేం. దాన్ని కొన్ని భాగాలుగా చూపించొ చ్చు. ఆ మూవీ స్క్రిప్ట్ కోసమే కొన్నేళ్ల టైమ్ పడుతుంది. త్వరలోనే అది నెరవేరుతుందని ఆశిస్తున్నాను. ప్రస్తుతం సినిమాల పరంగా కొంత స్పీడ్ తగ్గింది. కానీ నా సినిమాల కోసం ఎన్ని జాగ్రత్తలు తీసుకోవా లో అన్ని తీసుకుంటున్నాను. నా సినిమాల్లో నేను లాభాల్లో షేర్ తీసుకుంటా ను. హిట్ అయితే మాత్రమే ఈ షేర్ తీసుకుంటా.

## ఇట్స్ న్యూ బిగినింగ్..


### సమంత ఆసక్తికర పోస్ట్



ఏమాయ చేసావేతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చిన సమంత ఆ సినిమా సూపర్ హిట్ తో బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో స్టార్ హీరోయిన్ గా మారింది. ఆ దశలోనే అక్కినేని వారి వారసుడు నాగచైతన్య తో ప్రేమాయణం, పెళ్లి.. విడాకులు ఇలా అన్ని చకచకా జరిగిపోయాయి. చైతు నుండి విడాకులు తీసుకున్నాక టాలీవుడ్‌కు దూరంగా ఉంటూ వస్తోంది సమంత. అదే టైమ్ లో బాలీవుడ్ లో ఫ్యామిలీ మెన్ సిరీస్ తో సూపర్ హిట్ అందుకుంది. ఈ సిరిస్ తో ప్రశంసలతో పాటు- ఆ సిరిస్ దర్శకులలో ఒకరైన రాజ్ నిడమోరుతో ప్రేమలో పడిందనే ఆరోపణలు ఎదుర్కొంది సమంతా. రాజ్.. సమంతలు రిలేషన్ లో ఉన్నారనే టాక్ నడిచింది. ఓ వైపు సామ్ మొదటి భర్త నాగ చైతన్య మరో పెళ్లి చేసుకోవడంతో సమంత కూడా పెళ్లి పీటలు ఎక్కబోతుందని వార్తలు హల్ చల్ చేసాయి. కానీ అవన్నీ గాసిప్ లాగే మిగిలాయి. కానీ ఇప్పుడు లేటె-స్ట్ గా సమంత ' ఇది చాలా కష్టమైన ప్రయాణం. కానీ ఇక్కడి వరకూ చేరుకున్నాం. ఇట్స్ న్యూ బిగినింగ్ ' అని పోస్ట్ చేస్తూ దర్శకుడు రాజ్ నిడిమోరుతో దిగిన ఫోటోలను సోషల్ మీడియాలో షేర్ చేసింది. ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. ఇక సమంత నిర్మించిన శుభం మే 9న విడుదల కానుంది. 'సినిమా బండి' ఫేమ్ ప్రవీణ్ కంద్రేగుల దర్శకత్వం వహించాడు. ఈయన డైరెక్ట్ చేసిన తొలిసినిమా 'సినిమా బండి' కి రాజ్ నిడిమోరు నిర్మాతగా వ్యహరించగా రెండవ సినిమాను సమంత నిర్మించడం కొసమెరుపు. ఇంతకీ సమంత చెప్పిన ఆ న్యూ బిగినింగ్ లోగుట్టు ఏమిటో వేచి చూడాల్సిందే.




## హరిహరవీరమల్లు షూటింగ్ పూర్తి



### జూన్ 12న విడుదలకు డేట్ ఫిక్స్

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్‌కి బిగ్ అప్‌డేట్ వచ్చింది. హరిహర వీరమల్లు సినిమా షూటింగ్ ఫైనల్‌గా కంప్లీట్ అయిపోయింది. ఎన్నో అవాంతరాల తర్వాత ఈ మూవీ రిలీజ్ డేట్ గురించి క్లారిటీ- వచ్చేసింది. మొదట మే 9 అని అధికారికంగా అనౌన్స్ చేసినా, షూటింగ్ జస్ట్ రెండు మూడు రోజుల క్రితమే ముగిసింది కాబట్టి, అంత తొందరగా రిలీజ్ చేయడం కాస్త కష్టమే. ఇప్పుడు తాజా బజ్ ఏంటంటే, ఈ సినిమా జూన్ 12న థియేటర్స్‌లో సందడి చేయబోతోంది! ఈ విషయాన్ని కన్ఫర్మ్ చేస్తూ లీడింగ్ టికెట్ సెల్లింగ్ ఎలాట్‌ఫాం బుక్ మై షో జూన్ 12 డేట్‌తో 'కమింగ్ సూన్' అంటూ ఫైర్ అనౌన్స్‌మెంట్ ఇచ్చేసింది. సోషల్ మీడియాలో ఫ్యాన్స్ ఇప్పటికే హైప్ మోడ్‌లోకి వెళ్లిపోయారు. ఈ సినిమా షూటింగ్ స్టార్ట్ అయ్యి దాదాపు నాలుగేళ్లు అవుతోంది. 2020లో అనౌన్స్ అయిన హరిహర వీరమల్లు షూటింగ్‌లో కోవిడ్ పాండమిక్, పవన్ కళ్యాణ్ రాజకీయ కమిట్‌మెంట్స్ వల్ల బోలెడు డిలేస్ ఫేస్ చేసింది. ఆయన ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎంగా బిజీగా ఉండటంతో షూటింగ్ కాస్త స్లో అయింది. అయినా, 2024 సెప్టెంబర్‌లో విజయవాడలో సెట్‌లో షూటింగ్ రీస్టార్ట్ అయ్యి, మే 6, 2025 నాటికి ఫైనల్‌గా వ్రాప్ అయిపోయింది. ఇప్పుడు పోస్ట్-ప్రొడక్షన్, డబ్బింగ్ వర్క్ ఫుల్ స్పీడ్‌లో జరుగుతోంది. పవన్ కళ్యాణ్ -టైటిల్ రోల్‌లో వీరమల్లుగా కనిపించబోతున్నాడు. బాబీ డియోల్ మొగల్ బాద్‌షా ఔరంగజేబ్‌గా విలన్ రోల్‌లో కనిపిస్తారు. నిధి అగర్వాల్ లీడ్ హీరోయిన్‌గా, అనుపమ్ ఖేర్, నర్గీస్ ఫక్రీ, నోరా ఫతేహి లాంటి స్టార్ కాస్ట్ ఈ మూవీలో ఉన్నారు. డైరెక్షన్ క్రిష్ జాగర్లమూడి, జ్యోతి కృష్ణ కాంబోలో జరిగింది. సినిమాకి ఆస్కార్ విన్నర్ ఎంఎం కీరవాణి మ్యూజిక్ ఇచ్చారు, ఇప్పటికే 'మాట వినాలి', 'కొల్లగొట్టినాదిరో' సాంగ్స్ రిలీజ్ అయి ట్రెడ్ అయ్యాయి.

## పాక్ నటుల వ్యాఖ్యలపై మండిపడ్డ సినీ వర్కర్స్

భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్'పై పాకిస్థానీ నటీనటులు ఫవాద్ ఖాన్, మహిరా ఖాన్ చేసిన వ్యాఖ్యలను ఆల్ ఇండియా సినీ వర్కర్స్ అసోసియేషన్ ఖండించింది. వారిని తక్షణమే చిత్ర పరిశ్రమ నుంచి బహిష్కరించాలని పిలుపునిచ్చింది. కళల పేరుతో ఇలాంటివారికి గుడ్డిగా మద్దతు ఇవ్వొద్దని చిత్ర పరిశ్రమను అసోసియేషన్ కోరింది. ఈమేరకు ఓ ప్రకటన విడుదల చేసింది. వారి కామెంట్స్ మన దేశాన్ని అగౌరవపరచేలా ఉండడరమే కాదు. ఉగ్రవాదం కారణంగా ప్రాణాలు కోల్పోయిన అమా యకులను, దేశం కోసం ప్రాణత్యాగం చేసిన సైనికులను కూడా అవమానించేలా ఉన్నాయి. మన చిత్ర పరిశ్రమలో వర్క్ చేసే పాకిస్థానీ కళాకారులు, చిత్రనిర్మాతలపై పూర్తిగా బ్యాన్ విధించాలి. భారతీయులెవరూ వీరిని అభిమానించొద్దు. కళ పేర ుతో ఇలాంటి కళాకారులకు గుడ్డిగా మద్దతు ఇవ్వడం జాతీయ గౌరవాన్ని అగౌరవ పరచడమేనని చిత్ర పరిశ్రమ అర్థం చేసుకోవాల్సిన సమయం ఆసన్నమైంది.

## పిల్లలను కనడం...ఓ పెద్ద టాస్క్: దీపిక



బాలీవుడ్‌లో తమదైన నటతో స్టార్స్‌గా ఎదిగారు దీపికా పదుకుణె-రణ్‌వీర్ సింగ్. సినిమా పరిశ్రమలో ఈ జంట తమకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. ఇప్పటికీ బాలీవుడ్ లో భారీ రెమ్యూనరేషన్ తీసుకునే టాప్ స్టార్లలో వీరిద్దరూ ఉంటారు. ఇక మూడుముళ్ల బంధంతో ఒక్కటైన ఈ జంట తమ ఆరేళ్ల వైవాహిక బంధానికి ప్రతీకగా, ఈ ఏడాది సెప్టెంబర్ లో పండంటి ఆడబిడ్డని తమ జీవితంలోకి ఆహ్వానించారు. దీంతో ఈ బాలీవుడ్ లవ్లీ కపుల్ ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. మాతృత్వాన్ని ఆస్వాదిస్తున్నా అంటూనే దీపికా తిరిగి తన కెరీర్ ను మొదలు పెట్టింది. ఒప్పుకున్న సినిమాలు కంప్లీట్ చేసే పనిలో పడింది. అయితే తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఈ దీపిక రణ్ వీర్ గురించి ఆసక్తికర విషయాలు పంచుకుంది. దీపిక మాట్లాడుతూ.. 'పెళ్లయిన కొత్తలో ఓ సారి పిల్లలను కనడం గురించి రణ్‌వీర్ తో మాట్లాడుతూ.. ఎప్పుడు ప్లాన్ చేద్దాం అని అడిగాను. దానికి ఆయన సమాధానం ఇస్తూ.. పిల్లలను కనడం ఇద్దరి నిర్ణయం అయినప్పటికీ.. మోయాల్సింది నువ్వు మాత్రమే. బేబీ నీ శరీరంలోనే పెరుగుతుంది. కాబట్టి నువ్వే నిర్ణయం తీసుకోవాలి. పిల్లలను కనగలను అని నీకు ఎప్పుడు అనిపిస్తే అప్పుడు ప్లాన్ చేద్దాం అన్నారు. ఆయన మాటలు నాకు ఎంతో ధైర్యాన్ని ఇచ్చాయి' అని దీపికా చెప్పుకొచ్చింది.

Printed, Published & Owned by B.Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchel, Malkajgiri Dist. Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard Estate Margadarshi Building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B.Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741